RNI.No. APTEL/2014/57702
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 11 || సంచిక : 61 || గుంటూరు || మంగళవారం, ఏప్రిల్ 30, 2024 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 1.00 || పేజీలు : 12



# అన్ని వర్గాలను మోసం చేసిన ఘనత చంద్రబాబుది

## ఇవి పేదలకు, చంద్రబాబుకు మధ్య జరుగుతున్న ఎన్నికలు

## చంద్రబాబుకు ఓటేస్తే చంద్రముఖి మళ్లీ లేస్తుంది.. మరో రెండు వారాల్లో కురుక్షేత్ర సంగ్రామం

- చంద్రబాబు పుడింగి అయితే పొత్తులెందుకు?: సీఎం జగన్
- గత మేనిఫెస్టోలో చెప్పినవి 99 శాతం హామీలు అమలు చేశాం
- లంచాలు, వివక్ష లేకుండా రూ. 2 లక్షల 70 వేల కోట్లు అందించాం
- నాడు-నేడుతో విద్యా, వైద్య రంగంలో మార్పులు తీసుకొచ్చాం.
- 31 లక్షల ఇళ్ల పట్టాలు,. 22 లక్షల ఇళ్ల నిర్మాణం ఈ 58 నెలల కాలంలోనే జరిగింది.
- నా కేబినెట్‌లో 68శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఉన్నారు.
- 58 నెలల్లోనే 2 లక్షల 31 వేల ఉద్యోగాలిచ్చాం
- 200 స్థానాల్లో 100 టికెట్లు నా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకే ఇచ్చా
- పేదల భవిష్యత్తు మరో రెండడుగులు ముందుకు వేసేల 2024 మేనిఫెస్టో

**గుంటూరు:**

చంద్రబాబును నమ్మడమంటే కొండచిలువ నోట్లో తలపెట్టడమేనని అన్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. చంద్రబాబు ఎలాంటివాడో చెప్పడానికి 2014 కూటమి మేనిఫెస్టో సరిపోతుందని మండిపడ్డారు. విలువలు, విశ్వసనీయత లేని బాబు.. ఎన్నికలయ్యాక మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేస్తాడని విమర్శించారు. గుంటూరు పొన్నూరులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సీఎం జగన్.. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిపై నిప్పులు చెరిగారు. జననేత రాకతో పొన్నూరులో పండుగ వాతావరం నెలకొంది. సీఎం నినాదాలతో ప్రచార సభ మార్మోగిపోయింది. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. మరో రెండు వారాల్లో కురుక్షేత్ర సంగ్రామం జరగబోతుందన్నారు. ఈ యుద్ధంలో ఓ వైపు కౌరవ సేన, దృష్ట చతుష్టయం ఉందని విమర్శించారు. గతంలో ప్రభుత్వంలో ఉన్నప్పుడు అందరినీ మోసం చేసిన చరిత్ర ఆ కూటమిని దుయ్యబట్టారు. ఆయనకు మద్దతుగా రెండు జాతీయ పార్టీలు, ఉన్నాయని ఒక వదినమ్మ, ఒక దత్తపుత్రుడు, ఒక ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5 ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదవాడికీ మేలు చేసిన చరిత్రలేని వీళ్లంతా కూటమిగా చేరి ఇంటింటికీ మంచి చేసిన ఒకే ఒక్కడైన మీ జగన్‌తో యుద్ధం చేస్తున్నారన్నారు. వైఎస్ జగన్ నమ్ముకున్నది మిమ్మల్ని(ప్రజలు), పైనున్న ఆ దేవుడినే అని తెలిపారు. జగన్ పొత్తు



## విపక్ష ఇండియా కూటమి గెలిస్తే ఏడాదికో ప్రధాని

- విపక్ష ఇండియా కూటమి విజయం సాధిస్తే దేశ ప్రధాని ఎవరని
- దేశ ప్రధానిగా లాలూ ప్రసాద్ అధికార పగ్గాలు చేపడతారా..?
- మమతా బెనర్జీ ప్రధాని అవుతారా..?

# జగన్ బటన్ నొక్కుతానని ఐదేళ్లు నాటకాలాడారు

- ల్యాండ్ టైటిల్ యాక్ట్‌తో భూములు దోచుకునే కుట్ర
- జే బ్రాండ్స్ రద్దు చేసే బాధ్యత తనది
- మద్యం ధరలను తగ్గిస్తామని తెలిపారు.
- ఢిల్లీ లిక్కర్ స్కామ్ కంటే.. ఏపీ లిక్కర్ స్కాం పెద్దదని ఆరోపించారు.
- డోన్ గంజాయి మయమైంది
- తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- ఈ ముఖ్యమంత్రి ఒక రంగుల పిచ్చోడు
- రాష్ట్రంలో దొంగలు పడ్డారన్న చంద్రబాబు
- ఆ దొంగలను పట్టే రోజు మే 13 అని వెల్లడి
- మద్యంపై వచ్చే ఆదాయం తాకట్టు పెట్టారని విమర్శలు



**నంద్యాల**

ల్యాండ్ టైటిల్ యాక్ట్‌తో జగన్ ప్రభుత్వం భూములు దోచుకునేందుకు కుట్ర పన్నిందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. మన భూములు మనకు దక్కకుండా సీఎం జగన్ చేస్తారని విరుచుకుపడ్డారు. ప్రజల ఆస్తులు దోచుకునేందుకు కుట్ర పన్నారని విమర్శించారు. నంద్యాల జిల్లాలోని డోన్‌లో 'ప్రజాగళం' భారీ బహిరంగ సభలో సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ ఐదేళ్లలో ప్రజల జీవన ప్రమాణాలు పడిపోయాయని ఆందోళన

# కేజ్రీవాల్ అరెస్ట్‌తో ఆప్ ప్రభుత్వం స్తంభించింది



- ఆప్ ప్రభుత్వంపై మరో తీవ్ర విమర్శలు గుప్పించిన న్యాయస్థానం
- ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి 24 గంటలపాటు అందుబాటులో ఉండాలని వ్యాఖ్య
- ఢిల్లీలోని ప్రభుత్వ పాఠశాలలకు ఇంకా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ చేరలేదంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఆగ్రహం

# అమరావతిని... భ్రమరావతి చేశారు

- జగన్‌పై షర్మిల విసుర్లు
- ఇసుక మాఫియా, మట్టి మాఫియా, మద్యం మాఫియా అరాచకాలు ఎక్కువైపోతున్నాయి
- గంజాయి, డ్రగ్స్ కంటైనర్‌లో వస్తున్నాయి
- ఏపీకి జగన్ తీరని ద్రోహం చేశారు
- ఈ పదేళ్లలో పట్టుమని పది పరిశ్రమలన్న రాష్ట్రానికి వచ్చాయా

**ఏలూరు:**

ఏపీలో ఎక్కడ చూసినా ఇసుక మాఫియా, మట్టి మాఫియా, మద్యం మాఫియా అరాచకాలు ఎక్కువైపోతున్నాయని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల ఆరోపించారు. ఎమ్మెల్యే తెల్లం బాలరాజుపై షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. బాలరాజు కనుసన్నల్లో ఇసుక మాఫియా జరుగుతోందని విమర్శించారు. గంజాయి, డ్రగ్స్ కంటైనర్‌లో వస్తున్నాయని మండిపడ్డారు. ఏపీకి జగన్ తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు. ఈ పదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడైనా-



# మద్యం ఏరులై పారిస్తున్నాడు



- చంద్రబాబును జైల్లో పెట్టిన వ్యక్తి ఐదేళ్లుగా బెయిల్ మీద ఉన్నాడు: పవన్ కల్యాణ్
- పిఠాపురం, ఉంగుటూరు పవన్ కల్యాణ్ రోడ్ షో
- మూడు పార్టీల శ్రేణులతో పోటెత్తిన రోడ్ షో
- టీడీపీ ఒక బలమైన పార్టీ అని పవన్ కితాబు
- టీడీపీ శ్రేణుల బాధను అర్థం చేసుకుని జైల్లో చంద్రబాబును కలిశానని వెల్లడి
- సిట్టింగ్ ఎమ్మెల్యే పుష్పాల వాసుపై పవన్ కల్యాణ్ విమర్శలు

**పిఠాపురం**

జనసేనాని పవన్ కల్యాణ్ పిఠాపురం మండలంలో రోడ్ షో నిర్వహించారు. చెందుర్తి జంక్షన్ నుంచి ప్రారంభమైన ఈ రోడ్ షోకు విశేష స్పందన లభించింది. జనసేన, టీడీపీ, బీజేపీ శ్రేణులు పాల్గొనడంతో రోడ్ షో పోటెత్తిపోయింది. కుమారపురం వద్ద పవన్ రోడ్ షో ముగియనుంది. ఈ రోడ్ షోలో పవన్ తో పాటు పిఠాపురం టీడీపీ ఇన్చార్జి ఎస్వీఎస్ఎన్ వర్మ కూడా పాల్గొన్నారు. రోడ్ షోలో పవన్ మాట్లాడుతూ, నాడు చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు

## సంపాదకీయం

### నిజాయితీయే వ్యక్తిత్వ ఆభరణం..!

వ్యక్తిగత జీవితంలో నిజాయితీకి అత్యధిక ప్రాధాన్యత ఉన్నందున ప్రతి ఏటా ప్రపంచ దేశాలు 30 ఏప్రిల్ రోజున 'జాతీయ నిజాయితీ దినం (నేషనల్ హానెస్టీ డే)' పాటించుట జరుగుతున్నది. ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో నీతి నిజాయితీకి అధిక ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. 'ది బుక్ ఆఫ్ లైస్' రచయిత యం. హిర్ష్ గోంబర్గ్ చొరవతో 30 ఏప్రిల్ 1789న నిర్వహించిన జార్జ్ వాషింగ్టన్ ప్రథమ వార్షికోత్సవానికి గుర్తుగా 30 ఏప్రిల్‌న 'జాతీయ నిజాయితీ దినం' జరుపుకొనుట ఆనవాయితీ అయ్యింది. నిజాయితీ మాత్రమే మానసిక శారీరక ఆరోగ్య ప్రదాత అని నమ్ముదాం. ఒక అబద్ధాన్ని కప్పివుంచడానికి వంద అబద్ధాలు ఆడాల్సి వస్తుంది. దీనితో మానసిక ఒత్తిడి/ఆందోళన పెరిగి నిద్ర దూరం అవుతుంది. నిజాయితీ జీవితాంతం మనల్ని కాపాడే రక్షణ కవచం వలె పని చేస్తుంది. నిజాయితీ అనేది కనబడే వస్తువు కాదు, అంతరంగంలో దాగి ఉంటూ, మన ప్రవర్తన ద్వారా బయట పడుతూ, సర్వదా మన విలువను పెంచుతూ సదా మనల్ని కాపాడుతుంది. ఆకర్షణీయమైన వ్యక్తిత్వ ముఖ్య లక్షణాలుగా నీతి, నిజాయితీ, కరుణ, సానుభూతి–సహానుభూతి, కృతజ్ఞతాభావం, వినయ సంపన్నత, ఓపిక, సహనశీలత, స్వీయ అవగాహన, సమస్యలను అధిగమించే సామర్థ్యం, సానుకూల దృక్పథం, విజ్ఞాన వివేకాలు, నిగ్రహం, నిస్వార్థత, ధైర్య సాహసాలు, నాయకత్వ లక్షణాలు, అంకితభావం, ఆత్మ విశ్వాసం మ్మొదలగునవి ప్రముఖంగా పేర్కొనబడినవి.

రాజకీయ నాయకుల్లో నీతి నిజాయితీ కొరవడితే అవినీతి, కుంభకోణాలు, అశ్రిత పక్షపాతాలు, అబద్ధాలాడటం, ప్రజాధనాన్ని పంది కొక్కుల వలె మెక్కడం లాంటివి బయట పడతాయి. దాపరికం లేకుండా, సూటిగా, నిష్కపటంగా, సత్య ధర్మాలతో జీవితాలను సుసంపన్నం చేసుకోవాలనే ప్రచారాన్ని ఈ వేదికగా నిర్వహిస్తారు. ఒక పొరపాటును సత్వరమే సవరించు కోవడానికి మనకు అందుబాటులో ఉన్న ఆయుధమే నిజాయితీ అని గుర్తించు కోవాలి. వ్యక్తిగతంగా, వృత్తిపరంగా మానవ సంబంధాలను నిర్ణయంచే గుణం నిజాయితీ మాత్రమే. జాతీయ నిజాయితీ దినం రోజున ప్రతి ఒక్కరు తాము చేసిన పొరపాట్లు, తప్పులను మనస్ఫూర్తిగా అంగీకరించి, సన్మార్గంలో పయనించేందుకు ఉద్యుక్తులు కావాలి. జాతీయ నిజాయితీ దినం రోజున నిజాయితీగా ఉండే ప్రయత్నం చేయడం, ఆ సద్గుణంలోని మాధుర్యాన్ని రుచి చూడడం మంచిది. మనం చేసే మంచి చెడులు, నీతి నిజాయితీ పనులు ముందుగా మనకు మాత్రమే పూర్తిగా తెలుస్తాయి. నిజాయితీని నమ్మిన వారు విలక్షణంగా గుర్తింపు పొందుతారు. నిజాయితీపరులు సమాజంలో అందరినీ సులభంగా ఆకర్షిస్తారు. మానవ సంబంధాలు పటిష్ట పడడానికి నిజాయితీ గుణమే దివ్య వెలుగుగా నిలుస్తుంది. నిజాయితీకి సమాజం పట్టం కట్టాలంటే ముందుగా నేను నిజాయితీపరున్ని కావాలి. అబద్ధాలను ఆశ్రయించిన వారు అనతి కాలంలోనే క్రమంగా కాలగర్భంలో కలిసి పోతారు. నాయకులు నిజాయితీపరులు అయితే సమాజమంతా సన్మార్గంలో నడుస్తుంది. నిజాయితీ కొరవడిన నాయకుల మానసిక స్థితి అధమ స్థాయిలో పడిపోతుంది. అబద్ధాలు/అవినీతి కార్యాలను నమ్మేవారి మనసు చెదలు పట్టి క్రమంగా క్షీణిస్తుంది. వివేకమనే పుస్తకంలో ప్రథమ పాఠం 'నిజాయితీ' అవుతుంది. నిజాయితీపరులు ఆరోగ్యంగా, స్వచ్ఛమైన నవ్వులతో వర్ధిల్లుతారు. నిజాయితీని సదా పాటించటానికి ప్రయత్నం చేయాలి. కొన్ని సందర్భాల్లో నిజాయితీ ప్రదర్శన కొందరి మనసులను నొప్పించే ప్రమాదం కూడా ఉంటుంది. నమ్మకం పెరగడానికి నిజాయితీ సహకరిస్తుందని మరువరాదు. బంధుమిత్రుల మనసు గెలవడానికి నిజాయితీ దోహదపడుతుంది. నిజాయితీపరుడు మరో నిజాయితీపరున్ని మాత్రమే ఆకర్షిస్తాడు. స్నేహితులను దగ్గరకు చేర్చే లక్షణం నిజాయితీకి ఉంటుంది. నిజాయితీ ఉన్న చోట నమ్మకం తిష్టవేస్తుంది. నిజాయితీపరుల ప్రవర్తన వల్ల శత్రువులు కూడా పెరగవచ్చు. నిజం పలకడం కన్న మనసులో దాయడానికి ధైర్యం ఎక్కువ కావాలి. అబద్ధాల జీవితానికి స్వస్తి పలకడానికి నిజాయితీ నీడను ఆశ్రయించాలి. చిన్నతనం నుంచే నిజాయితీ గుణాన్ని అలవర్చడం మంచిది. నిజాయితీ నీడన దయ, క్రమశిక్షణ, సత్య పాలన, నైతికత లాంటి గుణాలు తిష్టవేస్తాయి. నిజాయితీ లోపించినపుడు దొంగతనం, లోభితనం, అపనమ్మకం, పిసినారితనం, మోసగించే లక్షణం, అబద్ధాలాడటం లాంటి అమానవీయ అవలక్షణాలు రాజ్యవేలుతాయి. సరళ జీవన (సింప్లిసిటీ) విధానానికి పునాది నిజాయితీ మాత్రమే. నిజాయితీపరుల సమాజం సస్యశ్యామలంగా, పచ్చని సంసారాలతో, నిత్య చిరునవ్వుల పంటలతో రామరాజ్యంలా వర్ధిల్లుతుంది. మనందరం నిజాయితీని అంతరంగ ఆభరణంగా ధరించి ప్రకాశవంతమైన వ్యక్తిత్వంతో జీవనయానాన్ని సాగిద్దాం.

# భారత జలాంతర్గాముల అసమాన సేవలు

భారతీయ నౌకా దళం భారత సాయుధ బలగాలలో ఒక శాఖ. దేశ రాష్ట్రపతి దీనికి అధిపతిగా వ్యవహరిస్తారు. 5000 మంది నౌకా వైమానిక దళ సభ్యులు, 2000 మంది నౌకా దళ కమెండోలతో సహా యుద్ధ సన్నద్ధంగా ఉండే 55,000 మంది సభ్యులు గలిగి ప్రపంచంలో 5వ పెద్ద నౌకాదళంగా వుంది. భారత నౌకా దళం 155 నౌకల్ని కలిగి ఉంది. ఆసియాలో జెట్ యుద్ధ విమానాల్ని కలిగి ఉన్న విమాన వాహక నౌకని, నడిపే ఏకైక నావికా దళం.ఐ.ఎన్.ఎస్. సింధుఘోష్ ...30 ఏప్రిల్ 1986న నౌకా దళంలో చేరిన రోజు... భారత నౌకా దళంలోని సింధు ఘోష్ 30 ఏప్రిల్ 1986న రిగా, లాట్వియాలో కమాండర్ కె . సి. వర్గీస్ ఆధ్వర్యంలో ప్రారంభించబడింది. డీజిల్‌తో నడిచే ఈ జలాంతర్గామి మొత్తం ఆరు మోటార్లను కలిగి ఉంటుంది. సింధుఘోష్ భారత నావికా దళంలో క్లబ్ %గ్వీ–54జు ూా–చీ%–27 యాంటీషిప్ క్రూయిజ్ క్షిపణులతో 220 కిలోమీటర్ల పరిధిని కలిగి ఉన్న మొదటి జలాంతర్గామి. జలాంతర్గామి మునిగి పోయినప్పుడు దాదాపు 3,100 టన్నుల స్థానభ్రంశం కలిగి ఉంటుంది. గరిష్టంగా 300 మీటర్లు, గరిష్టంగా 17 నాట్లు (31 కిమీ/గం) వేగంతో డైవింగ్ చేయగలదు. సిబ్బందితో 45 రోజుల పాటు ఒంటరిగా పనిచేయగలదు. భారత రక్షణ వ్యవస్థలో భాగమయిన భారత నావికా దళం (ఇండియన్ నేవీ) కేవలం దేశరక్షణకే కాకుండా మానవతా సహాయాలకు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నపుడు సహాయం కొరకు భారత ప్రభుత్వం నేవీని వినియోగిస్తుంది. ఇండియన్ నేవీలో 16 సబ్‌మెరైన్‌లు (జలాంతర్గాములు) ఉన్నాయి. ఇందులో ఎక్కువ రష్యా, జర్మనీలనుండి కొనుగోలు చేసినవి. ఇందులో ప్రధాన మయినవి సింధుఘోష్ తరగతికి చెందినవి. ఈ తరగతిలో మొత్తం 10 సబ్‌మెరైన్‌లు ఉన్నాయి. వీటి బరువు 3,000 టన్నులు. ప్రతి సబ్‌మెరైన్‌లో 220 కిమీ దూరంలోపు ఉన్న నౌకల పైన ప్రయోగించ గలిగే మిస్సైళ్ళు ఉన్నాయి. ఈ సబ్‌మెరైన్‌లు సముద్రంలో 300 మీటర్ల లోతువరకు వెళ్లగలగి, 18 నాట్ల వేగంతో 45 రోజుల పాటు సముద్ర ఉపరితలాన్ని చేరుకోకుండా ప్రయాణించ గలవు. 1985 నుండి అణు సబ్‌మెరైన్‌లను నిర్మించడానికి కల్పాక్కం వద్ద ఉన్న అణు కేంద్రంతో కలసి నేవీ కృషి చేస్తున్నది. 2010 నాటికి 6,000 టన్నులు బరువు కలిగి, పూర్తి అణు సామర్థ్యం కలిగిన సబ్‌మెరైన్‌ను, 2010–2025 నాటికి ఇలాంటివి మరో నాలుగు నిర్మించడానికి అవసరమైన చర్యలు చేపట్టడం జరిగింది. భారత నౌకాదళం లోని అన్ని యుద్ధ నౌకలకు ముందు 'ఇండియన్ నేవల్ షిప్' (ఐ.ఎన్.ఎస్), జలాంతర్గాములకు ముందు 'ఇండియన్ నేవల్ సబ్ మెరైన్ (ఐ.ఎన్.ఎస్.) ' అని చేరుస్తారు. నీటిలో మునిగి ప్రయాణం చెయ్యగల వాహనం. వివిధ దేశాల నావికా రక్షణ దళాల్లో జలాంతర్గామి ఒక ముఖ్య భాగం. జలాంతర్గామిని మొదటగా



మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో విస్తృతంగా ఉపయోగించారు. జలాంతర్గాములు అనేక రకాలైన మిషన్లను చేపట్ట గలవు. యాంటీ–సర్ఫేస్ వార్‌ఫేర్, యాంటీ– సబ్‌మెరైన్ వార్‌ఫేర్, ఇంటెలిజెన్స్ సేకరణ, మైన్ లేయింగ్, తీర ప్రాంతాల్లో నిఘా తదితర మిషన్లు చేపట్టవచ్చు.

భారత నౌకాదళంలో చేరిన కొన్ని జలాంతర్గాములు – వాటి తేదీల వివరాలు ఇలా ఉన్నాయి...

ఐ.ఎన్.ఎస్.సింధుధ్వజ్... 12 జనవరి,1987, ఐ.ఎన్.ఎస్. షల్కి ...07 ఫిబ్రవరి 1992, ఐ.ఎన్.ఎస్. సింధుఘోష్ ...30 ఏప్రిల్ 1986, ఐ.ఎన్.ఎస్. షంకుల్ ....28 మే 1994, ఐ.ఎన్.ఎస్. సింధువీర్...11 జూన్ 1988, ఐ.ఎన్.ఎస్. సింధుశస్త్ర...19 జూలై 2000, ఐ.ఎన్.ఎస్. వగ్లి ....10 ఆగష్టు 1974, ఐ.ఎన్.ఎస్. వేల ....31 ఆగష్టు 1973, ఐ.ఎన్.ఎస్. శాతవాహన... 21 డిసెంబర్1974, ఐ.ఎన్.ఎస్. షిషుమార్...22 సెప్టెంబరు1986, ఐ.ఎన్.ఎస్. సింధురాజ్ ...20 అక్టోబరు 1987, ఐ.ఎన్.ఎస్. సింధురత్న...19 నవంబరు 1988, ఐ.ఎన్.ఎస్. షంకుష్ ...20 నవంబరు1986, ఐ.ఎన్.ఎస్. సింధుకీర్తి ...09 డిసెంబరు1989, ఐ.ఎన్.ఎన్. సింధు విజయ్... 17డిసెంబర్1990, ఐ.ఎన్.ఎన్.సింధు కేసరి... 19డిసెంబర్1988, ఐ.ఎన్.ఎస్.సింధు రక్షక్ ...24 డిసెంబర్1997, ఐ.ఎన్.ఎస్ విరాట్...27 సంవత్సరాల సేవ తరువాత 2016 లో ఈ నౌకను నౌకాదళం నుండి విరమింప జేసారు. 2013 లో ఐ.ఎన్.ఎస్ విక్రమాదిత్య కమిషను కాకముందు, విరాట్‌యే భారత నౌకాదళపు ఫ్లాగ్‌షిప్ నౌక. పని విరమించే ముందు వరకూ ఇది ప్రపంచంలోనే అత్యంత పాత విమాన వాహక నౌక. 1959 లో బ్రిటిషు నౌకాదళంలో హెచ్ ఎం ఎస్ హెర్మెస్‌గా చేరిన ఈ నౌకను 1987లో భారత్ కొని, 1987 మే 12 న ఐ ఎన్ ఎస్ విరాట్‌గా పేరు పెట్టింది. ఐ.ఎన్.ఎస్వి విక్రమాదిత్య...విక్రమాదిత్య భారత్ రష్యా నుండి కొనుగోలు చేసిన విమాన వాహక నౌక. కీయెవ్ తరగతికి చెందిన అడ్మిరల్ గోర్ష్‌కోవ్ విమాన వాహక నౌకను విక్రమాదిత్యగా పునర్నిర్మించారు. ఇది 2013 లో భారతీయ నౌకాదళం లోకి ప్రవేశించింది. ఐ.ఎన్.ఎస్. విక్రాంత్ (2013)...భారత్‌లో నిర్మించిన మొదటి విమాన వాహక నౌక. 2013 లో దీన్ని నిర్మించారు. ఇది తేలిక పాటి విమాన వాహక నౌక.ఐ.ఎన్.ఎస్ చక్ర...అణు జలాంతర్గామి...ఐఎన్ఎస్ అరిహంత్ ...నూక్లియర్ సబ్‌మెరైన్. నూక్లియర్ మిస్సైల్స్‌ను ప్రయోగించే సబ్‌మెరైన్ల కోసం ఇక్కడ సముద్ర గర్భంలో అధునాతన బెర్తులు రూపుదిద్దు కుంటున్నాయి. విశాఖపట్నం కేంద్రంగా స్వదేశీ పరిజ్ఞానంతో తొలి నూక్లియర్ సబ్‌మెరైన్ అరిహంత్ నిర్మాణం జరిగింది. సముద్రంపైన, భూమిపైన యుద్ధం చేయగల ఐఎన్ఎస్ జలాశ్వతో పాటు అణు ఇంధనంతో పనిచేసే సబ్‌మెరైన్ ఐఎన్ఎస్ చక్ర ఇక్కడి నుంచే సేవలు అందిస్తోంది. చైనా వద్ద 56 సబ్‌మెరైన్లు ఉండగా మన దగ్గర 14 మాత్రమే వున్నాయి. చైనా ఇప్పటికే ఐదు న్యూక్లియర్ సబ్‌మెరైన్లను సమకూర్చు కోగా మనం తొలి న్యూక్లియర్ జలాంతర్గామి (అరిహంత్) నిర్మాణంలో ఉన్నాయి. ఫ్రెంచ్ నావికాదళ రక్షణ, ఇంధన సంస్థ డీసీఎన్ఎస్ రూపొందించిన జలంతార్గములను భారత నేవీ ఫోర్స్ ప్రాజెక్ట్ 75లో భాగంగా ముంబైలోని మజగాన్ డాక్ లిమిటెడ్ (ఎండీఎల్) నిర్మిస్తోంది. ఆరు స్కార్పీన్ క్లాస్ జలాంతర్గాము ల్లోని మొదటిదైన ఐఎన్ఎస్ కల్వరిని 2017 డిసెంబర్‌లో భారత నావికాదళం లోకి ప్రవేశ పెట్టారు. ఇది డీజిల్ ఎలక్ట్రిక్ అటాక్ జలాంతర్గామి. 2017లో ప్రవేశపెట్టిన ఐఎన్ఎస్ ఖండేరి రెండవది కాగా.. మూడోది ఐఎన్ఎస్ కరంజ్ 2018 నేవీ దళంలో చేరింది. ఇక, నాల్గోది ఐఎన్ఎస్ వెలా 2019 నుంచి సేవలందిస్తుంది. శత్రు దేశాల క్షిపణులు, జలాంతర్గాముల కళ్లుగప్పే స్టెల్త్ సాంకేతిక పరిజ్ఞానంతో, ప్రాజెక్ట్ 75లో భాగంగా రూపొందించిన ఐదో స్కార్పీన్ తరగతి జలాంతర్గామి ఇటీవలే మజగావ్ డాక్ వద్ద అరేబియా సముద్ర జలాల్లో జల ప్రవేశం చేసింది



రామ కిష్టయ్య సంగన భట్ల...

. ప్రస్తుతం సబ్‌మెరైన్ వ్యవస్థను పటిష్ఠం చేసేందుకు చర్యలు జరుగు తున్నాయి. ఇందులో భాగంగా రాబోవు 30 సంవత్సరాలలో 24 సబ్‌మెరైన్‌లు నేవీ అమ్ములపొదిలో చేరబోతున్నాయి. ప్రస్తుత మార్పులను బట్టి హిందూ మహాసముద్ర ప్రాంతంలోని అన్ని దేశలలో భారత నావికా దళం అత్యంత బలమయినదిగా తయారవుతున్నదని చెప్పవచ్చు.

# ముస్లిం దేశాల దారెటు..?

ఉక్రెయిన్, రష్యా యుద్ధం కొనసాగుతుండగానే, పాలస్తీనాపై హమాస్ ఉగ్రవాదుల దాడి, అందుకు ప్రతీకారంగా ఇజ్రాయిల్ సైన్యం పాలస్తీనా సామాన్య ప్రజలపై విరుచుకుపడడంతో మధ్య ఆసియా ప్రాంతం శాంతిభద్రతల సమస్యతో కొట్టుమిట్టాడుతోంది. ఇజ్రాయిల్‌పై ఇరాన్ క్షిపణులతో దాడి, ఇజ్రాయెల్ ప్రతి దాడి చేయడంతో మధ్య ప్రాచ్యంలో యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. సిరియా రాజధాని డెమోస్కస్లో ఇరాన్ రాయబార కార్యాలయంపై ఇజ్రాయిల్ దాడి చేసి, ఇరాన్‌కు చెందిన మిలిటరీ అధికారులను హతమార్చడంతో, 230 క్షిపణిలను ఇజ్రాయిల్‌పై ప్రయోగించి ప్రతీకారాన్ని తీర్చుకున్నది. అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దిన ఇజ్రాయిల్ రక్షణ వ్యవస్థలకు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాల అందించిన రక్షణ వ్యవస్థలు తోడ్పడడంతో ఇరాన్ ఉపయోగించిన క్షిపణులను మధ్యలోనే ఇజ్రాయిల్ పేల్చేసింది. తమ దేశంపై ఇరాన్ దాడి చేసినందుకు ప్రతీకారం తప్పదని ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు ప్రకటించడం ప్రపంచాన్ని ఆందోళన కలిగించే విషయమే. అయితే, అమెరికా సహాయ సహకారాలు లేకుండా ఇజ్రాయిల్ ఇరాన్‌పై దాడి చేయదు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, ఇరాన్‌పై ఇజ్రాయిల్ చేసే దాడిలో అమెరికా పాల్గొంటే తాను ఇరాన్ వైపు ఉంటానని రష్యా ప్రకటించడం మరింత ఆందోళన కలిగించే విషయం. ఇజ్రాయిల్ అమెరికా కలిసి ప్రతి దాడి చేస్తాయనే ఉద్దేశంతోనే ఇరాన్ ముందుగానే అమెరికాతో ఈ విషయం ప్రస్తావించి, అమెరికా తటస్థంగా ఉండేటట్లు దౌత్య నీతిని ప్రదర్శించింది. ఈ విషయంలో రష్యాతో ఇరాన్ చర్చలు జరిపి, తమకు సహాయంగా ఉండాలని ముందుస్తు హామీని పొందింది. ఒకవేళ మధ్యప్రాచ్యంలో తన ఆర్థిక, రాజకీయ, రక్షణ ప్రయోజనాలకు భంగం వాటిల్లే పరిస్థితులు ఉద్భవిస్తే, అమెరికా మాటతప్పి, ఇజ్రాయిల్‌కు సహాయ సహకారాలు అందిస్తుంది. కానీ ఉక్రెయిన్‌తో తీవ్రంగా పోరు సలుపుతున్న రష్యా ఇరాన్‌కు సహాయంగా యుద్ధంలో దిగే పరిస్థితి కనిపించడం లేదు. ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య నెలకొన్న సంఘర్షణలో గల్ఫ్ దేశాలు, ఇతర ముస్లిం దేశాలు ఇరాన్‌కు సహాయంగా నిలబడే ప్రసక్తే లేదు. హైతీ, హిజ్బుల్ మొజాహిద్దీన్ తీవ్రవాద గ్రూపులను ప్రోత్సహించి, ఐరోపా ఖండం నుండి వచ్చే షిప్పులను అటకాయించి, అంతర్జాతీయ వ్యాపారాన్ని అడ్డుకొని, ఇస్లామిక్ దేశాల్లో తన పలుకుబడిని పెంచుకోవాలని ఇరాన్ తలపోస్తున్నదని, ఇరానేతర ముస్లిం దేశాలు భావించడం ఇజ్రాయిల్‌కు ఒకింత లాభం చేకూర్చే విషయమే. పైగా ఇస్లాం ప్రపంచంలో షియా–సున్ని తెగల మధ్య పోరు ఎప్పటికీ కొనసాగుతూనే ఉంటుంది. ఇరాన్ షియా ముస్లిం ఆరాధన పద్ధతిలో ఉండే దేశం. టర్కీ, జోర్డాన్, ఈజిప్ట్ సౌదీ వంటి దేశాలు సున్ని ఆరాధనా పద్ధతులను అనుసరిస్తాయనేది గమనార్హం. ప్రపంచంలోని ఇస్లామిక్ దేశాలన్నిటిని ఒక గ్రూప్ కింద తేవడానికి ఇస్లాం దేశాల సమాఖ్య ఉన్నప్పటికీ దాని ప్రభావం నామమాత్రమే. పైగా ఇస్లామిక్ దేశాల్లో మతం ఒకటే అయినప్పటికీ, జాతులు అనేకం. ఈ వైవిధ్యంతోనే ఇరాన్, ఇరాక్ పది సంవత్సరాలు ఒకదానిపై ఒకటి దాడులు చేసుకుని, తీవ్రంగా నష్టపోయాయి.

మధ్య ఆసియాలో నిరంతరం ఘర్షణలు జరగాలని అమెరికా తదితర పాశ్చాత్య దేశాలు కోరుకుంటాయి. వారి ఆయుధాలకు గిరాకీ ఉండాలంటే అక్కడ ఘర్షణలు నిరంతరం కొనసాగుతూనే ఉండాలి. ఇదే సందర్భంలో ప్రపంచంలో బలీయమైన శక్తిగా ఎదగాలని కోరుకుంటున్న భారత్ ఆ ఘర్షణలను నివారించి, అక్కడ శాంతియుత పరిస్థితులను పునరుద్ధరించవలసిన గురుతర బాధ్యత ఉంది. ఇజ్రాయిల్ ఇరాన్ సంఘర్షణలలో మన దేశం తటస్థంగా ఉండడం చాలా అవసరం. చైనా సిల్క్ రోడ్డుకు ప్రతిగా గల్ఫ్ దేశాలను, ఐరోపా తో కలిపి ఇంటర్నేషనల్ నార్త్ సౌత్ ట్రాన్స్పోర్ట్ కార్డియార్ ను భారత్ ఏర్పాటు చేయడానికి ఇరాన్ సహకారం చాలా అవసరం. పైగా ఇరాన్‌తో మనకు చారిత్రికంగా, సాంస్కృతికంగా, భాషాపరంగా ఎంతో మైత్రీ భావన ఉంది. పర్షియాగా పిలువబడిన ఇరాన్‌లో పర్షియన్ సంస్కృతికి, ఇస్లాం సంస్కృతికి ఘర్షణ ఏర్పడిన సందర్భంలో భారతదేశం పారశీకులను ఆదరించింది. చాలామంది ఇరానీలు ఇస్లాం మతాన్ని స్వీకరించినప్పటికీ భారతదేశం పట్ల వారికి గురుత్వ భావన ఉండనే ఉంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకున్న మోడీ ప్రభుత్వం ఇరాన్ విషయంలో జాగ్రత్తగా అడుగులు వేస్తుంది.

# అభ్యుదయ కవి శ్రీ శ్రీ



ఇరవయ్యవ శతాబ్దపు తెలుగు సాహిత్యాన్ని శాసించిన మహాకవి శ్రీరంగం శ్రీనివాసరావుగా లబ్ధ ప్రతిష్టులైన శ్రీశ్రీ (ఏప్రిల్ 30, 1910 – జూన్ 15, 1983). విప్లవ కవిగా, సాంప్రదాయ, ఛందోబద్ధ కవిత్వాన్ని ధిక్కరించిన వారిగా, అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షులుగా, విప్లవ రచయితల సంఘం స్థాపక అధ్యక్షులుగా, సినిమా పాటల రచయితగా ఆయన సుప్రసిద్ధుడు. శ్రీశ్రీ హేతువాది, నాస్తికులు. మహాకవిగా శ్రీశ్రీ విస్తృతామోదం పొందారు. శ్రీశ్రీ పుట్టిన దినం గురించి, ఫిబ్రవరి 1, 1910 న జన్మించానని ఆయన విశ్వసిం చినా, పరిశోధకులు కొందరు 1910 ఏప్రిల్ 15న జన్మించారని పేర్కొన్నా, విశాఖపట్నం పురపాలక సంఘం వారు ఖరారు చేసిన తేదీనే 1910 ఏప్రిల్ 30 అని విరసం వారు స్పష్టీకరించారు.

శ్రీరంగం సూర్యనారాయణకు దత్తుడగుట వలన ఇతను ఇంటిపేరు శ్రీరంగంగా మారింది. ప్రాథమిక విద్యాభ్యాసం విశాఖపట్నంలో చేసారు. 1925లో ఎస్ ఎస్ ఎల్ సీ వుత్తీర్ణుడు అయినారు. అదే సంవత్సరం వెంకట రమణమ్మను పెళ్ళి చేసుకున్నారు. 1931 లో మద్రాసు విశ్వ విద్యాలయంలో బియ్యే (జంతుశాస్త్రము) పూర్తి చేసారు.

1935లో విశాఖ లోని మిసెస్ ఎ వి ఎస్ కాలేజీలో డిమాన్స్ట్రేటరుగా చేరారు. 1938లో మద్రాసు ఆంధ్ర ప్రభలో సబ్ ఎడిటరుగా చేరారు. ఆ తరువాత ఆకాశవాణి, ఢిల్లీ లోను, మిలిటరీ లోను, నిజాము నవాబు వద్ద, ఆంధ్ర వాణి పత్రికలోను వివిధ ఉద్యోగాలు చేసారు. 1933 నుండి 1940 వరకు ఆయన రాసిన మహాప్రస్థానం, జగన్నాథుని రథచక్రాలు, గర్జించు రష్యా వంటి గొప్ప కవితలను సంకలనం చేసి మహాప్రస్థానం అనే పుస్తకంగా ప్రచురించారు. తెలుగు సాహిత్యపు దశనూ, దిశనూ మార్చిన పుస్తకం అది. 1935లో విశాఖ లోని మిసెస్ ఎ వి ఎస్ కాలేజీలో డిమాన్స్ ట్రేటర్ గా చేరారు. 1938లో మద్రాసు ఆంధ్ర ప్రభలో సబ్ ఎడిటరుగా చేరారు. ఆ తరువాత ఆకాశవాణి, ఢిల్లీ లోను, మిలిటరీ లోను, నిజాము నవాబు వద్ద, ఆంధ్ర వాణి పత్రికలోను వివిధ ఉద్యోగాలు చేసారు.

1947లో మద్రాసుకు తిరిగి వచ్చి అక్కడే స్థిరపడ్డారు. తన రచనా వ్యాసంగాన్ని కొనసాగిస్తూ మరిన్ని గొప్ప రచనలు చేసారు. ఎన్నో సినిమాలకు పాటలు, మాటలు రాసారు. 1949లో ఒక బాలికను దత్తత తీసుకున్నారు. 1956లో సరోజను రెండవ భార్యగా వివాహమాడారు. 1955 సార్వత్రిక ఎన్నికలలో కమ్యూనిస్టుల తరఫున శ్రీశ్రీ చురుగ్గా ప్రచారం నిర్వహించారు. హనుమాన్ జంక్షన్లో ఒక ప్రచార సభలో, ఆయన ఆరోగ్యం దెబ్బతిని, కొన్ని నెలల పాటు ఆసుపత్రిలో ఉండవలసి వచ్చింది. 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం తీవ్రంగా ఉన్న సమయంలో, శ్రీశ్రీ, వావిలాల గోపాలకృష్ణయ్యతో కలిసి, ఖమ్మంలో సమైక్య వాదాన్ని వినిపిస్తూ ప్రదర్శన జరిపారు.

శ్రీ శ్రీ ఎన్నో పురస్కారాలు పొందారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, మొదటి "రాజా లక్ష్మీ ఫౌండేషను" అవార్డు తదితరాలు. అభ్యుదయ రచయితల సంఘానికి (అరసం) అధ్యక్షుడిగా పనిచేసారు. 1970లో ఆయన షష్టిపూర్తి ఉత్సవం సందర్భంగానే అధ్యక్షుడుగా విప్లవ రచయితల సంఘం (విరసం) ఏర్పడింది. 18 వ ఏట 1928 లో "ప్రభవ" అనే కావ్య సంపుటిని ప్రచురించారు. 1950 లో మహాప్రస్థానం కావ్యం మొదటిసారిగా ప్రచురితమైంది. మహాప్రస్థానం, జగన్నాథుని రథచక్రాలు, బాటసారి, భిక్షువర్షీయసి మొదలైన కవితల సంపుటి అది. ఆధునిక తెలుగు సాహిత్యంలో ఈ కావ్యం అత్యున్నత స్థానంలో నిలిచి శ్రీశ్రీని మహాకవి చేసింది. తరువాత మరోప్రస్థానం, ఖడ్గ సృష్టి అనే కవితా సంకలనాలను, చరమరాత్రి అనే కథల సంపుటిని, రేడియో నాటికలు రచించారు. తెలుగు వారిని ఉద్రూతలూగించిన ఎన్నో గొప్ప సినిమా పాటలను అయన రచించారు. అల్లూరి సీతా రామ రాజు సినిమాకు రాసిన "తెలుగు వీర లేవరా.." అనేది శ్రీశ్రీ రాసిన ఆణిముత్యాల్లో ఒకటి. రెండవ భార్య సరోజతో కలిసి సినిమాలకు మాటలు రాసారు.

తెలుగులో మొట్టమొదటి డబ్బింగ్ సినిమా ఆహుతికి శ్రీ శ్రీ మాటలు పాటలు వ్రాశారు. బి. విఠలాచార్యతో పరిచయం కలిగిగాక, అయన కన్నడలో తీసిన కన్యాదానం అనే సినిమాను తెలుగులో కూడా నిర్మించదలచి శ్రీశ్రీని రచయితగా నియమించుకున్నారు. శ్రీ శ్రీ మైసూరులో వుండి ఒక్కరోజులో 12 పాటలు వ్రాశారు. ఇది ప్రపంచ చలనచిత్ర లోకంలో ఒక రికార్డు!

మనసున మనసై (డాక్టర్ చక్రవర్తి)హలో హలో ఓ అమ్మాయి (ఇద్దరు మిత్రులు) నా హృదయంలో నిదురించే చెలి (ఆరాధన) తెలుగువీర లేవరా (అల్లూరి సీతారామరాజు) పాడవోయి భారతీయుడా (వెలుగు నీడలు) శ్రీ శ్రీ గీతాలలో కలికి తురాయిలు.

తెలుగే మన జాతీయ భాష కావాలనేది తన అభిమతం అన్నారు. ఇది భాషా దురభిమానంతో అంటున్న మాటకాదని, తెలుగు భారతదేశం అంతకీ జాతీయభాష కాగల అర్హత గలదని జె.బి.యస్.హాల్డేన్ అన్నారని, సంస్కృత పదాలను జీర్ణించుకున్న కారణంచేత, అటు ఉత్తరాదివారికీ, ద్రావిడ భాషా కుటుంబంలో ఒకటి కావడంవల్ల ఇటు దక్షిణాది వారికీ, తెలుగు నేర్చుకోవడం చాలా సులభమని హాల్డేన్ పండితుని వాదనతో శ్రీ శ్రీ ఏకీభవిస్తున్నా నన్నారు.

## మారుమూల గ్రామాలకు బస్సు ప్రయాణం లేక ప్రజల ఇక్కట్లు

లింగాల ,ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి): లింగాల మండలం పరిధిలోని కొత్తచెరువు తండా ,కొత్తగుంటపల్లి మల్లోం చెరువు తండా,దేవి చెరువు తండా తదితర మారుమూల గ్రామాలకు ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు జీపులు ఆటోలపై ఆధార పడాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆ గ్రామాల ప్రజలు వాపోతున్నారు.

అచ్చంపేట ఆర్టీసీ డిపో అధికారులు నష్టాలు వాటిల్లుతున్నాయని ఈ గ్రామాలకు పూర్తిగా బస్సులను నిలిపివేయడం జరిగింది. చిరు వ్యాపారులు మండల కేంద్రానికి వెళ్లి సరుకులు తీసుకుని దుస్థితి కూడా లేకపోవడంతో నాన్న ఇబ్బందులకు గురికావాల్సింది అని తెలిపారు. ఇప్పటికైనా ఆర్టీసీ సంబంధిత అధికారులు స్పందించి వెంటనే ఈ మారుమూల గ్రామాలకు ఆర్టీసీ బస్సులను వేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## మందు బాబులకు మాడల్ హై స్కూల్ అడ్డ





లింగాల ,ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి): కొల్లాపూర్ పట్టణంలో ఈదమ్మ గుడి దగ్గర సమీపంలో ఉన్న వెూడల్ హై స్కూల్ సాయంత్రం కాగానే ఆవరణలోకి మందుబాబులు కూర్చొని మద్యపానం అని సేవించడం సమంజసం కాదని మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు డీకే మాదిగ సోమవారం ప్రెస్ నోట్ తెలిపారు. పాఠశాలలు గుడితో సమానంగా భావించాల్సిన వ్యక్తులు అసాంఘిక కార్యకలాపాలకు మందు వ్యసనాలకు అడ్డాగా చేసుకోవడం దుర్మార్గమని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మందుబాబులకు అడ్డలకు కాకుండా జాగ్రత్తగా చూడాల్సిన అవసరం ఉందని ఆయన కోరారు.

## విద్యార్థిని జునేరా ప్రతిభ

**జునేరా ను అభినందించిన పాఠశాల డైరెక్టర్ సునితామత్యాస్ రెడ్డి,**



హనుమకొండ, ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి) : హైదరాబాద్ లో విశ్వం ఎడ్యుకేట్ స్కూల్ ల్యాబ్ , హైదరాబాదు వారు జాతీయస్థాయి లో అబాకస్ పోటీలను నిర్వహించినారు. ఈ పోటీలలో 18 రాష్ట్రాల నుండి 180 మంది విద్యార్థులు పాల్గొనగా సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ హన్మకొండ నందు 2వ తరగతి చదువుతున్న జునేరా విద్యార్థిని పాల్గొని ప్రథమ స్థానం గెలుపొందింది. ప్రథమ స్థానం పొందిన విద్యార్థిని జూనేరా కు అయిదు వేల రూపాయలు నగదుతో పాటు, సర్టిఫికెట్ , ట్రోఫీ , స్కూల్ బ్యాగ్ లను పొందిండం జరిగింది. అంతేకాక విద్యార్థిని అంతర్జాతీయ స్థాయి పోటిలకు అర్హతను కూడ సాధించింది. ఈ సందర్భముగా పురస్కరించుకొని పాఠశాల ప్రిన్సిపాల్ డా. జి. మత్యాస్ రెడ్డి,డైరెక్టర్ సునితా రెడ్డి జునేరాను, ఆమెకు శిక్షణనిచ్చిన ఉపాధ్యాయిని అతియాజహాన్ బేగం ను, తల్లిదండ్రులను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి 7వేలు ఆర్థిక సహాయం.

**కాంగ్రెస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో.**



ఖానాపురం ,ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి): మండలంలోని బుధరావుపేట గ్రామ మైనారిటీ కమిటీ యూత్ ఉపాధ్యక్షుడు సులేమన్ ఇటీవలె రోడ్డు ప్రమాదంలో మరణించగా మృతుని కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొడుపుగంటి మధుసూదన్ రావు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోడెం ఎల్లగౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మృతుని కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి మృతుని కుటుంబానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 7వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు బిక్కి మురళి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్.కె లాల్ సాహెబ్, నాయకులు ఖాదర్ పాషా, లింగిడి వెంకటేశ్వర్లు, ప్రభాకర్, వెంకన్న, చాంద్ పాషా, లింగయ్య, సుదర్శన్, యకాంతం, సమ్మయ్య, మల్లేష్, షరీఫ్, రామస్వామి, ఐలయ్య, నర్సయ్య, లచయ్య, కుమార్, విష్ణు, మండల యూత్ ఉపాధ్యక్షుడు పల్స ప్రశాంత్, గ్రామ యూత్ అధ్యక్షుడు మురళి, యుఎస్ యుఐ మండల ఉపాధ్యక్షుడు మహేష్, గ్రామ ఉపాధ్యక్షుడు శివ, కమురుద్దీన్, పాష తదితరులు పాల్గొన్నారు.

# నేటి కేసీఆర్ బస్సు యాత్రను విజయవంతం చేయండి.

**ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు**



ఖమ్మ ,ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి): 14 ఏళ్లు ఏకధాటిగా తెలంగాణా మహోద్యమాన్ని నడిపించి ప్రజల చిరకాల వాంఛ స్వరాష్ట్రాన్ని సాధించి పెట్టిన మహానేత జిల్లాలో చేపట్టిన కేసీఆర్ బస్సు యాత్రను విజయవంతం చేయాలని బీఆర్ఎస?మ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ పదేళ్ల పాటు సుపరిపాలన అందించి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో దేశం మొత్తం మీద అగ్రస్థానంలో నిలిపిన పాలనాదక్షులని అన్నారు..ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పాలకులు నెరవేర్చకపోవడం, తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నందున ప్రజలకు అండగా నిలిచేందుకు గాను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బస్సు యాత్ర చేపట్టారని వివరించారు. తన యాత్రలో భాగంగా మహనీయులు కేసీఆర్ ఈనెల 29,30 తేదీలలో ఖమ్మం, కొత్తగూడెం,జిల్లాలలో పర్యటిస్తారని ఎంపీ పేర్కొన్నారు. ఈనెల 29వతేదీ వరంగల్ నుంచి బయలుదేరి సాయంత్రం ఖమ్మం చేరుకుంటారని,కాల్వొడ్డు, మయూరి సెంటర్,వైరా రోడ్డు మీదుగా జేడీ్ప చౌరస్తా వరకు బస్సు యాత్ర కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ రోడ్ షో నిర్వహించి ప్రసంగిస్తారని తెలిపారు. అటు తర్వాత ఖమ్మంలో రాత్రి బస చేసి 30తేదీ సాయంత్రం తల్లాడ, జూలూరుపాడుల మీదుగా కొత్తగూడెం చేరుకుని రోడ్ షో నిర్వహించి,ఆ రాత్రి అక్కడ బస చేసి, తెల్లారి ఇల్లందు మీదుగా మహబూబాబాద్ వెళతారని వివరించారు. పదేళ్ల పాటు రాష్ట్రానికి సుపరిపాలన అందించిన దార్శనికులు కేసీఆర్ బస్సు యాత్ర, రోడ్ షోలకు పెద్ద సంఖ్యలో హాజరై దిగ్విజయం చేయాల్సిందిగా గులాబీ శ్రేణులు,అన్ని వర్గాల ప్రజలకు నామ విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్సీగా బలపరిస్తే.. చట్టసభలో ఆయన వాణి వినిపిస్తాడు..

**రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య**

పర్వతగిరి ఏప్రిల్ 29( వుదయం ప్రతినిధి): నీతి.. నిజాయితీతో.. పెన్ను పట్టుకుని.. బుల్లెట్టులోని గన్నులా.. అవినీతి తిమింగలాల భరతం పట్టి.. సుదీర్ఘంగా పేద ప్రజల పక్షాన.. ప్రశ్నించే గొంతుకై..అటు పాలక ప్రభుత్వాలను.. ఇటు అధికారులను.. అవినీతి విషయాలపై నిలదీస్తూ ..వాస్తవాలను కళ్ళకు కట్టినట్లుగా.. సుదీర్ఘకాలంగా కలంపోటుతో.. తన గొంతును వినిపిస్తూ నిరుపేద ప్రజల పక్షాన గర్జించే సింహంలా.. ప్రజలను చైతన్య పరుస్తూ వారి గోడును పాలక ప్రభుత్వాలకు వినిపిస్తూ గత కొన్ని సంవత్సరాలుగా పేదోడి పక్షాన సమస్యల సాధన కోసం కృషి చేస్తున్న విప్లవాల ఖిల్లా ఉమ్మడి నలగొండ జిల్లా భువనగిరి జిల్లా ముద్దుబిడ్డయిన తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ కు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీగా ప్రకటించిన సందర్భంగా హన్మకొండలో తీన్మార్ మల్లన్న ను తెలంగాణ



అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

వీరి వెంట మంద రవీందర్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఎన్నికల ప్రచారం....

కోరుట్ల ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం తక్కల్లపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జగిత్యాల జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఉపాధి హామీ కూలీలకు వివరించారు నరేంద్ర మోడీ మూడవసారి ప్రధాన మంత్రి కావాలంటే కరీంనగర్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా బండి సంజయ్ కుమార్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఉపాధి హామీ కూలీలను కోరారు అనంతరం కోడిపెల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ప్రపంచ దేశాలు అతలాకుతలం అవుతుంటే భారతదేశం దానికి వ్యాక్సిన్ కనిపెట్టి దేశంలోని ప్రతి ఒక్కరికి వ్యాక్సిన్ అందించడమే కాకుండా ఇతర దేశాలకు కూడా వ్యాక్సినేషన్ అందించడంతో







ప్రపంచ దేశాలు భారతదేశం వైపు సూచాయన్నారు భారతదేశంలోనే వ్యాక్సిన్ తయారు చేయడమే కాకుండా దేశ ప్రజలతో పాటు ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్ అందించిన గొప్ప వ్యక్తి ప్రధాని నరేంద్ర మోడీ అని కొనియాడారు కరోనా కష్టకాలంలో కరోనా పేషంట్ వద్దకు వెళ్లడానికి కుటుంబ సభ్యులు కూడా భయపడుతున్న పరిస్థితులలో కరోనా ట్రీట్మెంట్ తీసుకుంటున్న పేషెంట్ల వద్దకు సేఫ్ జాకెట్ వేసుకొని వెళ్లి బాధితులను పరామర్శించిన వ్యక్తి బండి సంజయ్ కుమార్ అని అలాంటి వ్యక్తిని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈకార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు లింగారెడ్డి జిల్లా సత్యం తోట గంగారెడ్డి నవీన్ మిట్టపల్లి ప్రకాష్ లింగేశ్వర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు

# బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ కమలం పువ్వు గుర్తు ప్రచార కరపత్రం విడుదల

పరకాల, ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి) : పరకాల పట్టణ కేంద్రం అంబేద్కర్ సెంటర్ లో బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ కమలం పువ్వు గుర్తుకు ప్రచార కరపత్రం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు వేల్పుల సూరన్న మున్నూరుకాపు



పరకాల నియోజకవర్గం ఇంచార్జ్ మంద రాజు మాదిగలు ముఖ్యఅతిథిగా పాల్గొని కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం పరకాల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ రాజుపేట 18 19 వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ మాదిగల చిరకాల ఆకాంక్ష అయినటువంటి ఎస్సీ వర్గీకరణకు బిజెపి ప్రభుత్వం కట్టుబడి ఉంది కాబట్టి మాదిగలు ఏకతాటిపై కొచ్చి మాదిగలకు విలువ నిచ్చే పార్టీలకు ఓటు వేయాలని ఎస్సీ వర్గీకరణ సాధించుకునే అంతవరకు బిజెపి పార్టీ కి మద్దతుగా ప్రచారం నిర్వహించి బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల నాయకులు అహర్నిశలు కృషిచేసి వారిని గెలిపించాలని ఇప్పటికే కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు మాదిగల మోసం చేసి ఇప్పటివరకు మాదిగలకు ఎంపీ టికెట్లు కూడా కేటాయించని పార్టీలను బొంద పెట్టాలని పిలుపునిచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మెల్సీ నాయకులు ఎమ్మెస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ముఖ్యర ముఖేష్ మాదిగ, ఎమ్మెస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు బొచ్చు ప్రశాంత్ మాదిగ, బుర్ర మహిపాల్ మాదిగ, శాయంపేట ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కోకిల సమ్మయ్య మాదిగ, గోవింద సదయ్య మాదిగ,మొలుగూరి భాను మాదిగ, కోయిల రాకేష్ మాదిగ బుర్ర బాబు బుర్ర రాజేష్ గోవింద రాజు మాదిగ, గోవిందా సుభాష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి, ఎంఎస్ఎఫ్, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి పరీక్ష శిభిరం విజయవంతం.

బయ్యారం ,ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం వారి ఆధ్వర్యంలో శరత్ మ్యాక్సివిజన్ సూపర్ స్పెషాలిటి కంటి ఆసుపత్రి వారు సోమవారం బయ్యారంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో సుమారు 120 మంది కంటి కి సంభందించిన పరీక్షలు చేయించుకోవటం తో పాటు షుగర్ వ్యాది కల వారు కూడా కంటి పరీక్షలు చేయించుకోవటం జరిగింది. ఈ శిబిరంలో పరీక్షలు చేయించుకున్న వారికి ప్రత్యేక రాయితీ పై కంటి శుక్లాలలకు అత్యాధునికమైన లేజర్ పరికరాలతో కంటి ఆపరేషన్లు చేయటంతో పాటు ఆపరేషన్ అవసరం ఉన్న వారికి ఉచిత రవాణా,వసతి మరియు భోజన సౌకర్యం కలదని,ఆరోగ్యశ్రీ కార్డు కలిగిన వారికి ఆరోగ్యశ్రీ పథకంలో వర్తించు అన్నిరకాల కంటి పరీక్షలు ఆపరేషన్లు తమ ఆసుపత్రిలో ఉచితంగా చేయబడును అని వైద్య సిబ్బంది తెలిపారు.



## భారీగా తరలి వెళ్లిన బిజెపి శ్రేణులు.

**బిజెపి మండల అధ్యక్షుడు రాజుయాదవ్.**



ఖానాపురం ,ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి): మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలోని పార్లమెంటు అభ్యర్థి ప్రొఫెసర్ మాజీ ఎంపీ అజ్మీర సీతారాంనాయక్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహిస్తున్న భారతీయ జనతా పార్టీ బహిరంగ సభకు భారీగా బిజెపి శ్రేణులు తరలి వెళ్లినట్టు మండల బిజెపి అధ్యక్షుడు ఆబోతు రాజుయాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఇన్చార్జి తడుక అశోక్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి జల్లి మధు, నాయకులు భూక్యా లకుపతినాయక్, లింగబత్తుల యకసాయన్న, అటికా కుమారస్వామి, నార్లపురం పాపయ్య, శోభన్, శ్యామ్, కిరణ్, కళ్యాణి, వెంకటేష్, మల్లారెడ్డి తదితరులు బహిరంగ సభకు తరలి వెళ్లారు.

## ప్రజావాణిలో వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

**జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి) ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 18దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ముదిరాజ్ కులస్తులు...

**పార్టీ కండువా కాపీ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**





కోరుట్ల ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి మండలం జగ్గాసాగర్ గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తులు ఏకగ్రీవంగా తీర్మానం చేసుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డికి పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు జగ్గాసాగర్ గ్రామానికి చెందిన 256 ముదిరాజ్ కుటుంబ సభ్యులు పూర్తి మద్దతు తెలుపుతూ తీర్మానం చేసుకొని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కొమిరెడ్డి లింగారెడ్డి జంగిలి వెంకటి కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి మెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముదిరాజ్ సంఘ సభ్యులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు

### బీబీ పాటిల్ బంధువు వాహనంలో రూ.లక్ష పట్టివేత

మెదక్ ,ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి): బిజెపి ఎంపి అభ్యర్థి బీబీ పాటిల్ బంధువు వాహనంలో లక్ష రూపాయలు పోలీసులు పట్టుకున్నారు. బీబీపాటిల్ సోదరుని కుమారుడు అభినవ్ వాహనంలో డబ్బు తరలిస్తుండగా పట్టుకున్నారు. పుణే నుంచి టెక్మల్‌కు వస్తుండగా అభినవ్ పాటిల్ వాహనాన్ని పోలీసులు తనిఖీలు చేయగా లక్ష రూపాయలు దొరికాయి. సరైన పత్రాలు లేకపోవడంతో రూ. లక్ష అధికారులు జప్తు చేశారు.

## కాంగ్రెస్ లో చేరిన గుత్తా సుఖేందర్ రెడ్డి కుమారుడు అమిత్ రెడ్డి



హైదరాబాద్: తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కుమారుడు అమిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసిసి ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో అమిత్ కాంగ్రెస్‌లో చేరారు. ఏఐసిసి కార్యదర్శ రోహిత్ చౌదరి, డిసిసి అధ్యక్షుడు రోహిన్ రెడ్డితో కలిసి అమిత్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. జూబ్లీహిల్స్ నివాసంలో తన అమిత్‌రెడ్డికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి రేవంత్ ఆహ్వానించారు. బిఆర్ఎస్ సీనియర్ నేత, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సైతం గత కొంత కాలంగా పార్టీ అధిష్టానంపై అసంతృప్తితో ఉన్నారు. నల్లగొండలో గుత్తా సుఖేందర్– జగదీశ్ రెడ్డి మధ్య కోల్డ్ వారు నడుస్తోందని పార్టీ శ్రేణులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గుత్తా ఫ్యామిలీ కాంగ్రెస్ గూటికి వెళుతుందని ప్రచారం జరిగింది. ఇప్పుడు అమిత్ రెడ్డి కాంగ్రెస్ లో చేరడంతో అది నిజమైంది.

## భద్రత చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ డా.శబరిష్ ఐ పి ఎస్.



ములుగు, ,ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి): ములుగు జిల్లాలలో అటాచ్మెంట్ పై హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూన్న కే దేవయ్య 2023 నవంబర్ లో అనారోగ్యం కారణంగా మరణించడం జరిగినది కాగా మరణించిన కే. దేవయ్య కుటుంబానికి ప్రభుత్వం ద్వారా అందాల్సిన భద్రత నగదును త్వరగా అందేలా కృషిచేసి.,చెక్ రూపంలో భాధిత కుటుంబానికి ఈరోజు ములుగు జిల్లా పోలీస్ కార్యాలయంలో దేవయ్య భార్య శారద వారి కొడుకుకు భద్రత చెక్కును జిల్లా ఎస్పీ అందజేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ మరణించిన హెడ్ కానిస్టేబుల్ దేవయ్య కుటుంబ సభ్యులకు దేవయ్య సేవలకు ములుగు జిల్లా పోలీస్ శాఖ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎస్పి తెలియజేశారు.

## మృత్తురాలి తండ్రికి కాంగ్రెస్ భరోసా



కుకునూర్ పల్లి 28ఏప్రిల్ (వుదయం ప్రతినిధి): ఈరోజు లకుడారం గ్రామంలో కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో చనిపోయినటువంటి దూదేకుల బాబు వాళ్ళ కుమార్తె షాహిన్ వారి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ గజ్వేల్ ఎమ్మెల్యే నర్సారెడ్డి గారు మరియు మెదక్ డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి గారు మరియు లకుడారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ కందూరి అయిలయ్య గారు మరియు ధమ్మకపల్లి తాజా మాజీ సర్పంచ్ నీల మల్లేశం గారు మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు పరామర్శించి 10000 ఆర్థిక సాయం చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అండాలమ్మ మాజీ సర్పంచ్ నాగపురి మురళి బచ్చలి రవీందర్ పత్తిరి రాము స్వామి కుమ్మరి బాలేశం కుమ్మరి చంద్రం లంబ మైసయ్య చింతల చందు తదితరులు పాల్గొన్నారు

## ఎల్లమ్మ బోనాల పండుగ ఆహ్వానాన్ని అందుకున్న చెదలు సత్యనారాయణ



కోరుట్ల ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో జరుగుతున్న ఎల్లమ్మ బోనాల పండగ జాతర మహోత్సవానికి రావాల్సిందిగా కోరుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు చెదలు సత్యనారాయణకు ఆహ్వానాన్ని అందించిన పెద్దాపూర్ గౌడ సంఘ నేతలు

# ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి) పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రామకృష్ణపూర్ పట్టణంలోని 14,15 వ వార్డులలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం ప్రచారం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వము అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల పథకాలు,కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన ఎన్నికల హామీలను ఇంటింటీకి వివరిస్తూ గడ్డ%శీ% వంశీకృష్ణ ని అత్యధిక మెజారిటీతో



గెలుపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఓడ్నాల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపతి రాజయ్య,మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ,సీనియర్ నాయకులు అబ్దుల్ అజీజ్, కనకం వెంకటేశ్వర్లు,ఆకుల రాజయ్య, సంఘ బుచ్చయ్య,బింగి శివ కిరణ్, దాసరపు సత్యపాల్, మహిళ నాయకురాళ్లు పుష్ప,శారద ,దీపా,సునీత,సృజన,కమల,రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు ఎంపీ టికెట్ ఆశించి బంగపడ్డ... శాంతి కుమార్ ఎక్కడ.....?

నారాయణపేట జిల్లా ఏప్రిల్ 29( వుదయం ప్రతినిధి) కొడంగల్ నియోజకవర్గం బిజెపి సీనియర్ నాయకుడు తెలంగాణ కోశాధికారి శాంతి కుమార్ ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో ఎక్కడా కూడా కనిపించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో పాలమూరు ఎంపీ టికెట్ ఆశించి బంగపడ్డ శాంతి కుమార్ ప్రస్తుతం ప్రచారంలో కనిపించడం లేదు. గడిచిన అసెంబ్లీ ఎన్నికలలో కొడంగల్ నారాయణపేట పాలమూరు ప్రచార సభలలో పాల్గొన్న శాంతికుమార్ ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికలలో ఎక్కడా కూడా ప్రచారంలో పాల్గొనడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాలమూరు పార్లమెంట్ టికెట్ బిజెపి ప్రకటించే కంటే ముందు మాజీ పార్లమెంట్ సభ్యుడు జితేందర్ రెడ్డి, డీకే అరుణ, శాంతి కుమార్ ముగ్గురు పోటీలలో ఉండడంతో డీకే అరుణ కు అధిష్టానం టికెట్ ప్రకటించింది. దాని తర్వాత టికెట్టు రాకపోవడంతో జితేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా టికెట్ ఆశించి బంగపడ్డ శాంతి కుమార్ సైతం బిజెపిలోనే కొనసాగుతూ ప్రస్తుతం ప్రచారంలో కూడా రావడం లేదు. కొడంగల్ నియోజకవర్గంలో బిజెపిలో పట్టు ఉండే సీనియర్ నాయకుడిగా ఉన్న ఉన్న శాంతి కుమార్ ఇప్పటికైనా ప్రచారంలో కొనసాగాలని పలువురు బిజెపి నాయకులు కోరుతున్నారు. గతంలో పలుమార్లు నారాయణపేటకు వచ్చిన ఆయన ప్రస్తుత ఎన్నికల్లో రాకపోవడంలో అర్థం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. కొడంగల్ నియోజకవర్గం లోని ఇంటింటి ప్రచార కార్యక్రమాలలో కూడా పాల్గొనడం లేదని అక్కడివారు ఆరోపిస్తున్నారు. దీనితో పాలమూరు ఎంపీ అభ్యర్థితో పాటు బిజెపి నాయకులు సైతం ఒంటెద్దు పోకడ పోతున్నట్లు వినిపిస్తున్నాయి. మే 4వ తేదీన నారాయణపేట జిల్లా కేంద్రానికి దేశ ప్రధాని నరేందర్ మోడీ రావడంతో సమీకరణలు మారుతాయి అని పలువురు అంచనాలు వేస్తున్నారు.



# మెతుకు సీమ గడ్డ బీఆర్ఎస్ అడ్డ

కుకునూర్ పల్లి 29ఏప్రిల్ (వుదయం ప్రతినిధి ):కుకునూర్ పల్లి మండలంలోని ముద్దాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా పార్లమెంట్ అభ్యర్థి వెంకట రామా రెడ్డి కి మద్దతు తెలుపుతూ గడపగడపకు కరపత్రాలను పంచుతూ గత కెసిఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలను తెలుపుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్న మోసపూరిత విధానాలను గడపగడపకు తెలుపుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన గ్రామ పార్టీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రెప్పల స్వామి ఈ గ్రామంలో గడపగడపకు తిరుగుతూ కరపత్రాలను పంచారు, కానీ ప్రస్తుత రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను గాలికి వదిలేసి రైతులు ఆత్మహత్య



చేసుకుంటున్న కూడా రైతుల పొలాలకు కానీ ప్రజలకు కానీ సాగునీరు తాగునీరు అందించకపోవడం సిగ్గుచేటు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కరెంటు కష్టాలు ఎక్కువయ్యాయని అన్నారు. మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామారెడ్డికి శ్రీరామరక్షగా ఉన్నాయన్నారు. ఆరు గ్యారెంటీ అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు,కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు,ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి అదిరములు సాయి శ్రీను స్వామి సంతు నవీన్ చందు శ్రీనివాసు కరుణాకర్ గణేశ్ అరుణ్ సాయిలు నర్శిములు గ్రామస్తులు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# లోక్ సభ ఎన్నికలపై శిక్షణా తరగతులు గైర్హాజరైన సిబ్బంది పై చర్చలు

### జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి) లోక్ సభ ఎన్నికల్లో పోలింగ్ విధులు కేటాయించిన పిఓ, ఎపిఓలు మరియు ఓపివోలకు మే 1, 2 మరియు 3వ తేదీల్లో రెండవ విడత శిక్షణా తరగతులు నిర్వహించనునట్లు జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా సోమవారం ఒక ప్రకటన ల పేర్కొన్నారు. 2వ విడత ర్యాన్డ మైజేషన్ ప్రక్రియ నిర్వహణ తదుపరి పీఓ, ఏపీఓ లకు విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశామన్నారు. మే 1, 2 తేదీల్లో పిఓలు, ఏపీఓలకు, 3వ తేదీన ఓపిఓలకు శిక్షణ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. విధులు కేటాయించిన పిఓలు, ఏపీఓలు ఉదయం 9 గంటలకు భూపాలపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మాంటిసోరి ఉన్నత పాఠశాలలో రిపోర్టు చేయాలని ఆయన తెలిపారు. విధులు కేటాయించిన సిబ్బంది తప్పనిసరిగా తప్పని సరిగా శిక్షణ తరగతులకు హాజరు కావాలని, ఎలాంటి మినహాయింపులేదని ఆయన పేర్కొన్నారు. గైర్హాజరైన సిబ్బంది పై ఎన్నికల సంగం నిబంధనలు మేరకు తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. 397 మంది పీఓలు, 425 మంది ఎపిఓలు, అలాగే 789 ఓపిఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. శిక్షణా కార్యక్రమాలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని స్టాఫ్ మేనేజ్మెంట్ అధికారులను ఆయన ఆదేశించినట్టు వెల్లడించారు.

# మాదిగల అభివృద్ధికి అండగా నిలిచిన బిజెపికి ఎం ఆర్ పి ఎస్ సంపూర్ణ మద్దతు.

### ఖమ్మం బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు గెలుపు కోసం ఎమ్మార్పీస్ విస్తృత ప్రచారం.

### ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు సునీల్ మాదిగ



మధిర ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి):మధిర నియోజకవర్గంలో ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా నాయకులు ఇంటింటి ప్రచారాన్ని విస్తృతంగా చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులుమందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు భాజపాకు ఎమ్మార్పీఎస్ శ్రేణులు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. అందులో భాగంగానే ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల్లో ఎస్సీ వర్గీకరణకు కట్టుబడిన బిజెపికి ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రచారంలో భాగంగా మధిర ఎస్సీ కాలనీలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ వర్గీకరణ అండగా ఉన్న బిజెపి అభ్యర్థి గెలుపే మాదిగల గెలుపు భావించి ప్రతి మాదిగ బిడ్డ ఖమ్మం బిజెపి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద రావుకి మద్దతుగా నిలవాలని ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు రాజకీయ ప్రాధాన్యం లేకుండా రాజకీయ కుట్ర చేస్తుందని కనీసం మాదిగలకు ఒక సీటు కేటాయించకుండా మాదిగలకు ద్రోహం చేస్తుందని ద్రోహులకు బుద్ధి చెప్పి వర్గీకరణకు అండగా ఉంటూ వర్గీకరణ ప్రక్రియ ప్రారంభించిన బిజెపికే మా సంపూర్ణ మద్దతు ఉంటుందని అభ్యర్థి గెలుపు కోసం ప్రతి గ్రామం మండల స్థాయిలో విస్తృత పర్యటనలతో పాటు, విస్తృత ప్రచారాన్ని చేస్తూ ముందుకు వెళ్తామని ఆయన తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ కోట హనుమంతరావు మాదిగ రాయబారపు దాస్ మాదిగ కొమ్ము జాన్ రాజ్ మాదిగ ఏనోక మాదిగబలవంతపు నరసింహారావు మాదిగమంద అశోక్ మాదిగ మేకల వరయ్య మాదిగ కొండూరి రాజేష్ మాదిగరాజారత్నం మాదిగ చట్ల రాజేష్ మాదిగ

భద్రం మాదిగకార్యకర్తల అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచొద్దు

### ఎస్పీ కిరణ్ ఖరే



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి) ఫిర్యాదులను పెండింగ్లో ఉంచవద్దని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పోలిసు అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా ఎస్పీ కార్యాలయంలో వివిధ సమస్యలపై వచ్చిన 11 మంది ఫిర్యాదు దారుల నుంచి ఎస్పీ ఫిర్యాదులు స్వీకరించారు. సివిల్ వివాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని, ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా సీఐ, ఎస్ఐలు పరిశీలించి చట్టపరంగా పరిష్కరించాలన్నారు. బాధితులకు సత్వర న్యాయం చేయడానికే ప్రజా దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఏజెన్సీ ప్రజల దాహార్తిని తీరుస్తున్న చలివేంద్రాలు

### -సంతోషం వ్యక్తం చేస్తున్న ప్రజలు



కొత్తగూడ ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి ):మండేటి ఎండల్లో తిరిగి బేజారువుతున్నా ప్రజలకు దాహార్తిని తీరుస్తున్నాయి చలివేంద్రాలు.మండల కేంద్రం లోని బస్ స్టాప్ ఆవరణలో కొత్తగూడ పోలీసుల ఆధ్వర్యంలో చలి వేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీరుస్తు ఉపశమనం కల్గిస్తూన్నారు.దీంతో ఎండల నుంచి ఉపశమనం పొందడానికి చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడుతున్నాయి. ఆరోగ్యానికి ఉపయోగపడేలా మట్టి కుండల్లో నీరు సహాయపడుతున్నాయి. దీంతో పాటు చల్లటి నీటి వలన శరీరంలోని ఉష్ణోగ్రతను సమతాస్థితిలో ఉండే లా, వడ దెబ్బ నుంచి రక్షణ పొందేలా ఉపయోగపడుతున్నాయి. దీంతో మండల కేంద్రానికి వచ్చే ఇతర ప్రాంతాల ప్రజలు ప్రయాణికులు చలి వేంద్రం ఏర్పాటు చేయడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**చలి వేంద్రాల ఏర్పాటు అభినందనీయం**

(ఏఐకె ఎంఎస్ )జిల్లా నాయకులు భూర్కా వెంకటయ్య

రోజు రోజుకూ ఎండలు మండుతున్న తరుణంలో ప్రయాణికులకు, వాహనదారులకు చలివేంద్రాల చల్లటి నీటి ద్వా రా ఉపశమనం పొందుతున్నారు. పోలీసుల ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయం.

# స్వీప్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

### : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.

***ఉద్యోగులు యువతి యువకులు యువజన సంఘాలు క్రీడాకారులు స్వచ్ఛంద సంస్థలు ఇతర ఆసక్తి కలిగిన వారందరికీ ఆహ్వానం.***



ములుగు,,ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి): పార్లమెంట్ లోక్ సభ ఎన్నికల నేపథ్యం లో ఓటరు అవగాహన సదస్సు కార్యక్రమాలలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో తేది.30/04/2024 ( మంగళవారం) జిల్లా పరిషత్, ములుగు కార్యాలయంలో ఉదయం 9:00 గంటలకు రక్తదాన శిబిరం ప్రారంభించి, నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లాలోని ఉద్యోగులు, యువతీ యువకులు, యువజన సంఘాలు, క్రీడాకారులు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవోలు మరియు ఇతర ఆసక్తి కలిగిన వారందరూ స్వచ్ఛందంగా రక్తదాన శిబిరానికి హాజరై రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడడంలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డాకు స్వాగతం పలికిన గంటా రవికుమార్.




నర్సంపేట ,ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి): లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ కి మద్దుతుకై బిజెపి తెలంగాణ మానుకోట జన సభ కి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్ నడ్డా కి జాతీయ, రాష్ట్ర నాయకులతో కలిసి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ స్వాగతం పలికి జ్ఞాపిక నీ అందజేసినారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట కాంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పుల్లారావు, నియోజకవర్గ చేరికలు కమిటీ నాయకుడు డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

# టిఎంఆర్ ఎస్ జేసి సైదాబాద్ బాయ్స్ - 1 ఎఫ్ సెట్ (ఎంసెట్) కోచింగ్ సెంటర్లో విద్యార్థులకు ఘన సన్మానం



హైదరాబాద్, ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి):తెలంగాణ మైనారిటీ గురుకుల రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ సొసైటీకి చెందిన సైదాబాద్ గురుకుల జూనియర్ కాలేజ్ ఎఫ్ సెట్ ఎంసెట్ కోచింగ్ సెంటర్ లో అదే సొసైటీకి చెందినటువంటి వివిధ కళాశాలకు సంబంధించిన ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎస్. హేమంత్ పటాన్ చెరువు బాయ్స్ -1, నోమన్ రఫీ జూబ్లీహిల్స్ బాయ్స్ -1, ఎండి గౌసుద్దీన్ సిద్దిపేట్ బాయ్స్-1, ఎండి. మాసూమ్ బహుదూర్ పుర బాయ్స్ -1, జాహిద్ అత్తర్ బహుదూర్ పుర బాయ్స్- 1 లకు సంబంధించిన విద్యార్థులను హైదరాబాద్ ఆర్. ఎల్. సి ఎస్. విజయ్ కుమార్, ఎఫ్ సెట్ (ఎంసెట్) కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రేష్మ హుస్సేన్, లెక్చరర్ షేక్. ఇమామ్ సాహెబ్ సోమవారం ఘనంగా సన్మానించారు. అనంతరం హైదరాబాద్ జిల్లా ఆర్ఎల్ సి మాట్లాడుతూ ఇదే స్పూర్తితో భవిష్యత్తులో బాగా చదివి మంచి ర్యాంకులు సాధించి ఉన్నతమైనటువంటి స్థాయిలో ఉండాలని అన్నారు. విద్యార్థులను ఉద్దేశించి వారి బంగారు భవిష్యత్తుకు సంబంధించిన అనేక విషయాలను వివరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రేష్మ హుస్సేన్ మాట్లాడుతూ ఇదే పట్టుదలతో ఇదే కృషితో చదివి ఉన్నత రంగాల్లో ఉండాలని అన్నారు. ఇంజనీర్లుగా, డాక్టర్లుగా ఉన్నత ఉద్యోగాల్లో భవిష్యత్తులో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉష్ణోగ్రత అధికంగా ఉండడంతో ముందస్తు చర్యలు



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ ఉమ్మడి మండలంలో ఉష్ణోగ్రత అధికంగా ఉండడంతో అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ముందస్తు చర్యలు చేపట్టారు దానిలో భాగంగా సోమవారం, అంబటిపల్లి ఆసుపత్రిలో .పలిమెల మండలం ఎంపీడీవో శ్రీనివాస్ అడిషనల్ ప్రోగ్రాం ఆఫీసర్.అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి. డాక్టర్ పూనెం రామారావు,ఉపాధి హామీ కూలీల కోసం మెడికల్ కిట్లను ఫీల్డ్ అసిస్టెంట్లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వేసవికాలంలో అధిక ఉష్ణోగ్రతలు. నమోదవుతున్న దృష్ట్యా పలిమెల మండలంలోని అన్ని గ్రామపంచాయతీ ల లో జాతీయ ఉపాధి హామీ పథకం పనులకు వెళుతున్న. కూలీలకు పనులు జరిగే ప్రదేశంలో. ఏమైనా చిన్న చిన్న గాయాలు తగిలిన చోట. డ్రెస్సింగ్ చేయడం కోసం. అవసరమైనటువంటి. మెడికల్ కిట్లు మరియు మందులను. వడదెబ్బ తగలకుండా ఉండేందుకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను. అన్ని ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లకు. అందజేసినట్టు తెలిపారు ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ సమస్యలు తలెత్తకుండా. గ్రామంలో ఉన్నటువంటి ఆశ వర్కర్లు ప్రతిరోజు ఉపాధి హామీ కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందజేయాలని. పనులు జరుగుతున్న ప్రదేశంలో. కూలీలకు ఏమైనా గాయాలు తగిలిన. వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్లు. దగ్గర్లోని. ప్రభుత్వ వైద్యశాలకు. పంపించే విధంగా చూడాలని ఆదేశించారు. వేసవికాలంలో. ఉపాధి హామీ కూలీలు కానీ. అందరు ప్రజానీకం కానీ. వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో. డాక్టర్ విజయకుమార్. హెల్త్ సూపర్వైజర్ మాశుక్అలీ, ల్యాబ్ టెక్నీషియన్. సుధాకర్. ఫార్మసిస్ట్ లక్ష్మి. పాల్గొన్నారు.

# మాకు సౌకర్యాలు లేవు... ఎవరికి ఓటు వెయ్యం...

## డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ఆందోళన..



జగిత్యాల ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి) మాకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చారు కానీ ఉండటానికి కనీస వసతులు కల్పించలేదు సౌకర్యాలు లేని ఇండ్లలో ఎలా ఉండాలని అంటూ జగిత్యాల అర్బన్ కాలనీలోని నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు ఆందోళనకు దిగారు మాకు న్యాయం చేస్తారని గత ఎన్నికల్లో ఓటు వేసి గెలిపిస్తే ఎవరు ఏమి చేయలేదు కాబట్టి ఎంపీ ఎన్నికల్లో ఏ పార్టీకి ఓట్లు వేయమని తేల్చి చెప్పారు నాలుగువేల మంది డబుల్ ఇళ్లలో ఉంటున్నామని వారం రోజుల్లోగా ఎవరు మౌలిక సదుపాయాలు కల్పిస్తే వారికి ఎంపీ ఎన్నికల్లో ఓట్లు వేస్తామన్నారు
నీస అవసరాలైన విద్యుత్ మంచినీటి సౌకర్యం కూడా ఇవ్వరు కల్పించలేదని డ్రైనేజీలు ఎక్కడికక్కడే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు తమ సమస్యకు పరిష్కారం చూపకపోతే అవసరమైతే కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు కాళ్లు మొక్కుతున్న ఎవరూ తమను లెక్క చేయట్లేదని ఎవరు న్యాయం చేయకపోతే అవసరమైతే ఇండ్ల కోసం అడుక్కొని అయినా మా సౌకర్యాలు మేము కల్పించుకుంటామన్నారు

# సామాజిక రిజర్వేషన్లను నీరుగార్చింది భాజాపా ప్రభుత్వమే

## బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్



హైదరాబాద్ ఏప్రిల్ 29 ()బీ సామాజిక వివక్ష సాంఘిక అసమానతలు రూపుమాపడానికి భారత రాజ్యాంగం సామాజిక రిజర్వేషన్లు కల్పిస్తే, ఈ రిజర్వేషన్లు నీరు కార్చడానికి బిజెపి ప్రభుత్వం మాత్రం ఆర్థిక వెనుకబాటు ప్రతిపదికగా అగ్రకుల రిజర్వేషన్లు తీసుకొచ్చించిధని రాజ్యాంగంలోని రిజర్వేషన్ల మూల సిద్ధాంతాన్ని, రిజర్వేషన్ల లక్ష్యాన్ని నీరుగార్చిందే భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో ఎక్కడ కూడా ఆర్థిక వెనుకబాటు ప్రతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని పేర్కొనలేదని సమాజంలో సామాజిక సాంఘిక అసమానతలు రూపుమాపి సామాజిక సమానత్వం సాధించడానికి రిజర్వేషన్లు రాజ్యాంగం కల్పిస్తే రిజర్వేషన్ల యొక్క మూల సిద్ధాంతాన్ని మార్చి భవిష్యత్తులో సామాజిక రిజర్వేషన్లు ఎత్తివేయడానికి ఆర్థిక వెనుకబాటు పేరుతో అగ్రవర్ణాలకు రిజర్వేషన్లు తీసుకొచ్చి బీసీ ఎస్సీ ఎస్టీల నోట్లో మట్టి కొట్టింది ముమాటికి భారతీయ జనతా పార్టీ నేనని జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారుబీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని గత పది సంవత్సరాలుగా ప్రధాని నరేంద్ర మోడీ గారికి విజ్ఞప్తి చేసిన పెడచెవిన పెట్టిన కేంద్ర ప్రభుత్వం ఎ కమిషన్ సిఫార్సు లేకుండానే కులాల లెక్కలు లేకుండానే రాత్రికి రాత్రి 48 గంటల్లోగా ఆర్థిక వెనక బాటు అనే అసంబద్ధమైన కారణం చూపుతూ అగ్రవర్ణాలకు ఈడబ్ల్యూఎస్ పేరుతో 10 శాతం రిజర్వేషన్లు ఎలా కల్పించారని ఆయన ప్రశ్నించారు అగ్రవర్ణాలకు బీసీలు ఎప్పటికీ వ్యతిరేకం కాదని కానీ సామాజిక వెనుకబాటు కారణంగా రిజర్వేషన్లు కల్పించాల్సిన మూల సిద్ధాంతాన్ని విస్మరించి ఆర్థిక వెనుకబాటు ప్రతిపాదన ముందుకు తీసుకురావడం అంటే ప్రస్తుతం కొనసాగుతున్న సామాజిక రిజర్వేషన్లను పొమ్మనకుండా భాజాప ప్రభుత్వం పొగ పెడుతుందన్నారు ఈరోజు జరుగుతున్న ఎన్నికలలో ఒక పార్టీపై ఇంకొక పార్టీ పరస్పర విమర్శలు చేసుకున్న సందర్భంలో రిజర్వేషన్లు ఎత్తివేస్తారని ఒక పార్టీ రిజర్వేషన్లు ఎత్తివేయమని ఇంకొక పార్టీ చర్చ ఎందుకు జరుగుతుందని ఆయన ప్రశ్నించారు బిజెపి ధాని అనుబంధ సంఘాలు అనేకసార్లు రిజర్వేషన్లు సమీక్షించాలని, ఇంకొకరేమో రిజర్వేషన్ల వల్ల ప్రతిభ దెబ్బతింటుందని రిజర్వేషన్లపై తప్పుడు ప్రచారం గావించారని, సామాజిక రిజర్వేషన్లు ఎత్తివేయడంలో భాగంగానే భాగంగానే రిజర్వేషన్లపై విగ్రహం పన్నుతున్నారని ఆయన ఆరోపించారుదీనికి తోడు గతంలో మండల్ కమిషన్ ఉద్యమానికి వ్యతిరేకంగా కమండల్ ఉద్యమం తీసుకొచ్చింది ఎవరో బీసీ సమాజానికి స్పష్టంగా తెలుసని అయన అన్నారు నిజంగా బీసీలపై భారతీయ జనతా పార్టీకి చిత్తశుద్ధి ఉంటే రిజర్వేషన్లను రాజ్యాంగబద్ధంగా బీసీలకు కల్పించాలనుకుంటే కులగణన చేపట్టి బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని స్పష్టమైన హామీని ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వకుండా మహిళా బిల్లు సబ్ కోట బీసీలకు పెట్టకుండా కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ కల్పించకుండా అన్యాయం చేస్తూ మేము రిజర్వేషన్ రక్షిస్తాం అంటే బీసీలు ఎవరు నమ్మరని ఆయన అన్నారు బీసీల పట్ల భాజపాకు ఏమాత్రం చిత్తశుద్ధి అంటే దేశ స్థాయిలో సమగ్ర కులగలను చేపట్టి జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో బీసీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్ కల్పిస్తామని అప్పుడే భాజపాను బీసీలు నమ్ముతారని జాజుల తెలిపారు

# అంతిమ సంస్కారులకు ఐసిడిఎస్ 20వేల రూపాయలు అందజేత....



కోరుట్ల ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో అంగన్వాడి టీచర్గా విధులు నిర్వహిస్తున్న చిన్న కళ్యాణి గత కొద్ది రోజులు గా అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఆస్పత్రిలో చేరి వైద్యం పొందుతున్నారు ఆదివారం రాత్రి మరణించడంతో సోమవారం సిడిపిఒ సందర్శించి అంతిమ సంస్కారాలకు ఐసిడిఎస్ నుండి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ప్రేమలత అంగన్వాడీ యూనియన్ అధ్యక్షురాలు సాయిశ్వరి ప్రాజెక్టు సూపర్వైజర్స్ తదితరులు పాల్గొన్నారు

# అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి 3 వేల ఆర్థిక సహాయం.



ఖానాపురం ,ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి): మండలంలోని కొత్తూరు గ్రామంలోని ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన అల్లాడి లక్ష్మి కుటుంబాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి మృతురాలి కుటుంబానికి 3వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేసినట్లు గ్రామ పార్టీ అధ్యక్షుడు జాటోత్ నరసింహనాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యుడు అజ్మీర రాజునాయక్, మాజీ గ్రామ అధ్యక్షుడు ఆరే సంపత్ కుమార్, మండల సహాయకార్యదర్శి జంగిలి రాజ్ కుమార్, నాయకులు బాలుగు లక్ష్మణ్, కోరే రాములు, వల్లే రవి, గడ్డం మల్లేష్, జాటోత్ బాలునాయక్, యమ్మ కుమార్ స్వామి, జాటోత్ రాజు, జాటోత్ తిరుపతి, పట్టపురపు రంజిత్, భాషపాక రాజు, దొంతరపోయిన రవి, అమృత చిన్న కుమారస్వామి, బుదుమే కుమారస్వామి, కడారి నర్సయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాల సర్వతోముఖ వికాసమే బాల సంస్కార్ లక్ష్యం

## శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు కటంగూరి ఎస్ ఎన్ రెడ్డి





హన్మకొండ ఏప్రిల్ 29 : శ్రీ రామకృష్ణ సేవాసమితి, హనుమకొండ ఆధ్వర్యంలో బాల సంస్కార్ -2024 వేసవి శిక్షణ శిబిరం ఈరోజు ప్రారంభించబడింది. శ్రీ రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు కటంగూరి సత్యనారాయణ రెడ్డి గారు జ్యోతిప్రజ్వలనజేసి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. పిల్లలను అత్యుత్తమ భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా నేటినుండి మే నెల 7 వ తేది వరకు ఈ వేసవి సెలవులలో ఈ శిక్షణ శిభిరాన్ని హైదరాబాదు రామకృష్ణ మఠం వారి మార్గదర్శనంలో ప్రతి వేసవిలో ఏర్పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ శిబిర నిర్వాహక వర్గ సమన్వయకర్త డాక్టర్ రామకృష్ణ మహోదయ, గోరంట్ల స్వరూప, రాధిక, అంజనీ దేవి బాల సంస్కార్ కార్యక్రమం గురించి తెలుపుతూ పిల్లలకు యోగ, శ్లోకాలు, కర్ర సాము, ఆటలు, సంస్కృత పరిచయము, చక్కటి చేతి వ్రాత మరియు క్షేత్ర పర్యటనలు వంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటిరోజు శిక్షణలో భాగంగా ప్రముఖ నేత్ర వైద్యులు శ్రీమతి సుష్మిత బాల సంస్కార్ శిభిరంలో పాల్గొని, పిల్లలకు వచ్చే కంటి జబ్బులు, పాటించాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేయడం ప్రశంసనీయం. ఈ కార్యక్రమంలో సుమారు 130 మంది విద్యార్థులు పాల్గొన్నారు. శ్రీ రామకృష్ణ సేవా సమితి బాధ్యులు జినుగు విష్ణువర్ధన్ రెడ్డి, కె వి రావు, మూల తిరుపతి రెడ్డి, రిటైర్డ్ ప్రొఫెసర్ రామన్న, విష్ణు తదితర వాలంటీర్స్ పాల్గొన్నారు.

# నేతన్నల ఆత్మహత్యలపై రాజకీయాలా ?



హైదరాబాద్ ఏప్రిల్ 29 : 45 రోజుల వ్యవధిలో ఐదుగురు నేతన్నలు బలవన్మరణాల పాలవ్వడం తీవ్ర విచారకరమని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ ఆవేదన వ్యక్తం చేసారు..గత నెల రోజులుగా సిరిసిల్లలో వరుసగా కొనసాగుతున్న నేతన్నల బలవన్మరణాలపై (ఐదుగురు చేనేత కార్మికులు )ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించకపోవడం తీవ్ర విచారకరమని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. ఆత్మహత్యలకు కారణమవుతున్న బకాయి నిధుల చెల్లింపులు, సరైన సమయంలో ఆర్డర్లు లేకపోవడం వలన నేత కార్మిక , వస్త్ర ఉత్పత్తి వ్యవస్థ తీవ్ర ఆందోళనలో ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రభుత్వానికి గుర్తుచేశారు. నేతపరిశ్రమలో ఆర్థిక అవకతవకలను ప్రభుత్వం సిట్టింగ్ జడ్జితో జ్యూడిషల్ ఎంక్వైరీ చేయించాలని దాసు సురేశ్ ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వం ఇటీవలే 50 కోట్ల రూపాయలు బకాయిలను విడుదల చేసినా నిధులు కార్మిక కుటుంబాలకు చేరకుండా వ్యాపారులు,దళారుల మధ్యనే కేంద్రీకృతమై నేతన్న కష్టాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయనీ , పనిలేక ఆర్థిక ఇబ్బందులతో నేతన్నలు గతిలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు.. సిరిసిల్ల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి ఎక్స్పర్ట్ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. ఆత్మహత్యలను నివారించడానికి సిరిసిల్ల నేతన్నల కుటుంబాలకు హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు చేయాలని కోరారు.. చనిపోయిన 5 గురు నేతన్నల కుటుంబాలకు ప్రభుత్వం పది లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా, వెంటనే అందించాలని డిమాండ్ చేశారు.. మిగులు బకాయిల చెల్లింపు సమీకృత ప్రొక్యూర్మెంట్ విధానం ద్వారా సంవత్సరం నిండా పని కల్పించే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు.గత ప్రభుత్వ హయాంలో చనిపోయిన 400 మంది చేనేత కార్మికుల పక్షాన తాము అనేక పోరాటాలు నిర్వహించి నేతన్నల కుటుంబాలకు ఐదు లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ఇప్పించిన విషయాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుర్తెరగాలన్నారు.. కొనసాగుతున్న నేతన్నల ఆత్మహత్యలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలనీ, నివారణ మార్గాలను వెంటనే అన్వేషించాలని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసురేష్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బాధిత కుటుంబాలకు నిత్యావసరాలను అందజేయడంతో బాటు సమస్య పరిష్కార దిశగా మంగళవారం సిరిసిల్లలో క్షేత్ర స్థాయి పర్యటనను నిర్వహించి ఆత్మహత్య బాధిత కుటుంబాలను పరామర్శించనున్నామని దాసు సురేశ్ తెలిపారు..

# పుష్పాల సాహితిని అభినందించిన ఆర్డీవో...



కోరుట్ల ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి) ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షా ఫలితాల్లో మెట్ పల్లి డివిజన్ లో అత్యధిక మార్కులు సాధించిన పుష్పాల సాహితిని ఆర్డీవో ఎన్ శ్రీనివాస్ అభినందించారు సోమవారం ఆర్డీవో ఛాంబర్లో మెట్ పల్లి మండలం వేంపేట్ గ్రామ మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన పుష్పాల అంజయ్య లావణ్య ల కూతురు సాహితి ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షల్లో 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించిన సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్ అభినందించి సన్మానించారు
అనంతరం తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా మెట్ పల్లి డివిజన్ కార్యవర్గాలు సాహితిని తమ అసోసియేషన్ తరపున మెమెంటో అందజేసి సన్మానించారు ఈకార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు పిసి హన్మంత్ రెడ్డి మెట్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఒజ్జల బుచ్చిరెడ్డి కార్యదర్శి సౌదాల కమలాకర్ రిటైర్డ్ తహశీల్దార్ చిలుక గంగారాం ఉపాధ్యాయ నేత పి ఆత్మారామ్ సంజీవ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# మైనారిటీలకు అండగా నిలుస్తా: రఘురాం రెడ్డి



సత్తుపల్లి ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి):మైనారిటీ వర్గాలకు అండగా నిలుస్తామని, అధైర్యపడొద్దని కాంగ్రెస్ లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవార%శీ% ఆయన సత్తుపల్లి లో జరిగిన క్రిస్టియన్ మైనారిటీ అవగాహన సదస్సుకు హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి తో కలిసి మాట్లాడుతూ.. బీజే పీ మత విద్వేషాలు రెచ్చగొడుతూ కుల రాజకీయాలు చేయడం బాధాకరమని అన్నారు. అనంతరం ..భారీ విజయం సాధిస్తారని పాస్టర్లు రఘురాం రెడ్డిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమ%శీ%లో విద్య, మౌలిక సదుపాయాల కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, మట్టా దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఓ వ్యక్తికి నాలుగు రోజుల జైలు శిక్ష....

జగిత్యాల ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి) జగిత్యాల మండలం ఇస్రాజ్ పల్లి గ్రామానికి చెందిన తుమ్మ మధుకర్ 38 సంవత్సరాలు మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనం నడపడంతో ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ రామచంద్రం కేసు నమోదు చేసి సంబంధిత కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి ఆ వ్యక్తికి నాలుగు రోజుల జైలు శిక్ష విధించడం జరిగింది ఇలా మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు మీ జాగ్రత్త చర్యల వలన మీరే కాకుండా అవతలి వారి ప్రాణాలు పోవడానికి కూడా బాధ్యులవుతున్నారు కావున మద్యం సేవించే వాహనాలు నడపకండి ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని సబ్ ఇన్స్పెక్టర్ రామచంద్రం సూచించారు

# త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజెపిలోకి... జీవన్ రెడ్డి 45 సంవత్సరాలుగా ఎన్నికల్లో పోటీ చేస్తూనే ఉన్నారు....

**కాంగ్రెస్ పార్టీ హిందువులను నాశనం చేస్తుంది....**
**పి ఎఫ్ ఐ కి అడ్డాగా జగిత్యాల జిల్లా...**
**కార్నర్ మీటింగ్లో ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన ఎంపీ అరవింద్**



జగిత్యాల ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలోనే బిజెపిలో చేరతారని ఎంపీ ధర్మపురి అరవింద్ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు సోమవారం జగిత్యాల జిల్లాలో జరిగిన కార్నర్ మీటింగ్లలో ఎంపీ అరవింద్ ఇలాంటి ఆసక్తికరమైన వాక్యాలు చేశారు నిజామాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి 15వసారి ఎన్నికల్లో నిలబడుతున్నారని 45 సంవత్సరాల నుంచి ఎన్నికల్లో కొట్లాడుతూనే ఉన్నారని రైతుల సమస్యలపై ఏనాడు పోరాడలేదని మండిపడ్డారు రైతులు 40 సంవత్సరాలుగా పసుపు బోర్డు గురించి కొట్లాడుతుంటే తన హయాంలో పసుపు బోర్డు తీసుకొచ్చామన్నారు జీవన్ రెడ్డి ఆడపిల్లల పెళ్లయితే తులం బంగారం ఇస్తానంటూ కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలు అమలుపరచలేదని కాంగ్రెస్ పార్టీ లాగా నరేంద్ర మోడీ అబద్ధాలు చెప్పి రాజకీయం చేయడం లేదన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా త్వరలోనే బిజెపిలో చేరతారని చెప్పడం హాట్ టాపిక్ గా మారింది అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ బిజెపి ఒకటై కవితను జైల్లో పెట్టలేదని మాట్లాడిన వారు ఇప్పుడు కవితను జైల్లో పెట్టారు కదా మరి ఏమంటారు అని ప్రశ్నించారు కానీ కవితకు సీబీఐ ఈడీలు జైల్లో పెట్టారన్నారు జగిత్యాల గడ్డ పీఎఫ్ఐ కి అడ్డాగా మారిందని సిఏఏ ఎన్ఆర్సి లను జీవన్ రెడ్డి వ్యతిరేకిస్తూ బంగ్లాదేశ్ ఆఫ్ఘనిస్తాన్ నుండి వచ్చిన హిందువులను ఇండియాలోకి రానివ్వ వద్దని ముస్లింలను రానివ్వాలని అంటున్నాడని మండిపడ్డారు హిందువులు ఒక పెళ్లి చేసుకుంటారు కానీ ముస్లింలు మూడు నాలుగు పెళ్లిళ్లు చేసుకుంటారని ఆయన అన్నారు సిఏఏ ఎన్ఆర్సి ల వల్ల ముస్లిం మహిళలకు చాలా లాభం అవుతుందని ఎందుకంటే ముస్లింలు కూడా ఒకే పెళ్లి చేసుకోవచ్చే మూడు నాలుగు పెళ్లిళు చేసుకోరాదని చెప్పారు కాంగ్రెస్ వాళ్లకి ఎన్నికల అప్పుడు మాత్రమే హిందువులు గుర్తుకొస్తారని ఎన్నికలు ముగిశాక ముస్లింలు గుర్తుకు వస్తారని మే 13 వరకు జీవన్ రెడ్డి హిందువుల పాట పాడుతారన్నారు కాంగ్రెస్ పార్టీ రైతులకు 500 రూపాయల బోనస్ ఇవ్వని వాళ్లు తులం బంగారం ఎలా ఇస్తారంటూ మండిపడ్డారు దేశం శాంతిభద్రతలతో ఉండాలంటే మోడీనీ మూడోసారి ప్రధానిగా చేయాలని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి కమల పువ్వు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి జగిత్యాల జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ బోగాస్ శ్రావణి ఇండియన్ పీపుల్స్ పోరం యూఏఈ అధ్యక్షులు జితేందర్ వైద్య రాయికల్ మండల అధ్యక్షులు అన్నవేని వేణు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పడాల తిరుపతి రైతు నాయకులు పన్నాల తిరుపతి రెడ్డి రాయికల్ పట్టణ అధ్యక్షులు కల్లెడ ధర్మపురి ఎంపీటీసీ ఆకుల మహేష్ రాజనాల మధు పేస్ ఛైర్మన్ ముత్యం రెడ్డి మహిపాల్ రెడ్డి జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి తొగిట లక్ష్మీనారాయణ మంగళారపు లక్ష్మీనారాయణ జిల్లా వివిధ శాఖల పదాధికారులు మండల పదాధికారులు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సీఎం ప్రచార సభాస్థలిని పరిశీలించిన ప్రభుత్వ విప్ అడ్లూరి



ధర్మపురి ఏప్రిల్ 29(వుదయం విలేకరి):మే 3న ఎండపెల్లి మండలం రాజారాం పల్లె గ్రామంలో జరిగ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచార సభకు సంబంధించిన సభ స్థలాన్ని, మీటింగ్ ఏర్పాట్లను అధికారులు, పోలీస్ శాఖ,మండల నాయకుల తో కలిసి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ సోమవారం పరిశీలించా రు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్,సీఐ రాం నరసింహా రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర మహొత్సవం లో పాల్గొన్న

**ప్రభుత్వ విప్ అడ్లూరి. లక్ష్మణ్**



ధర్మపురి ఏప్రిల్ 29(వుదయం విలేకరి):మండలంలోని జైన గ్రామంలో సోమవారం నిర్వహిస్తున్న శ్రీ రామలింగేశ్వర మార్కండేయ స్వామి వారి జాతర మహొత్సవం లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలోని పోలింగ్ బూత్ మౌలిక వసతుల సందర్శన

**-అదనపు ఎన్నికల అధికారి టి.ఎస్ దివాకర**



ధర్మపురి ఏప్రిల్ 29(వుదయం విలేకరి):సాధారణ ఎన్నికలు 2024-022- ధర్మపురి (యస్ సి) అసెంబ్లీ సెగ్మెంట్ - 02-పెద్దపల్లి (యస్ సి) పార్లిమెంట్ నియోజకవర్గం నకి సంబంధించిన గౌరవ జనరల్ అబ్జర్వర్ రవీష్ గుప్తా 022- ధర్మపురి (యస్ సి) అసెంబ్లీ సెగ్మెంట్ - 02-పెద్దపల్లి (యస్ సి) పార్లిమెంట్ నియోజకవర్గం లోని పోలింగ్ బుత్ లని సందర్శించి మౌలిక వసతుల గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమము లో తహశీల్దార్ కృష్ణ చైతన్య, బుత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

## పార్లమెంటరీ ఎన్నికల్లో భాగంగా పరకాలలో పలు వార్డుల కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన చల్లా



పరకాల ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి ): వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పరకాల నియోజకవర్గం పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 5,6,7,8,17,18,19,20 వార్డులలోని బిఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశాలు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నిర్వహించారు. ఈ సమావేశాల్లో మాజీ ఎమ్మెల్యేతో పాటు బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ హాజరుకావడం జరిగింది. బిఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్ గెలుపుకు ప్రతి ఒక్క బిఆర్ఎస్ కార్యకర్త కృషిచేయాలని చల్లా ధర్మారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# పెద్దపెల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం.వంశీని భారీ మెజారిటీతో గెలిపించండి

**-మార్నింగ్ వాక్ లో సమీకృత మార్కెట్ సందర్శన**
**-ప్రభుత్వ విప్ అడ్లూరి. లక్ష్మణ్**

ధర్మపురి ఏప్రిల్ 29(వుదయం విలేకరి):మండల పార్టీ నాయకులసి కలిసి మార్నింగ్ వాక్ లో ప్రభుత్వ విప్ అడ్లూరి. లక్ష్మణ్ సోమవారం పాల్గొన్నారు. సమీకృత మార్కెట్ ని సందర్శించి కూరగాయలు అమ్మే వ్యాపారస్తు లతో మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని,ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి గడ్డం.వంశీ ని గెలిపించాలని కోరారు. అనంతరం స్థానిక జూనియర్ కాలేజి గ్రౌండ్ లో క్రీడాకారులతో కలిసి వాలి బాల్ ఆడారు. అనంతరం జైనా శ్రీ రామలింగేశ్వర స్వామి, మార్కండేయ స్వామి వారి జాతర మహొత్సవం లో పాల్గొని స్వామివారి ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్,వేముల రాజేష్,సింహరాజు ప్రసాద్, సుముఖ్,సీఐ రాం నరసింహా రెడ్డి,పోలీస్ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బలరామ్ నాయక్ అన్న ను అత్యధిక మెజారిటీ తో గేలిపించాలి...

**హస్తం మన నేస్తం హస్తం తోనే మార్పు సాధ్యం.**
**మండల ఇంచార్జి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న**





మంగపేట, ,ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి): సోమవారంరోజు మంగపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పార్లమెంట్ ఎన్నికల ముఖ్య కార్యకర్తల సమావేశనికి ముఖ్య అతిథులుగా మాండల ఇన్చార్జులు ఇర్సవడ్ల వెంకన్న, పూజారి సురేందర్ బాబు గార్లు రావడం జరిగింది ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న మాట్లాడుతూ ....కాంగ్రెస్ పార్టీ అంటేనే త్యాగాల పార్టీ, భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ, భారతావని సంకెళ్లు తెంచి భరతమాత నుదిట సింధూరం దిద్దిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ, అటువంటి కాంగ్రెస్ పార్టీని కొందరు నాయకులు విమర్శించడం సిగ్గు చేటు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఆర్థిక సంస్కరణలు, పంచవర్ష ప్రణాళికలు, ప్రాజెక్టులు, రాజాభరణాల తొలగింపు, బ్యాంకింగ్ వ్యవస్థ, భూ సంస్కరణల చట్టం, పేదలకు భూములు పంపిణీ, వ్యవసాయాభివృద్ధి, భారీ, మధ్య తరహా పరిశ్రమలను నెలకొల్పడం, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ ఆరోగ్య శ్రీ, రైతులకు ఉచిత విద్యుత్, లక్ష రూపాయల పంట రుణమాఫీ, ఆహార భద్రత చట్టం, అటవీ హక్కుల చట్టం, ఇందిరా క్రాంతి పథం, డ్వాక్రా రుణాలు, పేద ప్రజల అభివృద్ధి కొరకు ఎన్నో అత్యుత్తమ పథకాలు రూపొందించిన అత్యుత్తమ పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఇప్పుడు కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నిత్యావసర సరుకుల ధరలు పెంచి, ఇంధనం ధర పెంచి, జి.ఎస్టీ ద్వారా పేదల నడ్డి విరుస్తూ, ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్ వ్యక్తుల చేతిలో దేశం యొక్క భవితవ్యాన్ని తాకట్టు పెట్టారని అన్నారు. మతం పేరుతో విద్వేషాలను రెచ్చగొడుతూ, కావాలని మతం పేరిట మారణహోమం చేస్తూ భారత దేశ భవిష్యత్తును నాశనం చేస్తున్నారని అన్నారు. ప్రతి ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తా అని గద్దెనెక్కిన బీజేపీ పార్టీ, మోడీ ప్రధాని అయి పదేండ్లు కావోస్తున్నా ఇంతవరకు ప్రతి ఏటా ఉద్యోగ నోటిఫికేషన్లు సరిగ్గా ఇవ్వకుండా దేశం యొక్క భవిష్యత్తును నాశనం చేస్తున్నాడని అన్నారు. తాతల దగ్గరి నుండి ధనిక కుటుంబం అయిన రాహుల్ గాంధీ కుటుంబం ప్రజా సేవా కొరకు వారి డబ్బును పెట్టారు తప్ప, ఇప్పటివరకు సొంత ఇల్లు కూడా లేని వ్యక్తి రాహుల్ గాంధీ అని అన్నారు. దేశానికి ప్రధాన మంత్రి రాహుల్ గాంధీ కావాలంటే మనమందరం కలిసి బలరాంనాయక్ ని గెలిపించడమే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం నిర్వహించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ యొక్క పథకాలు, ఇదివరకు కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను ప్రతి ఒక్క ఓటరుకు వివరిస్తూ బలరాంనాయక్ గెలుపుకు కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని కోరారు. గత 34 యేండ్ల నుండి గాంధీ కుటుంబం నుండి ప్రధాని అయ్యే అవకాశం ఉన్న కూడా తృణపాయంగా వదిలిన కుటుంబం రాహుల్ కుటుంబం అని అన్నారు.

మహబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ మంచి వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి అని, ఇదివరకు కాంగ్రెస్ హయాంలో కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు ములుగు నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధిలోకి తీసుకొచ్చాడు అని, ఎన్నో జాతీయ రహదారులు, వంతెనలు, స్కూళ్లు తీసుకువచ్చిన ఘనత బలరాంనాయక్ ది అని అన్నారు. సీతక్క మంత్రిగా గెలిచిన మూడు నెలల్లో నియోజకవర్గంలోని ప్రతి మండలానికి 3 కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి రోడ్లు వేయించారు అని, ఇంకా జిల్లాకు ఎన్నో కోట్లతో అభివృద్ధికి విధులు తీసుకొస్తున్నారని, ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున, ఎలక్షన్ కోడ్ ముగియగానే వెంటనే ఆ పనులు ప్రారంభించి ములుగు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోని అంతర్గత రోడ్లను ప్రతి రోడ్డును సీసీ రోడ్డు చేసి నిజమైన అభివృద్ధి చేస్తారని అన్నారు. అందుకే కాంగ్రెస్ నాయకులు అంతా ఏకమై బలరాంనాయక్ గెలుపు కోసం కృషి చేయాలని, అతన్ని భారీ మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా ప్రతి ఒక్క నాయకుడు పని చేయాలని కోరుతున్న అని, ఎంపీగా అతను గెలవడం వలన, గిరిజన ప్రాంతాలకు కేంద్రం నుండి నిధులు ఎక్కువగా వస్తాయని, సీతక్క చెయ్యికి అతని చెయ్యి కూడా తోడైతే ములుగు నియోజకవర్గం అత్యంత తొందరగా అభివృద్ధి జరుగుతుందని కావున యువ నాయకులు అందరూ సీతక్క ని ఎలా అయితే భారీ మెజారిటీతో గెలిపించడానికి ఎలా కృషి చేశారో, అలాగే బలరాంనాయక్ ని గెలిపించడానికి అలాగే కృషి చేయాలని కోరారు......మండల అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వల్లిపల్లి శివయ్య,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ %d% మాజీ జడ్పీటీసీ ఆక రాధాకృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సెక్రటరీ లు పూజారి సమ్మయ్య, మసిరెడ్డి వెంకట్ రెడ్డి,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రి నాగేంద్రబాబు, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి తుమ్మూరి రాంరెడ్డి, మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ గంగెర్ల రాజారత్నం,మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు,కొంకతి సంబశివారావ్,మండల ఉపాధ్యక్షులు గాదె శ్రవణ్, మండల ప్రధాన కార్యదర్శి కారుపోతుల నర్సయ్య, యస్సి సెల్ మండల అధ్యక్షులు పళ్ళికొండ యాదగిరి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హైదయ్ తుళ్ళ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, మరియు జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# మతోన్మాద ప్రజా వ్యతిరేక పార్టీలను ఓడించాలి

**వామపక్ష సామాజిక ఐక్యతను నెలకొల్పాలి**
**ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**



చెన్నరావుపెట.,ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి): ప్రజలను మభ్యపెట్టి ప్రజల మధ్య చిచ్చుపెట్టే మతోన్మాద ప్రజా వ్యతిరేక పాలకులను ఓడించాలని ఈ క్రమంలో వామపక్ష సామాజిక ఐక్యతను బలవపేతం చేస్తూ ప్రజా ఉద్యమాలను నిర్మాణం చేయాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. ఈరోజు భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) చెన్నారావుపేట మండల ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ మహమ్మద్ గోర్మియా అధ్యక్షతన పాపయ్య పేట గ్రామంలో జరిగింది.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ పెరిగిపోతున్న ప్రజా సమస్యలతో పాటు భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని ఇందుకు మతోన్మాద బిజెపి మోడీ పాలనే కారణమని పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి తగిన శాస్తి జరగకపోతే దేశ ప్రజలకు ప్రజాస్వామ్యానికి తీరని హాని కలుగుతుందని ప్రధానంగా మత సామరస్యం దెబ్బతిని మత కల్లోలాలు చెలరేగి నియంతృత్వం విలయ తాండవం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వామపక్ష సామాజిక శక్తులు అప్రమత్తమై దేశ ప్రజలను ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సిన గురుతర బాధ్యత నెలకొన్నదని ఈ క్రమంలో ఎంసిపిఐ(యు) ఒక నికరమైన రాజకీయ విధానంతో ముందుకు సాగుతున్నదని వరంగల్ నల్గొండ చేవెళ్ల పార్లమెంట్ స్థానాలకు పోటీ చేస్తూ బిఎల్ఎఫ్ భాగస్వామ్య పక్షాలు పోటీ చేస్తున్న స్థానాలకు మద్దతునిస్తూ మిగతా చోట్ల మతోన్మాద ప్రజా వ్యతిరేక పార్టీలను ఓడించే విధంగా నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ క్రమంలో పార్టీ కార్యకర్తలు ఎక్కడికి అక్కడ నిర్మాణయుతంగా ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో యూపీఎన్ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కన్నం వెంకన్న డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ మండల కార్యదర్శి జన్ను రమేష్ మండల కమిటీ సభ్యులు మొర్రిశ్రీను రాజిరెడ్డి హచ్చా వెంకట్ రెడ్డి శోభ చంద్రు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# మే 1న జరిగే ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయండి...

**ప్రజలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన మాజీ ఎంపీ మధు యాష్కి గౌడ్**
**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

కోరుట్ల ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడ కృష్ణారావుతో కలిసి నిజామాబాద్ మాజీ పార్లమెంటు సభ్యులు మధుయాష్కి గౌడ్ పత్రికా సమావేశం నిర్వహించారు ఈసమావేశంలో వారు మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జీవన్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు గత పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీ కవితకు ఏ విధంగా బుద్ధి చెప్పారో అదే విధంగా ఎంపీ అరవింద్ అహంకారానికి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో నిజామాబాద్ ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు మే 1వ తేదీన కోరుట్ల పట్టణ పెద్ద గుండు ప్రాంతం వెటర్నరీ కళాశాల ఎదురుగా గల మైదానంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలెటి మహిపాల్ రెడ్డి మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిలి వెంకటి కొమిరెడ్డి లింగారెడ్డి రాజేశ్వర్గౌడ్ ఆకుల లింగారెడ్డి ఆనంద్ గౌడ్ మర్రి సహదేవ్ యామ రాజయ్య రాజేష్ షేక్ మహమ్మద్ బీసీ సెల్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ ఏఆర్ అక్బర్ పోతుగంటి శంకర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు తదితరులు పాల్గొన్నారు



# బలరాం నాయక్ ని భారీ మెజార్టీతో గెలిపించాలి

- కోరం కనకయ్య



బయ్యారం (వుదయం ప్రతినిధి)ఏప్రిల్ 29: బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం జరిగింది,ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఇల్లందు నియోజకవర్గం శాసనసభ్యులు కోరం కనకయ్య అధ్యక్షతన జరిగింది,ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం మే 4 వ తేదీన బయ్యారంలో గాంధీ సెంటర్ క్రీడామైదాణంలో సాయంత్రం 5-00 గంటలకు జరుగు బహిరంగ సభను ఉద్దేశించి నాయకుల నుండి అభిప్రాయం తీసుకొవడం జరిగింది,మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బలరామ్ నాయక్ ని భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరం కనకయ్య గారు అన్నారు,ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు,పార్టీ అనుబంధ నాయకులు,,మాజీ సర్పంచులు,మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# 13ఏళ్ళ బాలిక అనుమానస్పద మృతి

- ఎస్పీ ఆఫీస్ లో ఫిర్యాదు చేసిన బాలిక తండ్రి నక్క పరుష



(గద్వాల ఏప్రిల్ 29 వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో 13 ఏళ్ళ బాలిక అనుమానస్పద మృతి ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన ఈనెల 22న అనుమానాస్పదంగా మృతి చెందిన బాలిక ఇందు 13 అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసిన మల్దకల్ పోలీసులు సోమవారం రోజు జిల్లా ఎస్పీ ఆఫీస్ లో ఫిర్యాదు చేసిన బాలిక తండ్రి నక్క పరుష రాముడు,కుటుంబ సభ్యులు మాట్లాడుతూ నా బిడ్డ ఇందు మరణంపై అనుమానం ఉందని అనుమానితుల పేర్లు రాసి జిల్లా ఎస్పీ రితిరాజ్ కు ఫిర్యాదు చేసిన తండ్రి పరుష రాముడు కేసు నమోదు చేశాం పోస్టుమార్టం రిపోర్టు వచ్చాక పూర్తి విచారణ చేస్తామన్న మల్దకల్ ఎస్సై సురేష్ గౌడ్

# ఆర్ట్స్ కళాశాల 2023 -24 వార్షిక నివేదిక విడుదల!



హనుమకొండ, ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి): హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల 2023-24 విద్యా సంవత్సరానికి గాను పత్రికలు, మీడియా రంగాలలో వచ్చిన వార్తలను, కథనాల తో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పౌర సంబంధాల విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన వార్షిక నివేదికను సోమవారం కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ తాటికొండ రమేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ రమేష్ మాట్లాడుతూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో గత 20 సంవత్సరాలుగా నిరంతరంగా ప్రతి విద్యా సంవత్సరం వార్షిక నివేదిక విడుదల చేయడం జరుగుతుందని, ఈ డాక్యుమెంటేషన్ భవిష్యత్తుకు దోహదపడుతుందని, ముఖ్యంగా నేషనల్ అసెస్మెంట్ అక్రిడేషన్ కళాశాల సందర్శించినప్పుడు ఇటువంటి వార్షిక నివేదికలు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్. సుంకరి జ్యోతి మాట్లాడుతూ కళాశాల పబ్లిక్ రిలేషన్( పి ఆర్ ఓ) విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన ప్రెస్ , మీడియా రంగాలలో వచ్చిన కళాశాల వార్తల సంపుటి విద్యార్థులకు అధ్యాపకులకు కళాశాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి మాట్లాడుతూ వర్తమాన సమాజానికి డాక్యుమెంటేషన్ ఎంతగానో ఉపయోగపడుతుందని, నేటి ఆధునిక యుగంలో డిజిటలైజేషన్ విధానం అమలులోనికి వచ్చినప్పటికీ డాక్యుమెంటేషన్ చరిత్ర రచనకు ఉపయోగపడుతుందన్నారు. ఈ డాక్యుమెంటేషన్ లో కళాశాలలో జరిగే బోధన, పరిశోధన, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఎన్సిసి ,ఎన్ఎస్ఎస్ ఇతర ఇతర సేవా కార్యక్రమాలను ఎప్పటికప్పుడు పత్రికలలో మీడియా రంగాలలో వచ్చిన కథనాలను ఒక నివేదిక తయారు చేసి ప్రతి సంవత్సరం విడుదల చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ పుల్ల రమేష్, సహాయక రిజిస్టర్ సరళ దేవి, నరసయ్య, డాక్టర్. అంజన్ రావు, డాక్టర్ శ్రీధర్ కుమార్, డాక్టర్ శ్రీలత, డాక్టర్ మాధవి, డాక్టర్ మంద శ్రీనివాస్, డాక్టర్ గిరి ప్రసాద్, డాక్టర్ హరి కుమార్, డాక్టర్ ఫరహా ఫాతిమా, డాక్టర్ నహీదా, డాక్టర్ శేషు, రెహమాన్, డాక్టర్ నాగయ్య, డాక్టర్ కనకయ్య డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ భాస్కర్, డాక్టర్ సుచరిత, డాక్టర్ రాంబాబు, డాక్టర్ జోష్న, డాక్టర్ సతీష్, డాక్టర్ కరుణాకర్, డాక్టర్ రమేష్ రెడ్డి, విద్యార్థులు బోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి...

- ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్





కోరుట్ల ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి) కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ని గెలిపించాలని కోరుతూ కథలాపూర్ మండలం కలిగోట తుర్తి గ్రామాలలో ప్రచారం నిర్వహించిన ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీనివాస్ ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ బిజెపిలో ప్రజలకు చేసిందేమీ లేదని కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయడమే కాకుండా ఆగస్టు 15లోగా రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం హర్షనీయమన్నారు కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే మాటకు కట్టుబడి ఉంటుందని కావున కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వెలిచాల రాజేందర్రావుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు గత ఎమ్మెల్యే చిన్నమనేని రమేష్ బాబు ప్రజలకు అందుబాటులో ఉండకపోవడం వల్లనే నియోజకవర్గ వెనుకబడిపోయిందని ఇప్పుడు అలా జరగకుండా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని తెలిపారు పార్లమెంటు అభ్యర్థిగా వెలిచేలా రాజేందర్ రావు గెలిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుంది కాబట్టి ఆయన చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితీ నాగరాజు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు తొట్ల అంజయ్య బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అజీమ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు చెదలు సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగాధర్ పులి హరి ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు మహిళలు యువకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మారిన క్రెడిట్ కార్డ్ నిబంధనలు.. మే 1 నుంచి అమలు

మే 1 నుంచి క్రెడిట్ కార్డ్ లావాదేవీల్లో మార్పులు చోటు చేసుకోనున్నాయి. ఇటీవల ఎస్ బ్యాంక్, ఐడీఎఫ్సీ ఫస్ట్ బ్యాంక్‌లు మే 1 నుంచి తమ క్రెడిట్ కార్డ్ నుంచి యుటిలిటీ బిల్లులు చెల్లిస్తే ఒక శాతం రుసుం చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది.

ఎస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్‌పై రూ.15వేలు, ఐడీఎఫ్సీ ఫస్ట్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్‌పై రూ. 20వేలు లావాదేవీలు జరుపుకోవచ్చు. లిమిట్ దాటితే ఒక శాతం పర్సెంట్ ఛార్జీలు అమల్లోకి వస్తాయి.

# పోక్సో కేసు బాధితురాలికి బరోసా కేంద్రము ద్వారా కుట్టు మిషన్ అందజేత



(గద్వాల ఏప్రిల్ 29 వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లాలో పోక్సో అత్యాచార బాధితులకు వైద్య న్యాయ సైకలాజికల్ సపోర్ట్ వంటి సేవలు ఒకే గొడుగు కింద అందిస్తున్న పోలీస్ శాఖ లోని ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో నడుపబడుతున్న బరోసా కేంద్రము బాదితులు ఆర్థికంగా కూడా ఎదిగేందుకు సహయ సహకారాలు అందిస్తుందని జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు రెండు సంవత్సరాల క్రితం జోగులాంబ గద్వాల జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేసిన బరోసా కేంద్రము పోక్సో అత్యాచార కేసులలో ఉన్న ఎంతో మంది బాధితులకు అన్ని రకాలుగా అండగా నిలుస్తోందనీ అలాగే భరోసా సిబ్బంది బాధితుల యొక్క నివాస ప్రాంతాలను సందర్శించి వారి సాంఘిక ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు భరోసా బాధిత సహాయ నిధి క్రింద 5 నుంచి 10 వేల రూ ల వరకు తక్షణ పరిహారం ఇవ్వడం జరుగుతుందని దానిలో భాగంగా ఒక పోక్సో కేసులో ఉన్న బాధితురాలికి వారి యొక్క ఆర్థిక పరిస్థితిని దృష్టి లో పెట్టుకొని వారికి బాధితుల సహాయ నిధి కింద 7 వేల రూపాయల విలువ గల కుట్టు మిషన్ ను సోమవారం రోజు బరోసా సిబ్బంది ఇవ్వడం జరిగిందనీ జిల్లా ఎస్పీ తెలిపారు బాధిత మహిళలు బరోసా కేంద్రము కల్పిస్తున్న ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని స్వతహాగా తమ కాళ్ళ పై తాము ఆర్థికంగా నిలబడగలిగి మహిళ సాధికారతలో బాగం కావాలని జిల్లా ఎస్పీ సూచించారు

# కాంగ్రెస్ పార్టీ ప్రజలకు రైతులకు ఇచ్చిన వాగ్దానాలు ఎక్కడ

- రైతు రుణమాఫీ ఎక్కడ.
- వరి ధాన్యంకు బోనస్ ఎక్కడ.
- 8 గ్రామాల్లో విస్తృతంగా పార్లమెంటు అభ్యర్థి ప్రచారం.
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.

ఖానాపురం ఏప్రిల్ 29 వుదయం ప్రతినిధి: ప్రజలను రైతులను మోసం చేసి అధికారంలోకి వచ్చింది కాంగ్రెస్ పార్టీ కాదని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజలకు రైతులకు నాయకులకు కార్యకర్తలకు తెలిపారు. మండలంలోని దబిరిపేట, అశోక్ నగర్, మనుబోతులగడ్డ, ధర్మరావుపేట, మంగళవారిపేట, బుధరావుపేట, కొత్తూరు, ఖానాపురం గ్రామాల్లోని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకన్న నర్సయ్య ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే పెద్ది పాల్గొని పైన పేర్కొన్న గ్రామాల్లోని విస్తృతంగా మహబూబాబాద్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం నిర్వహించి గ్రామాలలోని నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అమలుకాని హామీలు ఇచ్చి ప్రజలను ఏ విధంగా మోసం చేసిందో పెద్ది వివరించారు. డిసెంబర్ 9న రైతులకు రెండు లక్షల రూపాయల వరకు ఏకకాలంలో పంట రుణాలు మాఫీ చేస్తానను ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి మాటలు ఏమయ్యాయి అని తెలుపుతూ రైతుల వరి ధాన్యంను బోనస్ ధర ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడైనా అమలు చేసిందా అని తెలుపుతూ ప్రజలకు మాయ మాటలు చెప్పి మోసం చేసింది కాంగ్రెస్ పార్టీఅ బిఆర్ఎస్ పార్టీఅని ప్రజలకు రైతులకు నాయకులకు కార్యకర్తలకు తెలిపారు. గిరిజనులకు గిరిజనేతులకు సంబంధించిన పోడు భూములకు ఆర్ఓఎఫ్ఆర్ చట్టానికి అనుగుణంగా పట్టాలు అందజేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలుపుతూ, పాకాల సరస్సు గత 70, 80 సంవత్సరాలుగా ఈ ప్రాంతాన్ని పాలించిన ఎమ్మెల్యేలు చేయలేని పనిని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయంలో ఈ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచిన నేను మాజీ ముఖ్యమంత్రి సహాయ సహకారంతో ఈ ప్రాంత ప్రజల రైతుల చిరకాల కోరిక అయిన పాకాలకు సరస్సుకు రంగయ్య చెరువుకు గోదావరి ప్రాజెక్టును తెచ్చి పాకాల సరస్సులో రంగయ్య చెరువులో నీటిని పోయించి చివరి ఆయకట్టు రైతుల పంట పొలాలకు నీటిని అందించిన ఘనత బిఆర్ఎస్ పార్టీదేనాని ఈ విజయం నియోజకవర్గ ప్రజలందరిని మాజీ ఎమ్మెల్యే తెలుపుతూ, పెద్ద గ్రామ పంచాయతీల పరిధిలోని ఇప్పటికే 80 శాతం వరకు అభివృద్ధి పనులు పూర్తయ్యాయని చిన్న గ్రామపంచాయతీలో ఇప్పటికె 90 శాతం వరకు అభివృద్ధి పనులన్నీ పూర్తయ్యాయని ప్రజలకు రైతులకు నాయకులకు కార్యకర్తలకు తెలుపుతూ, విద్య వైద్య రంగాలలో నియోజకవర్గం జిల్లాస్థాయి కంటే ముందంజలో ఉందని తెలుపుతూ, ఇప్పటికైనా ప్రజలు రైతులు నాయకులు కార్యకర్తలు మేలుకొని బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి మాలోతు కవితను అత్యధిక మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి మెడలు వంచి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన హామీలను నెరవేర్చే విధంగా చేయాలని ప్రజలను రైతులను నాయకులు కార్యకర్తలకు తెలిపారు. రాష్ట్రంలో అమలు కాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఎంపీ ఎలక్షన్లో ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు రైతులకు నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మండల మాజీ రైతు కన్వీనర్ కుంచారపు వెంకట్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామసహాయం ఉమారాణిఉ పేందర్ రెడ్డి, ఎంపీటీసీలు ఎస్కే సుభాన్ బి మౌలానా, మర్రి కవితారామస్వామి, బోడ భారతిపూలునాయక్, సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, మండల కోఆప్షన్



సభ్యుడు మస్తాన్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కోరే సుధాకర్, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్ గౌడ్, ముచ్చ యాదగిరి రావు, ఎస్ కే యాకుబ్ పాషా, మేకల కుమారస్వామి, ఫై%శీ%డ్ల యాదగిరి, సొసైటీ డైరెక్టర్లు అన్నమనేని రవీందర్ రావు, భూషణబోయిన రాజు, బుద్దే తిరుపతి, బత్తిని భాగ్యలక్ష్మి, సొంటి లక్ష్మణ్, వేములపల్లి సునీతకృష్ణారావు, మాజీ సర్పంచులు బానోత్ నీలమ్మరాజు, గొర్రె కవితరవి, వల్లెపు సోమయ్య, వెన్ను శృతిపూర్ణచందర్, లావుడియా రమేష్ నాయక్, భూక్య పద్మావతివెంకన్న, బూస రామఅశోక్ యాదవ్, కందిక నరేష్, భాషబోయిన ఐలయ్య, తక్కలపల్లి బాబురావు, నాయకులు నేలమర్రి నాగరాజు, సింగ్ సుధాకర్, ముద్దంగుల సంపత్, పగడాల రామ్ నర్సింహారెడ్డి, నడిపెల్లి రాజేశ్వర్ రావు, కోరే రాము, దుగ్యాల రాజేశ్వర్ రావు, వద్దే రాజశేఖర్, తొట్ల సాంబయ్య, పంతిని వెంకన్న, చూడి లింగారెడ్డి, పీసరి వెంకన్న, గంగాపురం రాజు, గుల్లపెల్లి విజయ్, వీరస్వామి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి





నారాయణపేట జిల్లా ఏప్రిల్ 29( వుదయం ప్రతినిధి): ప్రస్తుతం జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో పాలమూరు ఎంపీ అభ్యర్థిగా వంశీచందర్ రెడ్డి గెలుపు ఖాయమని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం వర్ణిక రెడ్డి అన్నారు. నారాయణపేట మండలం శాసన్ పల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి వంశీచంద్ రెడ్డిని గెలిపించాలని కాంగ్రెస్ గెలుపు ఖాయమని ఆమె అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసం పలు పథకాలను ప్రవేశపెట్టారని ప్రజల దృష్టికి తీసుకుపోయేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారని ఆమె గుర్తు చేశారు. రాబోయే రోజులలో మరిన్ని పథకాలను ప్రవేశపెట్టి తెలంగాణ ప్రజల అభివృద్ధికి కృషి చేస్తారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, మండల పార్టీ అధ్యక్షుడు సదా శివారెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కోట్ల రవీందర్ రెడ్డి ,శాసన్ పల్లి మాజీ సర్పంచులు రాములు, వెంకటయ్య, నాయకులు నందు నరసింహ చెన్నప్ప , గ్రామ ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ ప్రభుత్వం

- ఉపాధి హామీ కూలీలను ఓట్లు అడిగిన గండ్ర దంపతులు



శాయంపేట, ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి): మండలంలోని పత్తిపాక, మైలారం, పెద్ద కోడేపాక, హుస్సేన్ పల్లి, కాట్రపల్లి, రాజు పల్లి గ్రామాలలో వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో వరంగల్ పార్లమెంటు బి ఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఉపాధి కూలీలను గండ్ర దంపతులు అభ్యర్థించారు. వారు మాట్లాడుతూ గ్యారెంటీ లేని గారడి మాటలతో మాయ చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 100 రోజులు పూర్తి అయ్యే లోపు 6 గ్యారంటీలను అమలు చేయడంలో విఫలం అయిందని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు తెలంగాణ కోసం కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించినట్లు గుర్తు చేశారు. 10 ఏళ్లు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసి రైతులకు, వృద్ధులకు, మహిళలకు అన్ని వర్గాల ప్రజలకు మేలు చేశారని తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా గ్రామాలలో వైకుంఠ దామాలు, పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదికలు, 24 గంటల విద్యుత్తు వంటి బృహత్తర కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో కరువు తెచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తారా, ప్రజల పక్షాన నిలబడి ప్రజల కొరకు ప్రాణమిచ్చే బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తారా ఆలోచించి ఓటు వేయాలని ప్రజలను కోరారు. తెలంగాణ హక్కుల కోసం పోరాడాలంటే కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, మండల పార్టీ అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, పత్తిపాక మాజీ సర్పంచ్ చిట్టి రెడ్డి రాజిరెడ్డి, నాయకులు రామ్ శెట్టి లక్ష్మారెడ్డి, గంట శ్యాంసుందర్ రెడ్డి, జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీలు

- గుమ్మడిదల మండలం గుమ్మడిదల



పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా గుమ్మడిదల మండల కేంద్రంలోని టోల్ ప్లాజా వద్దా ఎన్నికల అధికారులు ముమ్మరంగా తనిఖీలను నిర్వహిస్తున్నారు. వెళ్లి వచ్చే ప్రతి వాహనాన్ని ఆపుతూ క్షుణ్ణంగా పరిశీలిస్తూ వివరాలను నమోదు చేసుకుంటున్నారు. ప్రయాణికులు కూడా అధికారులకు మద్దతు తెలుపుతూ తనిఖీలకు సహకరిస్తున్నారు. కాగా ఎండలు భారీగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో తనిఖీలు నిర్వహించే అధికారులకు త్రాగునీరు టెంట్ ఫ్యాన్ లాంటి కనీస మౌలిక వసతులను కల్పించాలని పలువురు అధికారులు జిల్లా ఎన్నికల అధికారులను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి, అంజన్ కుమార్, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి కాంగ్రెస్‌లో చేరికలు



నిజాంసాగర్, ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి): తెలంగాణ కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను చూసి ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. సోమవారం మహ్మద్‌నగర్ మండలంలో గున్కుల్ సొసైటీ మాజీ చైర్మెన్ మొహిజుద్దీన్‌తో పాటు తుంకిపల్లి గ్రామానికి చెందిన పలువురు కార్యకర్తలు ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాకప్పిన ఎమ్మెల్యే సాదరంగా కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలు ఇంటింటికి చేరుతున్నాయని, ఆయా సంక్షేమ పథకాలతో ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులను గెలిపించి రాహుల్‌గాంధీని ప్రధానిగా చేయడమే లక్ష్యంగా పెట్టుకోవాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జయప్రదీప్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీంధర్‌రెడ్డి, నాయకులు మల్లయ్యగారి ఆకాష్, సవాయిసింగ్, గంగి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యానికి బానిసై యువకుడి ఆత్మహత్య



లక్షెట్టిపేట ఏప్రిల్ 29: (వుదయం విలేఖరి): కొమురంభీమ్ అసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండలం పిక్ల తాండా మామిడిపల్లి గ్రామానికి చెందిన రాథోడ్ దిలీప్ అనే 28సంవత్సరాల వ్యక్తి మద్యానికి బానిసై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని చికిత్సపొందుతూ మృతి చెందాడు. మృతునికి గత నాలుగు నెలల క్రితం సత్యసాయి నగర్ కి చెందిన అరున తో వివాహం అయ్యింది. స్వగ్రామంలో మద్యం తాగి జులాయిగా తిరుగుతున్నడని తల్లి తండ్రులు అత్తగారి ఊరు అయిన లక్షెట్టిపేట లో ఏదైనా పని చేసుకోమని నెల క్రితం పంపారు. ఇక్కడ ఒక మార్బుల్ దుకాణంలో పనిచేసుకుంటూ వచ్చిన డబ్బులతో తరుచుగా మద్యం తాగుతున్నాడు. మద్యం మానమని చెబితే వినలేదు. ఈనెల 27న అతిగా మద్యం తాగి రావడంతో ఇంట్లో వాళ్ళు మండలించగా మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు మంచిర్యాల ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స చేపించగా చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి చనిపోయాడు మృతుని తల్లి సో బాబాయ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై చంద్రకుమార్ తెలిపారు.

# బిజెపి తోనే అభివృద్ధి సాధ్యం ఆరూరి రమేష్





రాయపర్తి ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి): కెసిఆర్ ను మళ్ళీ ముఖ్యమంత్రిగా వద్దనుకొని కోపంతో ప్రజలు కాంగ్రెస్ వైపు మళ్లారు. అంతే తప్ప కాంగ్రెస్ పార్టీ ప్రలోభాలకు లోబడి వారిచ్చిన హామీల కోసం కాదని వరంగల్ బిజెపి పార్లమెంటు అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. సోమవారం మండలంలోని తిర్మాలయపల్లి, కొండూరు, పేర్కవేడు, సన్నూర్, గట్టికల్, మండల కేంద్రంలో బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ కు మా ఆడబిడ్డలు హారతి పట్టి ఆహ్వానం పలికినందుకు శిరసు వంచి నమస్కరిస్తున్నాను. సాధారణ ప్రజలకు కొందరికి నాయకుల పట్ల కానీ రాజకీయ పార్టీల పట్ల విముఖత ఉండడం సహజమే ఎన్నికల ముందు పదిసార్లు వస్తారు. ఓట్లు అడుగుతారు కానీ మళ్ళీ వారిని పట్టించుకోరనే అపవాదు ఉంది. కానీ నేడు పరిస్థితి మారింది నేడు దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీని మళ్లీ ప్రధానిని చేయాలనే దృఢ సంకల్పం దేశ ప్రజల అందరిలో వచ్చింది. ప్రజలు సాధారణంగా ఒక పార్టీ మీద విముఖత ఉంటే ఇష్టం లేకపోయినా వేరొక పార్టీకి ఓటు వేసే పరిస్థితి ఉంది. అప్పట్లో ప్రపంచ బ్యాంకు దగ్గర మోకరిల్లితే తప్ప దేశంలో మౌలిక సదుపాయాలైన రోడ్లు కూడా వేయలేని స్థితిలో ఉండేది కానీ ఈ పదేళ్ల కాలంలో భారత్ ఎంత అభివృద్ధి చెందిందంటే 2014లో 11వ ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు 5వ స్థానానికి చేరిందంటే ప్రధాని మోదీ గొప్పతనం తెలుసుకోవచ్చు అప్పట్లో భారతీయులను అమెరికా వంటి దేశాలలో అవమానపరిచేవారు. కానీ నేడు మన ప్రధాని మోడి వారి సెనేట్లో మాట్లాడితే వారందరూ లేచి చప్పట్లు కొట్టే పరిస్థితి వచ్చింది. ప్రధాని మోదీ వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా తీవ్రవాద చర్యలు తగ్గాయి. బాంబుల మోతలు లేవు. గతంలో టెర్రరిస్టులు హైదరాబాద్ లో కూడా బాంబులు మోతలు ముగించారు. గోకుల్ చాట్, దిల్ సుఖ్ నగర్, లుంబిని పార్కుల వద్ద జరిగిన బాంబు పేలుళ్ల లో ఎంతమంది ఘోరంగా మరణించారో క్షతగాత్రుల య్యారో మనం ఇంకా మరచిపోలేదని ఆరూరి రమేష్ పేర్కొన్నారు. సోషల్ మీడియా ద్వారా ప్రజలందరికీ కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రధాని మోడీ గురించి సరైన ప్రచారాన్ని చేయాలని ఆరూరి కోరారు కాంగ్రెస్ ఎన్ని అబద్ధాలు అడైన అధికారంలోకి రావాలన్న ఆశ తప్పించి అమలు చేయగలిగే హామీలు కావన్నారు. వివిధ పార్టీల నుండి బిజెపి పార్టీలో ఆరూరి రమేష్ కండువా కప్పి ఆహ్వానించారు . దళిత సంఘాలు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు, తక్కలపల్లి రాజేశ్వరరావు, బిజెపి హనంకొండ జిల్లా అధ్యక్షురాలు రావుల పద్మ అమరేందర్ రావు, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ లేగా రామ్మోహన్ రావు, కర్ర శ్రీనివాస్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీమాన్, బిజెపి మండల అధ్యక్షులు వడ్లకొండ రవి,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బూర్గు నవీన్, మహిళా మోర్చా అధ్యక్షురాలు హైమా, పార్లమెంట్ మండల ఇన్చార్జి నూనె అనిల్ , బీజేవైఎం కన్వీనర్ శ్రావణ్ ,మాజీ ఎంపీపీ లు నాగపురి రాంబాబు, కంజర్ల ఎల్లయ్య, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు గారే అశోక్, ప్రభాకర్ అమీనా శరత్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి లో చేరిన వై సి పి చెందిన 50 కుటుంబాలు

**- టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి పులివర్తి నాని.**



తిరుపతి జిల్లా, చంద్రగిరి,యర్రావారి పాళెం, ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి): మండలం, కురాపర్తివారిపల్లి పంచాయతీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతుంది. సోమవారం తిరుపతి రూరల్ మండలం, రఘునాథ్ రిసార్ట్స్ లోని పార్టీ కార్యాలయంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో మాజీ సర్పంచ్ సుధాకర్, వార్డు మెంబర్ గుణకళ గీత, వార్డ్ మెంబర్ పల్లం మణి, కార్యకర్తలు వెంకట్ రాయులు, సూరి, సుబ్రహ్మణ్యం, రామ్మోహన్, నారాయణ, చంద్రయ్య, కృష్ణమూర్తి, మునికృష్ణ , మునిరత్నం, మణి, నాగయ్య, బాబు, బాలకృష్ణ, దొరస్వామి, విష్ణు, విజయ్, మనోరమ ,అనిల్, కృష్ణయ్య, ప్రభాస్ తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఏ ఒక్క కార్యకర్తకు కనీస గౌరవం దక్కకపోవడం, ప్రజల చేత ఎన్నుకోబడిన సర్పంచులు, వార్డు మెంబర్ల అధికారాన్ని ఎమ్మెల్యే గుప్పెట్లో పెట్టుకోవటంతో పల్లెలో అభివృద్ధి పడకేసిందని కొత్తగా పార్టీలో చేరిన వారన్నారు. ఓటమితో కృంగిపోకుండా నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న పులివర్తి నానితోనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని బావించి టీడీపీలో చేరడమైందన్నారు. ఆయనకు గెలుపుకు సైనికుల్లా పనిచేస్తామని హామీ ఇచ్చారు. పార్టీలో కొత్తగా చేరిన వారందరికీ పులివర్తి నాని కృతజ్ఞతలు తెలిపారు.

# ఆక్రమణల పర్వం యోగిమల్లవరం

**- పుణ్య క్షేత్రంలో డ్రైనేజీ వ్యవస్థ.**
**- అస్తవ్యస్తచివరకు స్మశాన వాటికలు కూడా అధికార పార్టీ నేతల ఆక్రమణ...**
**- మహిళా శక్తికి అండగా కార్యక్రమంలో పూలివర్తి సుధారెడ్డి.**



తిరుపతి జిల్లా, చంద్రగిరి, ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి): పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుచానూరు పంచాయితీ, యోగిమల్లవరంలో చెరువులు, కాలువలు, ప్రభుత్వ భూములు చివరకు స్మశాన వాటికలు కూడా అధికార పార్టీ నేతల ఆక్రమణకు గురవుతున్నాయని చంద్రగిరి నియోజకవర్గం, తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి ఆరోపించారు. ఆదివారం మహిళా శక్తికి అండగా కార్యక్రమంలో భాగంగా ఆమె యోగిమల్లవరం మహిళలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పులివర్తి సుధారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. తిరుచానూరు సర్పంచ్ గా రామచంద్రారెడ్డి ఎన్నిక తర్వాత యోగిమల్లవరంలోని ప్రముఖ శివాలయం కమిటీలో స్థానికులకు చోటు కల్పించకుండా బయట వ్యక్తులను తీసుకొచ్చి పెత్తనం చెలాయిస్తున్నారని మహిళలు పులివర్తి సుధారెడ్డికి తెలిపారు. స్మశాన వాటికను కబ్జా నుండి కాపాడి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. అలాగే ఎమ్మెల్యే అండతో కర్మ క్రియలు స్థలాన్ని కబ్జా చేసిన స్థలాన్ని కాపాడాలని, రోడ్లు, పైపులైన్లు, వీధి దీపాలు, పబ్లిక్ కొళాయిలు, లైబ్రరీ సమస్య, ప్రాథమిక వైద్యశాల నిర్మించాలని, ధోబి గాట్ ఏర్పాటు చేయాలని మహిళలు కోరారు. వర్షపు నీరు గ్రామంలోకి రాకుండా శాశ్వతంగా నివారించాలని తెలిపారు. యోగిమల్లవరం లెక్క దాఖలు సర్వే నెంబర్ 1/1,1/2 పొన్న కాల్వ మండపం దగ్గర చెరువు కాలువను పూర్తిగా ఆక్రమించడం కారణంగా బోరు నీరు డ్రైనేజీ నీరు కలిసిపోయి త్రాగునీరు ఇబ్బందికరంగా మారిందన్నారు. అన్ని సమస్యలకు నా భర్త పులివర్తి నాని పరిష్కారం చూపుతారని పులివర్తి సుధారెడ్డి అన్నారు. తిరుచానూరు గంజాయి, రౌడీయిజం కు అడ్డగా మారిందన్న ఆమె అధికారంలోకి వచ్చిన తర్వాత ఉక్కుపాదం మోపుతామని అన్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి నా భర్త పులివర్తి నానిని ఆదరించాలని కోరారు.

# పులివర్తి నాని కి1o1 భద్రత.



తిరుపతిజిల్లా,చంద్రగిరి,ఏప్రిల్29(వుదయం ప్రతినిధి) : అమరావతి చంద్రగిరి టీడీపీ అభ్యర్థి పులివర్తి నానికి 1o1 భద్రత – పులివర్తి నానికి భద్రత కల్పించాలని హైకోర్టు ఆదేశం – పులివర్తి నాని కుటుంబ సభ్యులకూ భద్రత కల్పించాలని ఆదేశం – జిల్లా ఎస్పీకి విజ్ఞప్తి చేసినా సెక్యూరిటీ ఇవ్వలేదని హైకోర్టును ఆశ్రయించిన టీడీపీ అభ్యర్థి పులివర్తి నాని – నాని తరపున వాదనలు వినిపించిన న్యాయవాది ఉమేష్ చంద్ర – గతంలో హైకోర్టు ఆదేశాల మేరకు 2o2 సెక్యూరిటీ ఇచ్చి తర్వాత తొలగించారని కోర్టుకు తెలిపిన న్యాయవాది ఉమేష్ చంద్ర – భద్రత కల్పించాలని ఎస్పీకి విజ్ఞప్తి చేసినప్పటికీ ఉత్తర్వులు ఇవ్వలేదని కోర్టుకు తెలిపిన న్యాయవాది ఉమేష్ చంద్ర – పోటీ చేసిన అభ్యర్థికి భద్రత ఇవ్వాలి కదా అని ప్రశ్నించిన హైకోర్టు – ఇవాళ్టి నుంచి పులివర్తి నాని సహా ఆయన కుటుంబ సభ్యులకు 1o1 సెక్యూరిటీ ఇవ్వాలని హైకోర్టు ఆదేశం

# దుబాయిలో మచ్కల్ వాసి గుండెపోటుతో మృతి

ముధోల్, ఏప్రిల్29 (వుదయం ప్రతినిధి): ముధోల్ మండలంలోని మచ్కల్ గ్రామానికి చెందిన మల్లెపూల సాయన్న (37) అనే వ్యక్తి దుబాయిలో గుండె పోటుతో గురువారం మృతి చెందాడు. ఆయనకు తానూరు మండలంలోని మహాలింగి గ్రామానికి చెందిన పోశెట్టి– పోసాని దంపతుల రెండవ కూతురు జ్యోతితో 2007లో వివాహము జరిగింది. మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు. పొట్టకూటికోసం తొమ్మిది సంవత్సరాలు దుబాయ్ కి వెళ్ళాడు. ఈనెలలో 25 తేదిన ఇండియాకు వచ్చి ఇళ్ళు కట్టుకోవాలని అనుకున్నాడు. అకస్మాత్తుగా గుండెపోటుతో దుబాయ్ లో మృతి చెందాడు. సోమవారం మచకల్ లో అంత్యక్రియలు నిర్వహించారు. గ్రామములో అందరితో ఆత్మీయంగా ఉండేవాడని, చిన్న పిల్లలు రోదనలు పలువురిని కంట తడి పెట్టించాయి. ప్రభుత్వ పరంగా మృతిని కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు.

# తిరుచానూరు నుంచి టీడీపీలో చేరికలు



తిరుపతి జిల్లా, చంద్రగిరి, ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి):చంద్రగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలోకి చేరికలు కొనసాగుతూనే ఉన్నాయి. సోమవారం తిరుచానూరుకు చెందిన వైసీపీ నేతలు ఎం.ఉమాపతి, మణిలు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పులివర్తి నాని వారిని సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువాలు కప్పారు. కొత్త వారిని ప్రోత్సహిస్తూ పాత వారిని గౌరవిస్తూ ముందుకు పోతామని పులివర్తి నాని పిలుపునిచ్చారు. 25 ఏళ్ల కల సాకారం చేసేందుకు అందరూ కలిసి కట్టుగా పని చేయాలని సూచించారు. పార్టీలో చేరిన వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులను పొందిన ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థి




(గద్వాల ఏప్రిల్ 29 వుదయం ప్రతినిధి): సోమవారం రోజు గద్వాల నియోజకవర్గంలో కె.టి దొడ్డి మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఎంపీ అభ్యర్థి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులను పొందడం జరిగినది నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికల ప్రచారం కె.టి దొడ్డి మండల లో ప్రారంభించడం జరిగినది. ఎమ్మెల్యే మాట్లాడుతూ 60 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ లో సాధ్యం కానీ అభివృద్ధి కార్యక్రమాలు పదేళ్ల తెలంగాణ పాలనాల్లో కేసీఆర్ నాయకత్వంలో సాధ్యం కావడం జరిగింది గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం కేసీఆర్ తోనే సాధ్యం కావడం జరిగింది కెసిఆర్ ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుండి అనేకమైన సంక్షేమ పథకాలను ఎలాంటి మధ్యవర్తి లేకుండా నేరుగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించిన నాయకుడు కేసీఆర్ అని గర్వంగా చెప్పారు గతంలో ఈ ప్రాంతంలోని రైతులు జీవనోపాధి కోసం కర్ణాటక మహారాష్ట్ర తమిళనాడు వంటి ప్రాంతాలకు వెళ్లి వలస కూలీలుగా పరిస్థితి ఉండేది కెసిఆర్ పాలనలో రైతుల సంక్షేమం కోసం అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతులకు 24 గంటల కరెంటు సాగునీరు అందించి ప్రతి ఎకరానికి పెట్టుబడి సాయం అందించి రైతులను ఆదుకోవడం జరిగింది. ఇప్పుడు మళ్లీ 100 రోజుల్లో కరువు ఏర్పడింది. నీళ్ల లేక కరెంటు లేక పంటలు ఎండిపోతున్న పరిస్థితి వచ్చింది రైతులకు ఎన్నికల అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు 15000 ఇస్తాను ఇయ్యలేదు వరికి సబ్సిడీ 500 రూపాయలు ఇయ్యలేదు రైతులకు రైతు మూలం రుణమాఫీ రెండు లక్షల రూపాయలు ఇంతవరకు చేయలేదు. కాబట్టి రైతులు పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలి కేసీఆర్ బలపరిచిన అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నీ గెలిపించాలని కోరారు ఎంపీ అభ్యర్థి మాట్లాడుతూ నేను నడిగడ్డ వాసి పుట్టిన బిడ్డ పదేళ్లలో కెసిఆర్ పాలనలో గురుకులాల సంక్షేమం కోసం కేసీఆర్ సహకారంతో కార్యదర్శిగా పనిచేసే పది లక్షల మంది విద్యార్థులు భవిష్యత్తుని తీర్చిదిద్దడం జరిగింది నేడు ఆ విద్యార్థులు అతుస్థాయిలో ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉన్నత స్థాయి ఉద్యోగాలలో స్థిరపడ్డారు భవిష్యత్తులో మీ పిల్లలు కూడా ఇదేవిధంగా మంచి ఉన్నత స్థాయికి స్థాయికి ఎదిగే విధంగా నా వంతు కృషి చేస్తానని తెలిపారు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినది అసెంబ్లీ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు 420 హామీలు వంద రోజుల్లో అమలు చేస్తామని మాయ మాటలు చెప్పి ప్రజలకు మోసం చేసి అధికారం చేపట్టడం జరిగింది ఇప్పటివరకు ఎలాంటి హామీ గ్యారెంటీలను అమలు చేయలేక పోయినది కేవలం మాటలు తప్ప చేతలు లేని ప్రభుత్వంగా మారింది కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నన్ను కాంగ్రెస్ పార్టీలోకి చేరాలని ప్రలోభాలు పెట్టడం జరిగింది ఎన్నో ప్రభుత్వంలో అధికార పదవిలను ఇస్తామని మాటలు చెప్పడం జరిగింది. వాటన్నిని వాటిని కాదని కెసిఆర్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు మేలు జరుగుతుందని కెసిఆర్ సారథ్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా కెసిఆర్ ఆశీస్సులతో పోటీ చేయడం జరుగుతుంది కాబట్టి మీరందరూ ఒక్కసారి నన్ను ఆశీర్వదిస్తే నాగర్ కర్నూల్ లో గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కొరకు మీ తరఫున ప్రశ్నించే గొంతుగా నిలబడి గద్వాల నియోజకవర్గంలో ప్రపంచ చిత్రపటంలో అభివృద్ధి చెందే విధంగా నావంతు కృషి చేస్తానని. విద్యారంగం అభివృద్ధి కొరకు రైతుల అభివృద్ధి కొరకు అన్ని వర్గాల సంక్షేమ అభివృద్ధి కొరకు ప్రతిరోజు కృషి చేస్తానని తెలిపారు.

త్వరలోనే మే 13వ తేదీన జరగబోయే నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికలలో కారు గుర్తు పైన ఓటు వేసి అత్యధికమైన మెజార్టీతో గెలిపించాలని కోరారు

ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్ జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడ జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి రమేష్ నాయుడు సత్యం రెడ్డి శ్రీధర్ గౌడ్ చక్రధర్ రావు ఎంపీపీలు మనోరమ్మ, ప్రతాప్ గౌడ్ మల్లకల్ మండలం ఎంపీపీ రాజారెడ్డి జెడ్పిటిసి లు రాజశేఖర్ పద్మ వెంకటేశ్వర్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు ధరూర్ కురువ కర్రెప్ప బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉరుకుందు మాజీ సర్పంచ్ ఆంజనేయులు సింగిల్ విండో డైరెక్టర్ రఘు కుమార్ శెట్టి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కమిటీ నియమాక పత్రాన్ని అందించిన కేకే మహేందర్ రెడ్డి

**- కాంగ్రెస్ పార్టీ సేవా దళ్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు వెల్దీ రమేష్**



రాజన్న సిరిసిల్ల జిల్లా 29ఏప్రిల్ (వుదయం ప్రతినిధి ) సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ సేవా దళ్ పట్టణ అధ్యక్షుడు వెల్దీ రమేష్ కు కమిటీ నియమాక పత్రాలన్ని సిరిసిల్ల నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి అందించారు. ఉపాధ్యక్షులుగా బిపేట కుమార్ ని అలాగే ప్రధాన కార్యదర్శిగా కన్నం రమేష్ ని జైంట్ సెక్రెటరీ బొజ్జ నందుని క్యాషియర్ గా కోడం శ్రీనివాస్ ని నియమించారు. ఈ కార్యక్రమం లో సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ జిల్లా సేవాదళ్ మోర రాజు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులూ.. ఒత్తిడి జయించండి

**- గ్రామీణ వైద్యుల మండల అధ్యక్షుడు డా. చాతరాజుల దుర్గాప్రసాద్**

ముధోల్, ఏప్రిల్29 (వుదయం ప్రతినిధి): పరీక్షల్లో ఫెయిల్ అవుతామేమోనని, మార్కులు తక్కువ వస్తాయని, ఇంట్లో వాళ్ళు మందలిస్తారని విద్యార్థులు క్షణికావేశంతో చెడు నిర్ణయాలు తీసుకోవద్దని ముధోల్ మండల గ్రామీణ వైద్యుల మండల అధ్యక్షుడు డా. చాతరాజుల దుర్గాప్రసాద్ అన్నారు. పదవ తరగతి పరీక్షలు విడుదల కానున్న నేపథ్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదవ తరగతిలో ఎవరైనా విద్యార్థి ఫెయిల్ అయితే అధైర్య పడకుండా వార్షిక పరీక్షలకు సప్లిమెంటరీ రూపంలో మరో అవకాశం ఉంటుందని అన్నారు. ప్రాణానికి తప్పప్రతి విషయంలో మరో అవకాశం వస్తూనే ఉంటుందని, ఒత్తిడికి లోనుకాకుండా మానసికంగా ఇబ్బంది పడకుండా అవేశపూరిత నిర్ణయాలు తీసుకోకూడదని పరిష్కార మార్గాలు ఎంచుకోవాలని అన్నారు. తమకు ఎలాంటి సూచనలు కావాలన్న ప్రభుత్వం టోల్ ఫ్రీ నంబర్ 14416 ఏర్పాటు చేసిందని అన్నారు. కుటుంబ సభ్యులకు చెప్పేందుకు సమస్య ఉంటే నేరుగా చరవాణి ద్వారా సంబంధిత సంఖ్యను సంప్రదించి సలహా తీసుకోవచ్చని దింతో మీ ఒత్తిడి నుంచి బయట పడేందుకు తప్పనిసరిగా అవకాశం ఉంటుందని భరోసా ఇచ్చారు. తల్లిదండ్రులు కూడా ఎవరు తమ పిల్లల్ని మార్కులు తక్కువగా వచ్చాయని నిరాశ పర్చకుండా ధైర్యం చెప్పాలని సూచించారు.



కోమురం భీమ్ అసిఫాబాద్, వుదయం ప్రతినిధి: వివాహ వేడుకల్లో పాల్గొన్న, ఎం.ఎల్.సి. పెంచికల్ పేట్ మండలంలోని కమ్మర్ గాం గ్రామానికి చెందిన, బీ. ఆర్.ఎస్.సీనియర్ నాయకుడు, వెంకటేష్ కుమార్తె ,వివాహ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించిన ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ, దండే. విఠల్ , ఆయన వెంట నాయకులు, బిట్టి. శ్రీనివాస్, రాచకొండ. కృష్ణ, శంకర్ గౌడ్, కొల్లిపాక. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి నగర్ లో చలివేంద్రం

**– ముఖ్య అతిధులుగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి**



రాజన్న సిరిసిల్ల జిల్లా 29ఏప్రిల్స్ (వుదయం ప్రతినిధి )సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడిగా నియామకం అయిన వెల్దీ రమేష్ ఆధ్వర్యంలో శాంతి నగర్ లో చలివెంద్రాన్ని ప్రారంభించారు. సిరిసిల్ల శాంతినగర్ లో సేవా కార్యక్రమంలో భాగంగా చలివేంద్రం ఏర్పాటు చేయడమైనది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ ఎల్లె లక్ష్మీనారాయణ కీసరి నాగరాజు మడుపు శ్రీదేవి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి): పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం అని బీఆర్ఎస్ పార్టీ మహాదేవపూర్ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు అన్నారు లోక్ సభ ఎన్నికలలో భాగంగా సోమవారం పార్టీ అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్ తోపాటు సీనియర్ నాయకులు పెండ్యాల మనోహర్ శ్రీపతి బాపు, ఆన్కారి ప్రకాష్ ఆధ్వర్యంలో పల్గుల, మద్దులపల్లి, మెట్ పల్లి,కుదురుపల్లి,ఎడపల్లి గ్రామాలలో కార్యకర్తల సమ్మేళనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా లింగంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి,మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ ను అఖండ మెజార్టీ తో గెలిపించాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మోసపూరితమైన వాగ్దానాలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని,ఆరు గ్యారెంటీలు అబద్ధాలని ప్రజలకు అర్థం అయ్యేలా గ్రామాల్లో ప్రచారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య నాయకులు,తడకల రమేశ్,యూత్ మండల అధ్యక్షులు అలీం ఖాన్, గ్రంథాలయ జిల్లా మాజీ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, మిర్జా సలీం బేగ్, పనేం లక్ష్మయ్య, వెంకటే,కుమార్, గట్టయ్య,నాగేందర్, తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో శ్రీ చైతన్య ప్రభంజనం




యాదాద్రి భువనగిరి / ఏప్రిల్ వుదయం ప్రతినిధి : తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రకటించిన ఫలితాలలో భువనగిరి పట్టణంలోని శ్రీ చైతన్య కో ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాల విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరిచారు. రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి ర్యాంకులు సాధించిన ఘనత ఒక్క శ్రీ చైతన్యదే అని కళాశాల చైర్మన్ గద్దం శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మా విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినందుకు విద్యార్థులను అభినందించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వరుసగా ఎంపీసీ విభాగంలో %ఖ%. నవ్య 974/1000, బైపీసీ విభాగంలో అర్చనా జ్యోతి 906/1000 సీఇసీ విభాగంలో . తేజస్వి 834/1000 జ్ఞాపికలను అందజేసి స్వీట్స్ అందజేశారు. తదనంతరం శ్రీ చైతన్య కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సాధారణ విద్యార్థులచే అసాధారణ ఫలితాలు సాధించడం ఒక్క శ్రీ చైతన్యకే సాధ్యం అని, ఇదే ఉత్సాహంతో మా కళాశాల విద్యార్థులు ఎంసెట్ నీట్ నందు ఉత్తమ ర్యాంకులు సాధించాలి అని అన్నారు. తదనంతరం ఉత్తమ ప్రతిభ కనపరిచిన ప్రథమ సంవత్సరం విద్యార్థులకు వరుసగా ఎంపీసీ విభాగంలో అయేషా 454/470, బైపీసీ విభాగంలో రుమాన 419/440, సీఇసీ విభాగంలో . అంజలి 462/500 మార్కులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలతో పాటు స్వీట్స్ అందజేశారు.




తదనంతరం కళాశాల ప్రిన్సిపల్ అంబోజు మల్లేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడుకున్న విద్య ఎప్పటికీ సత్ఫలితాలు ఇస్తుంది అని మా శ్రీ చైతన్య విద్యార్థులు చాటి చెప్పడం అందుకు నిదర్శనం అని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్లు యంపల కొండల్ రెడ్డి, కొరటి కంటి శ్రీధర్ గౌడ్ తో పాటు అధ్యాపకులు పోతన్ రాము, స్టీఫెన్, మురళి, సదానందం, సంతోష్, శ్రావణి, శ్రీలత లతో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కెసిఆర్ కు పట్టిన గతే రేవంత్ కు పడుతుంది నారాయణపేట జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీనివాస్

నారాయణపేట జిల్లా ఏప్రిల్ 29( వుదయం ప్రతినిధి): బిజెపి జోలికి వస్తే కెసిఆర్ కు పట్టిన గతే రేవంత్ కు పడుతుందని నారాయణపేట జిల్లా బిజెపి అధ్యక్షులు పగడాకుల శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఆర్ పి ఆర్ గెస్ట్ హౌస్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాలలో నరేందర్ మోడీ హయాంలో భారతదేశం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందిందని చేసిన అభివృద్ధిని చూడకుండానే ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి కళ్ళు లేని కబోది లాగా విమర్శిస్తున్నారని ఆయన అన్నారు. దేశంలో ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు,బాంబు దాడులు జరగలేదని కాంగ్రెస్ హయాంలో ఎన్నో బాంబుదాడులు జరిగాయని ఆయన గుర్తు చేశారు. బిజెపి మతతత్వ పార్టీ అని లేనిపోని ఆరోపణలు బిజెపి పైన చేస్తే సహించేది లేదని ఆయన ఘాటుగా విమర్శించారు. పేద ప్రజలకు గడిచిన 10 సంవత్సరాలలో ఉచిత బియ్యాన్ని అందజేశామని వచ్చే మరో ఐదు సంవత్సరాల పాటు పేదవారికి ఉచిత బియ్యాన్ని అందచేసే ఘనత బిజెపి ప్రభుత్వం నరేందర్ మోడీకే దక్కిందని ఆయన అన్నారు. పార్లమెంటులో మహిళలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత కూడా బిజెపి దేనిని ఆయన అన్నారు. మండల్ కమిషన్ పేరు మీద రాహుల్ గాంధీ కులాల చిచ్చు పెడుతున్నారని ఇది ప్రజలు. బిజెపిని బ్రిటిష్ జనతా పార్టీగా అభివర్ణించడం రేవంతుకు ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. టిడిపి బిజెపి టిఆర్ఎస్ పార్టీలోనుండే వచ్చినవాడని గతం గుర్తు చేసుకోవాలని ఆయన హితవు పలికారు. ప్రస్తుతం జరగనున్న




పాలమూరు పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థిగా డీకే అరుణ గెలుపు ఖాయమని దీనిని ఎవరు ఆపలేరు ఆయన అన్నారు. మరోసారి మోడీ ప్రభుత్వం ఏర్పడుతుందని దీనికి భారత దేశ ప్రజలంతా అనుకూలంగా ఉన్నారని ఆయన అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో రతంగ్ పాండు రెడ్డి, రఘువీర్ యాదవ్, వెంకట్ రాములు ,సత్య యాదవ్, రఘురామయ్య గౌడ్, కృష్ణ, వెంకటయ్యలతో పాటు తదితరులు ఉన్నారు.

# పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ బైక్ ర్యాలిని విజయవంతం చేయండి



యాదాద్రి భువనగిరి / ఏప్రిల్ వుదయం ప్రతినిధి : మోత్కూరు పట్టణంలో బి ఆర్ ఎస్ పార్టీ మోత్కూరు మండల మున్సిపాలిటీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ. తుంగతుర్తి నియోజకవర్గంలో %దీ=ా% పార్టీ జెండాను, నాయకులను, కార్యకర్తలను కాపాడే బాధ్యత నాది. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.నాయకులు, కార్యకర్తలు బూత్ స్థాయిలో కష్టపడి పనిచేయాలన్నారు. పార్టీ బలోపేతానికి అందరు సమిష్టిగా పనిచేయాలన్నారు.హామీలను అమలు చేయలేని కాంగ్రెస్ పై ప్రజలు విశ్వాసం కోల్పోయారని,అందుకని బీ.ఆర్.ఎస్ పార్టీని కోరుకుంటున్నారని అన్నారు మే 10వ. తారీఖు. ఉదయం10 గంటలకు మోత్కూరు పట్టణంలో పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ మద్దతుగా జరిగే బైక్ ర్యాలిని విజయవంతం చేయాలి ఈ నేపథ్యంలో ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు మోత్కూరు పట్టణ నూతన అధ్యక్షుడిగా జంగా శ్రీను నియమించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పొన్నె బోయిన రమేష్ సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మినర్సింహారెడ్డి వైస్ ఎంపీపీ బశిపాక లక్ష్మి మాజీ మార్కెట్ చైర్మన్ లు కొణతం యాకుబ్ రెడ్డి తీపిరెడ్డి మేఘారెడ్డి జిల్లా నాయకులు కొండ సోమల్లు దబ్బేటి శైలజ మరి అనిల్ మండల మహిళా అధ్యక్షురాలు మల్లం అనిత మున్సిపాలిటీ మహిళ అధ్యక్షురాలు కట్ట ఇంద్ర జ్యోతి నాయకులు అవిశెట్టి స్వామి దాసరి తిరుమలేష్ కూరెళ్ల పరమేష్ సామ పద్మా రెడ్డి పురుగుల మల్లయ్య భయాన్ని పిచ్చయ్య గిరగాని శీను గుంటి దేవా కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి దండ్ల కళ్యాణ్ బత్తిని తిరుమలేష్ హరిపాటి బిక్షం మర్రిపల్లి చంద్రయ్య మంచ గోవర్ధన్ కొంపల్లి అంజయ్య పైళ్ల వెంకటరెడ్డి నకరికంటి మచ్చగిరి పసునూరి సత్తిరెడ్డి బండి వెంకటేష్ పసుల మరియాన్న నగరికంటి శీను మురిగాల శీను చెలే టి నరేష్ కనుకు రాజు ప్రశాంత్ రాములు డాక్టర్ బిక్షం చెడిపల్లి రఘుపతి గన గాని రాజేష్ పొన్నె బోయిన మచ్చ గిరి జిట్టసాయి కుమార్ మెరుగు యాదగిరి నల్ల ప్రభా కర్ బిఆర్ఎస్ మండల మున్సిపాలిటీ నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థి

(గద్వాల ఏప్రిల్ 29 వుదయం ప్రతినిధి): సోమవారం రోజు గద్వాల జిల్లా కేంద్రంలోని నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇండో స్టేడియంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రచారం నిర్వహించడం జరిగింది ఇండోర్ స్టేడియంలో మార్నింగ్ వాకర్స్ క్రీడాకారులతో ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థి కలిసి మాట్లాడడం జరిగింది అనంతరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు గద్వాల ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థి రైతులు వర్తక వ్యాపారస్తుల హమాలీలను కలిసి మాట్లాడి వారి యొక్క కష్టసుఖాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అదే విధంగా పోస్ట్ ఆఫీస్ దగ్గర దౌలత్ టి స్టాల్ దగ్గర ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థి టిను వడపోచారు. అక్కడ టీ తాగడానికి వచ్చిన ఉద్యోగస్తులకు ప్రజలతో మమేకమై త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలో రైతులకు ఈ పదేళ్లపాటు ఇలాంటి ఇబ్బంది లేకుండా సాగునీరు 24 గంటల కరెంటు రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండడం జరిగింది అన్ని విధాలుగా రైతులకు పెట్టుబడి సహాయంగా రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టి రైతులను ఆదుకోవడం జరిగింది ప్రతి చివరి ఆయకట్టు వరకు సాగు నీరును అందించడం జరిగింది రైతుల కోసం అహర్నిశలు శ్రమించిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని గర్వంగా చెప్పారు. ప్రపంచ దేశాలు తెలంగాణ వైపు తిరిగి చూసేలా తెలంగాణ రైతాంగం పండించిన వరి ధాన్యము ప్రభుత్వం కొనుగోలు చేయడం జరిగింది కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన రైతుల గురించి ఏనాడు కూడా పట్టించుకున్న పాపాన పోలేదు రైతులకు పంటలు ఎండిపోతున్నాయి సరైన నీళ్లు కరెంటు లేక ఎన్నో ఇబ్బందులను రైతులు ఎదుర్కొనే పరిస్థితి నేడు మనకు స్పష్టంగా కనిపిస్తుంది అని తెలిపారు ఎంపీ అభ్యర్థి ఆర్ ఎస్ పి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల నిజానికి వందరోజుల అబద్దానికి జరుగుతున్న ఈ యుద్ధంలో తెలంగాణ సంక్షేమ కోసం కృషి చేస్తున్న నాయకుడు కేసీఆర్ తో కలిసి ప్రయాణించాలి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలో అమలు చేస్తామని అసెంబ్లీ ఎన్నికల ముందు మోసపూరితమైన మాటలు చెప్పి ప్రజలకు మోసం చేయడం జరిగింది. వంద రోజుల్లోనే రైతులకు డిసెంబర్ 9వ తేదీ నాడు రుణమాఫీ చేస్తానని చెప్పారు కానీ ఇప్పటివరకు ఏ ఒక్క రైతుకు కూడా రుణమాఫీ చేయలేదు కానీ రైతుబంధు కూడా రైతుల ఖాతాలో జమ చేయలేదు. కానీ మరి ఇప్పుడు పార్లమెంటు ఎన్నికల ముందు కొత్తగా ఆగస్టు 15 లోపు రైతులకు



2లక్ష రుణమాఫీ చేస్తానని దేవుళ్ళ పైన ఒట్టు వేస్తూ ఏ ఊరికి వెళ్తే ఆ ఊరిలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం దేవుళ్ల పైన ఒట్టు వేస్తూ ప్రజలకు రైతులకు మరొక్కసారి మోసం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి స్పష్టంగా ప్రజలకు మసిపూసి మారేడు కాయలు దేవుళ్లను వాడుకుంటూ ప్రజలకు మరొక్కసారి మోసం చేయడానికి సిద్ధమయ్యారు. ప్రజలారా ఈ విషయాన్ని రైతులు ప్రజలు ప్రతి ఒక్కరు గ్రహించాలి కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే మరొక్కసారి 50 ఏళ్ల పాలన మళ్లీ పూర్వ పాలన రాబోతుంది కాబట్టి ప్రతి ఒక్కరు కెసిఆర్ నాయకత్వంలో బంగారు తెలంగాణ నిర్మాణానికి సాధ్యం కావాలంటే పార్లమెంటులో మీ గొంతు గా నన్ను ఆశీర్వదించండి త్వరలో జరగబోయే మే 13వ తేదీ నాడు పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని కోరారు

ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత నాగర్ దొడ్డి వెంకట రాములు జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ ఇంతియాజ్ గద్వాల మునిసిపాలిటీ వైఎస్ చైర్మన్ బాబర్ కౌన్సిలర్స్ మురళి నాగిరెడ్డి నరహరి శ్రీనివాసులు దౌలు రామకృష్ణ శెట్టి రిజ్వాన్ గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కిరణ్ కుమార్ రెడ్డి నీ భారీ మెజారిటీ తో గెలిపించాలి - వైఎస్ఆర్



యాదాద్రి భువనగిరి / మోటకొండూరు : ఏప్రిల్ వుదయం ప్రతినిధి : భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నీ భారీ మెజారిటీ తో గెలిపించాలి అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డి అన్నారు. మండలంలోని మాటూర్ గ్రామంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజారిటీ తో గెలిపించాలని మాటూర్ గ్రామంలో గడప గడపకు ప్రచారం నిర్వహించిన మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డి. ఈ కార్యక్రమంలో మాటూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో బెల్లి లలిత 50 వ జయంతి వేడుకలు



యాదాద్రి భువనగిరి / ఏప్రిల్ 29 వుదయం ప్రతినిధి : బెల్లి లలిత 50 వ జయంతి వేడుకలు సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో మోత్కూరు లో స్థానిక శ్రీకాంత్ చౌరస్తా వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి చెందిన బెల్లి లలిత ఓ నిరుపేద కుటుంబం లో జన్మించి తెలంగాణ మలిదశ ఉద్యమానికి తమ ఆట పాటలతో ప్రజలను చైతన్యం చేసిన గొప్ప యోధురాలని ఆమె సేవలను కొనియాడారు. రాష్ట్రం ఏర్పడి 10 ఏళ్ళు దాటినా బెల్లి లలిత ఉద్యమ ప్రస్థావన్నీ గత బి.ఆర్.ఎస్.ప్రభుత్వం గుర్తించలేదని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆమె సేవలను గుర్తించి ఆమె విగ్రహాన్ని ట్యాంక్ బ్యాండ్, యాదాద్రి జిల్లా కేంద్రం ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లి లలిత కుమారుడు శ్రీ రామ్ మురళి కృష్ణ, కనుక సతీష్ గాదబోయిన నాగరాజు, పట్టూరి భద్రయ్య, మహ్మద్ ఖలీల్, ఎడ్ల భీముడు, బుంగ యాదయ్య రవి, నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

# బూర నర్సయ్య గౌడ్ ను భారీ మెజార్టీ తో గెలిపించాలని బిజెపి ఇంటి ఇంటి ప్రచారం



యాదాద్రి భువనగిరి / ఏప్రిల్ 29 వుదయం ప్రతినిధి : మోత్కూర్ మండలం పనకబండ గ్రామంలో బూత్ నెంబర్ 21 లో ప్రచారం బండితో భువనగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ గెలుపు కొరకు ప్రచారం చేస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరిస్తూ డాక్టర్బూర నర్సయ్య గౌడ్ ను బారి మెజార్టీ తో గెలిపించాలని ప్రజల కోరారు. ఈ కార్యక్రమంలో. మోత్కూరు మండల ప్రధాన కార్యదర్శి రాధారపు మల్లేశం మండల నాయకులు బత్తిని సతీష్ గ్రామ శాఖ నిలిగొండా జయమ్మ మార్గం సుజాత చందు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా యథేచ్ఛగా బెల్ట్ షాపులో మద్యం విక్రయాలు



బెల్లంపల్లి, ఎప్రిల్29 (వుదయం ప్రతినిధి): తాండూర్ మండల కేంద్రంలో 3 మద్యం దుకాణాలు ఉంటే అనధికారికంగా 30 వరకు బెల్టు దుకాణాలు నడుస్తున్నాయి. బెల్టు దుకాణాలకు మద్యం దుకాణదారులు డోర్ డెలివరీ చేస్తూ మద్యం అమ్మకాలను ప్రోత్సహిస్తున్నారు. ప్రతి గ్రామంలో బెల్టు దుకాణాల్లో 24 గంటల పాటు మద్యం అందుబాటులో ఉంటుంది. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ ఇక్కడ రాత్రి సమయాల్లోనూ మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి.

ఈ రంకంగా చూస్తే గ్రామాల్లో బెల్టు దుకాణాల జోరు ఏ విధంగా సాగుతుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. కేవలం ఇది తాండూర్ మండలంలో మాత్రమే కాదు. జిల్లా వ్యాప్తంగా ఈ విధంగానే కొనసాగుతోంది. దీనంతటికీ కారణం అధికార యంత్రాంగం పట్టింపు లేనితనంగా చెప్పొచ్చు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ ప్రస్తుతం ప్రతి గ్రామంలోనూ మద్యం ఏరులై పారుతోంది. రాత్రి పగలు తేడా లేకుండా యథేచ్ఛగా మద్యం అమ్మకాలు సాగుతున్నాయి. మద్యం అమ్మకాలను అరికట్టాల్సిన ఎక్సైజ్, పోలీస్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. అధికారుల అండ ఉండడంతో ప్రతి బాటిల్పై రూ.10 నుంచి రూ.20 రూపాయల వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. దీంతో మధ్య తరగతి కుటుంబాలు బానిసలై చిత్తవుతున్నారు.

ఈ బెల్ట్ దుకాణాల బాగోతం అంతా అధికారుల కనుసన్నుల్లోనే జరుగుతోంది. ఎక్సైజ్ శాఖ నిబంధనల ప్రకారం లైసెన్స్ పొందిన దుకాణాల్లోనే మద్యం విక్రయించాలి. కానీ మండలం లో 30 వరుకు బెల్ట్ దుకాణాలు ఉన్నాయంటే అధికారుల సహకారం ఎంతుందో అర్థం చేసుకోవచ్చు. అధికారులే బెల్టు దుకాణదారులను ప్రోత్సహిస్తూ మద్యం అమ్మకాలు సాగిస్తున్నారు. వారిపై ఎటువంటి కేసులు నమోదు చేయకుండా అండగా ఉంటున్నారు. పైనుంచి ఉన్నతాధికారులు వస్తే ముందుగానే మద్యం దుకాణదారులకు సమాచారం అందజేస్తున్నారు. అడపాదప కావాల్సిన సమయంలో మాత్రమే చిన్నపాటి కేసులతో తూతూ మంత్రంగా గడిపేస్తున్నారు.

ప్రతి మద్యం దుకాణం నుంచి సంబంధిత అధికారులకు మామూలు అందుతున్నట్లు ఆరోపణలుఉన్నాయి. దీంతో ఎన్ని బెల్ట్ దుకాణాలు ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం కోడ్ అమల్లో ఉన్నందున బెల్టు దుకాణాలను ఎంత మేర అరికడుతున్నారో ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిందే.

# దీదీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట

పశ్చిమ బెంగాల్ స్కూల్ రిక్రూట్మెంట్ స్కామ్ కేసులో మమతా బెనర్జీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. 23 వేల మందికి పైగా ఉద్యోగులను తొలగించాలని, ఈ కేసుపై సీబీఐ విచారణ చేయాలని కలకత్తా హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీం స్టే విధించింది. ఈ కేసుపై తదుపరి విచారణను మే 6వ తేదీకి వాయిదా వేసింది. కాగా హైకోర్టు తీర్పు చట్టవిరుద్ధమని సీఎం మమత మండిపడిన విషయం తెలిసిందే.

# పేదలకు భూములు ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దే

- మంత్రి కొండా సురేఖ
- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు





కొండపాక/వుదయం: పేదలకు భూములు ఇండ్లు పంచిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. సోమవారం కొండపాక, కుకునూరు పల్లి మండలాలలో మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు, జిల్లా డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి తో కలిసి కార్నర్ సమావేశాలు నిర్వహించారు. ఆయా మండలాలలో కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో బైక్ ర్యాలీతో మంత్రి సురేఖ, అభ్యర్థి నీలం మధుకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ ఎంతో చేసిందని, అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ద్వారానే మేలు జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజానీకానికి ఒరగబెట్టిందేమీ లేదన్నారు. ఇందిరాగాంధీ హయాంలోనే మెదక్ ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. దేశంలో రాష్ట్రంలో ఉద్యోగాలు ఇస్తామని బిజెపి బిఆర్ఎస్ లు ఓట్లు దండుకొని యువతను ప్రజలను మోసం చేశారని విమర్శించారు. బిఆర్ఎస్, పార్టీ నాయకులు కార్యకర్తలను బిజెపిలోకి పంపించి బిజెపి గెలిపించేలా ప్రయత్నిస్తున్నరన్నారు. బిజెపి బిఆర్ఎ ఇద్దరు ఒకటేఅన్నారు. బిజెపి వస్తే కవితను విడుదల చేసుకోవచ్చని చూస్తున్నారన్నారు. మెదక్ ఎంపీ సీటు ఇచ్చి రాహుల్ గాంధీని ప్రధానిగా చేసుకునేలా అందరూ శ్రమిస్తే పేదలందరికీ సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలలో ఐదు హామీలను వందరోజులనే సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చారన్నారు. రాబోయే రోజులలో ఉపాధి హామీకూలీలకు రూపాయల 400 కి పెంచుతామన్నారు. ఎంపీగా గెలిచిన తర్వాత ఎంపీ నిధులనుంచి కొండపాక మండల అభివృద్ధికి నిధులు ఇస్తానని నీలం మధు స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుంచి 30 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. 10 ఏళ్ల టిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజలకు కేసీఆర్ చిప్ప చేతిలో పెట్టిండు అన్నారు. రైతు రుణమాఫీ కేసీఆర్ చేయలేదని, కానీ ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు. రఘునందన్ ఎమ్మెల్యే అయిన తర్వాత దుబ్బాక నియోజకవర్గానికి నిధులు తేలేదు కానీ, ఎంపీ అయిన తర్వాత మెదక్ కు ప్రత్యేక నిధులు తీస్తానడం హాస్యస్పదం ఉందన్నారు. దేవుడు నీ పేరుతో రాజకీయం చేస్తున్నారని, దేవుడు పేరుతో రాజకీయం చేసే బిజెపి వాళ్లను ప్రజలు తరిమికొట్టాలన్నారు. ఇందిరమ్మ ప్రాతినిధ్యం వహించిన మెదక్ స్థానం నుంచి బీసీ బిడ్డ నీలం మధును ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

కార్యక్రమంలో మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, మాజీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మడపు భుంరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసరీ లింగారావు, కుకునూరుపల్లి మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతుల నరేందర్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు చింతల సాయిబాబా గౌడ్, యూత్ అధ్యక్షుడు బట్ట పరశురాములు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొమ్ము మల్లికార్జున్ మాదిగ, మండల కోఆర్డినేటర్ పంజా చిరంజీవి, టీజీకేవీఎస్ జిల్లా కార్యదర్శి పెద్దంకుల శ్రీకాంత్ గౌడ్ అడ్వకేట్, పిఎసిఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్ రావు, మాజీ సర్పంచ్ లు ఆరేపల్లి మహదేవ్, చిట్టి మాధురి, నాయకులు పంజా అఖిల్, డిజె నర్సింలు, ఆరేపల్లి భాస్కర్, సుద్దాల కర్ణకర్, బూర్గుల రాజు, బూర్గుల కనక రావు తదితరులు పాల్గొన్నారు.

# గడ్డం వంశి గెలుపు కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దాం



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి): పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు పిలుపునిచ్చారు సోమవారం మంథని నియోజకవర్గం లోని కమాన్ పూర్ మండలంలో గడ్డం వంశీ తో కలిసి శ్రీను బాబు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు కమాన్ పూర్ మండలానికి చేరుకున్న దుద్దిళ్ళ శ్రీను బాబుకు ఘన స్వాగతం పలికి అనంతరం శాలువాతో సత్కరించారు కార్యక్రమంలో శీను బాబు పలువురు టీఆర్ఎస్ పార్టీ నాయకులను కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా శీను బాబు మాట్లాడుతూ పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ గెలుపునకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతిఒక్కరూ కృషి చేయాలని దుద్దిళ్ల శ్రీనుబాబు పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి బీఆర్ఎస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలన్నారు. ఎంపీ అభ్యర్థి వంశీ మాట్లాడుతూ అందరూ తనను ఆశీర్వదిస్తే యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శన....

- అదనపు కలెక్టర్ పి రాంబాబు



జగిత్యాల ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి) నాణ్యత గల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ పి రాంబాబు తెలిపారు సోమవారం జగిత్యాల మండలం తాటి పెల్లి చలిగల్ మరి ధాన్య కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల నుండి కొనుగోలు చేసే వరి పంట నాణ్యత గల వరిని కొనుగోలు చేయాలనీ కేంద్ర ఇన్చార్జిలను ఆదేశించారు కేంద్రంలో నిర్వహిస్తున్న రిజిస్టర్ను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు కొనుగోలు కేంద్రంలో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని వేసవిగా ఉష్ణోగ్రత పెరుగుతున్న తరుణంలో నీడ ఏర్పాటు చేయాలని తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి రాంబాబు తో పాటు డిటిసిఎస్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# మాలోత్ కవిత విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలి

- జడ్పీ చైర్మన్ అంగోత్ బిందు.



బయ్యారం(వుదయం ప్రతినిధి)ఏప్రిల్ 29: బయ్యారం మండలంలోని గౌరారం ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థి మాలోతు కవిత గెలుపు కొరకు మే ఒకటవ తారీఖున బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మహబూబాబాద్ రోడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు ముఖ్య నాయకులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ కుమారి అంగోతు బిందు మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడు వలే పని చేయాలి. పార్టీకి బలం కార్యకర్తలు. వాళ్లను కాపాడుకునే బాధ్యత బిఅర్ఎస్ పార్టీ భాధ్యత అని, పార్టీ గెలుపుకోసం అందరూ సమన్వయంతో పని చేయాలి. పదేండ్లలో సాధించిన ప్రగతి ప్రజల కండ్ల ముందు ఉంది, నాలుగు నెలల్లో కాంగ్రెస్ పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది అని అన్నారు.

ఈ కార్యక్రమంలో బయ్యారం పిఎసిఎస్ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, ఎంపిటిసి వజ్జభద్రయ్య, బిఆర్ఎన్ సీనియర్ నాయకులు ఏనుగుల ఐలయ్య, మాజీ సర్పంచ్ తాటి వెంకన్న, మాజీ ఉపసర్పంచులు యాదనాల మహేశ్వరి నర్సు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు. తేజావత్ మాల్సూర్, వజ్జ లక్ష్మయ్య, వర్రే యాకుపాషా, దేవి వెంకన్న, దేవన బోయిన శ్రీను, శ్రీరామ్, శెట్టి సాంబయ్య, నిమ్మల రామారావు, బట్టు మధుకర్, లక్ష్మణ్, వీరన్న, హతి రామ్, బొర్ర శ్రీను, లచ్చు, నరేందర్, మునేందర్, ప్రసాద్. నరసింహ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# జీవన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి....

- ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ సేవాదళ్ పార్లమెంట్ ఇన్చార్జ్ గద్దె నరహరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి మాట్లాడుతూ ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండే వ్యక్తి జీవన్ రెడ్డి అని అలాంటి వ్యక్తిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటే నియోజకవర్గం అభివృద్ధి పథంలో అడుగులు వేస్తుందని జువ్వాడి నర్సింగరావు కొనియాడారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో స్వర్గీయ మాజీమంత్రి రత్నాకర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు కాంగ్రెస్కు సేవాదళ్ వెన్నుముక లాంటిదని కొనియాడారు రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ సేవాదలకు ప్రాధాన్యతనిస్తాయన్నారు అనంతరం శ్రీగద్దె నరహరి మాట్లాడుతూ కాంగ్రెస్కి అన్నివేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తూ అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు జువ్వాడి కుటుంబానికి తాను ఎల్లవేళలా రుణపడి ఉంటామన్నారు ఈ కార్యక్రమంలో మూడో వార్డు కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ సోగ్రాభి కాంగ్రెస్ నాయకులు వీరభత్తిని దశరథం కటుకం దివాకర్ వనతడుపుల వెంకటేష్ తాళ్లపల్లి శ్రీనివాస్ ఆనంద్ గౌడ్ కాంగ్రెస్ సేవాదళ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్పీ కార్యాలయ పనితీరును పరిశీలించిన ట్రైనీ కలెక్టర్



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 29( వుదయం ప్రతినిధి): నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ గరిమనరుల సోమవారం పరిశీలించారు. జిల్లా ఎస్పీ కార్యాలయనికి వచ్చి పోలీస్ శాఖ సంబంధించి వివిధ వింగ్స్ ను వాటి పనితీరును పరిశీలించారు. మొదటగా డిపిఓ పోలీసుల శాలరీస్, అలవెన్సు, మెడికల్ కి సంబంధించిన బిల్లులు మొదలగు వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిస్టిక్ క్రైమ్ రికార్డ్ బ్యూరో ఆఫీసులో జిల్లాలో జరిగే క్రైమ్ కు సంబంధించిన డాటా ఎంట్రీ ,మంత్లీ రిపోర్ట్స్ తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ శాఖలోని నూతన సాంకేతిక వ్యవస్థ గురించి ఐటీ కోర్ టీం ద్వారా పోలీసులకు నూతన సాంకేతికత పై శిక్షణ ఇచ్చే విధానం టీఎస్ కాప్ పోలీస్కు సంబంధించిన డాటా ఎంట్రీ మొదలగు విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమాండ్ కంట్రోల్ జిల్లాలోని సీసీ కెమెరాలు, తదితర వివరాలు, పోలీస్ వ్యవస్థ లో సీసీ కెమెరాల ప్రాముఖ్యత, డయల్ 100, ఎస్ బి టీం, పాస్ పోర్ట్, జిల్లా పోలీస్ హెడ్ కోటర్స్, పోలీస్ ఆయుధాల గురించి తదితర వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎస్బి సిఐ రామ్ లాల్ గారు, ఆర్ఐ నరసింహ, డి సి ఆర్ బి ఎస్ఐ సునీత తదితరులు పాల్గొన్నార

# విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



ముధోల్, ఏప్రిల్29 (వుదయం ప్రతినిధి): లోకేశ్వరం మండలంలోని రాయ్ పూర్ కాండ్లి లో నూతనంగా నిర్మించిన బిరప్ప ఆలయ విగ్రహ ప్రతిష్ఠ, కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, బాసర మండల జెడ్పిటిసి వసంత రమేష్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణను భ్రష్టు పట్టించిన కేసీఆర్



కుకునూర్ పల్లి ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి): కేసీఆర్ మన ముఖ్యమంత్రి కావడం మన దౌర్భాగ్యం

ప్రజలను మోసం చేసి కోట్లాది రూపాయలు దండుకున్నారు. ఫామ్ హౌస్ కే పరిమితమైన కేసీఆర్ హరీష్ రావు ...రాజీనామా తో సిద్ధంగా ఉండు. రాముడు పేరుతో రాజకీయాల మంత్రి కొండా సురేఖ తొమ్మిదిన్నర సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ప్రజలను మోసం చేసి కోట్లాది రూపాయలు దండుకున్నారని జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొండ సురేఖ అన్నారు. సోమవారం గజ్వేల్ నియోజకవర్గం కుకునూరు పల్లి మండల కేంద్రాల్లో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. బిఆర్ఎస్ హామీలు ఏ ఒక్కటి అమలు కాలేదని అన్ని సంవత్సరాల పాలనలో చేయకుండా ప్రజలను మోసం చేసి నాలుగు నెలల కాంగ్రెస్ పాలనపై విరుచుకు పడడం సిగ్గుచేటు అన్నారు. నాలుగు నెలల్లో ఇచ్చిన ఆరు హామీలలో ఐదు హామీలను నెరవేర్చమన్నారు. ముఖ్యమంత్రి ఎలా ఉండాలో వైయస్సార్ ను చూసి ఎలా ఉండకూడదు కేసీఆర్ చూసి తెలుసుకున్నారని అన్నారు. కాలేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టుల పేరుతో కోట్ల ఐదు రూపాయల కమిషన్లు దండుకున్న కేసీఆర్కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. అహంకారపూరితంగా వ్యవహరిస్తూ షాడో సీఎం గా కేటీఆర్ వ్యవహరించాడన్నారు. గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి శూన్యమని సీఎంగా వ్యవహరించిన తన నియోజకవర్గంలోని అభివృద్ధి కాకపోతే ఇక రాష్ట్రం ఎలా ఉంటుందని తెలుసుకోవచ్చు అన్నారు. టిఆర్ఎస్ బిజెపి రెండు ఒకటేనని లిక్కర్ కాలంలో జైలు పాలైన కవితను కాపాడుకోవడం కోసం బిజెపితో కేసిఆర్ చేతులు కలుపుతున్నాడని ఆరోపించారు. టిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామారెడ్డి భూములు కబ్జా చేసి కోట్లు గడిచాడని ఆరోపించారు కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్ల కోసం వచ్చే ఆ పార్టీలను తరిమికొట్టాలన్నారు. ఆగస్టు 15 లో రుణమాఫీ చేస్తామని హరీష్ రావు రాజీనామాతో సిద్ధంగా ఉండాలన్నారు. రిజర్వేషన్ రద్దు చేస్తే పిల్లల పరిస్థితి ఎం కావాలన్నారు. నీలం మధుని గెలిపించి బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు, మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి డిసిసిబి అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ భూమిరెడ్డి మాట్లాడారు. నాయకులు ఆంక్ష రెడ్డి, లింగారావు, శ్రీనివాస్ రెడ్డి, పోల్కంపల్లి నరేందర్, నవీన్ కుమార్, సురేందర్ రావు కందూరి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు. కొండపాక కుకునూరుపల్లి గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

# ప్రశ్నించే గొంతుక కోసం బీఆర్ఎస్కే ఓటేద్దాం కొప్పుల ఈశ్వర్ ను గెలిపిద్దాం



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి): ప్రశ్నించే గొంతుక కోసం బీఆర్ఎస్కే ఓటేద్దాం కొప్పుల ఈశ్వర్ ను గెలిపిద్దాం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు జక్కు రాకేష్ పిలుపునిచ్చారు సోమవారం మంథని నియోజకవర్గం, కాటారం మండలం అంకుశపూర్ గ్రామపంచాయితీ లోని బీఆర్ఎస్ నాయకులను ముఖ్య కార్యకర్తలను కలిసిన రాష్ట్ర యువజన నాయకుడు జక్కు రాకేష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికలు వస్తేనే కాంగ్రెసోళ్లకు పథకాలు గుర్తుకొస్తాయని, ఎన్నికల తర్వాత వాటి అమలును దాటవేస్తారని, అసెంబ్లీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను ఇంతవరకు ఎందుకు చేయలేదో ప్రజలు ఆలోచన చేయాలన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని కోరుకుందని, ఏనాడు ప్రజలకు పథకాల ఆశ చూపలేదని, ప్రజల అవసరాలను గుర్తించి పథకాలకు రూపకల్పన చేసిన చరిత్ర గత ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్ దే అని వారు అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం ఇచ్చి అరిగోస పడుతున్నామని, మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటు వేస్తే ఆగమైపోతామని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ని ఆశీర్వదించాలని, గతంలో మంత్రిగా ఈ ప్రాంతానికి ఎనలేని సేవలు చేశారని, పేద వర్గాలకు అండగా నిలచే నాయకుడు కొప్పుల ఈశ్వర్ అని అన్నారు. వారసత్వ రాజకీయాలకు స్వస్తి చెప్పాలని, మనస్సున్న మారాజు కొప్పుల ఈశ్వర్ కి అండగా నిలిచి బారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం

ముధోల్: 29ఏప్రిల్(వుదయం ప్రతినిధి): ముధోల్ మండలంలోని తరోడా, ముద్గల్, సరస్వతి నగర్ గ్రామాల్లో సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జి రావుల గంగారెడ్డి ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అత్రం సుగుణక్కకు మద్దతు తెలిపి చేతి గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో వస్తే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందన్నారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు చెప్పే మాటలు మాయమాటలని తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 6 గ్యారంటీల పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. కూలీలకు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి జరుగుతుందన్నారు. మే 13వ తేదీన ప్రతి ఒక్కరు చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆత్మ స్వరూప్, మాజీ సర్పంచ్ లు మహిబుబ్, ఆరిఫ్, హన్మంతరావు, సాహెబ్ రావు పటేల్, మనోహర్, హెూలీత్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులున్నారు.

# మోహన్ రావు పటేల్ వాహనాన్ని తనిఖీ చేసిన పోలీసులు

ముధోల్, ఏప్రిల్29 (వుదయం ప్రతినిధి): ఎన్నికల కోడ్ అమలులో భాగంగా సోమవారం సాయంత్రం లోకేశ్వరం మండలం రాయ్ పూర్ కాండ్లి నుంచి భైంసాకు తిరిగి వస్తున్న క్రమంలో దెగాం గ్రామ సమీపంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోస్లే మోహన్ రావు పటేల్ వాహనాన్ని పోలీసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మోహన్ రావు పటేల్ పోలీసుల విధులలో భాగమైన వాహన తనిఖీకి ఎటువంటి ఆటంకం తెలుపకుండా పోలీసు వారికి సహకరించినట్లు చెప్పారు. ఎన్నికల నియమావళిలో భాగంగా వాహనాలు తనిఖీ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# రేపు జరగబోవు మేడే ను విజయవంతం చేయండి

పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ వుదయం ప్రతినిధి ఏప్రిల్ 29: కార్మికుల హక్కుల కోసం రక్తాన్ని చిందించిన చారిత్రాత్మకమైన రోజైన మేడే( అంతర్జాతీయ కార్మిక దినోత్సవం) ను విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ సోమవారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. ఖమ్మం రూరల్ మండలంలోని అన్ని సిపిఐ శాఖలలో అరుణ పతాకాలను ఆవిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఎర్రజెండాల రెపరెపల నడుమ కార్యక్రమాన్ని పండుగ వాతావరణం లో జరుపుకోవాలన్నారు. కార్మికులు, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, ఆశా కార్యకర్తలు , నిర్మాణ రంగ కార్మికులు, హమాలి రంగాల కార్మికులు, ఆటో యూనియన్ కార్మికులు, ఏఐటియుసి అనుబంధ సంఘ కార్మికులు, సిపిఐ నాయకులు, శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# సినిమా



## ఆ వయసు వచ్చాకే పెళ్లి చేసుకుంటా

జాతి రత్నాలు సినిమాలో చిట్టి పాత్రలో నటించి అద్భుతమైన విజయాన్ని సూపర్ క్రేజ్ ను సంపాదించుకున్న ఫరియ అబ్దుల్లా తాజాగా ఓ ఇంటర్వ్యూ లో పాల్గొంది.అందులో భాగంగా ఈమె పెళ్లి గురించి అనేక ఆసక్తికరమైన విషయాలను చెప్పుకొచ్చింది. తాజా ఇంటర్వ్యూ లో భాగంగా ఈ బ్యూటీ మాట్లాడుతూ ... పెళ్లి విషయంలో నాకు కొన్ని ఖచ్చితమైన నిర్ణయాలు ఉన్నాయి. నేను కచ్చితంగా 30 సంవత్సరాలు దాటిన తర్వాతే పెళ్లి చేసుకుందాం అని డిసైడ్ అయ్యాను. అలాగే నేను పెద్దలు కుదిరిచిన పెళ్లి కాకుండా ప్రేమ వివాహం చేసుకుంటాను. ఎందుకు అంటే ప్రేమ ద్వారానే అవతలి వ్యక్తి గురించి అన్ని విషయాలు తెలుసుకోవచ్చు. అలా అయితేనే మన జీవితం ఎంతో ఆనందంగా ఉంటుంది. అందుకే ప్రేమించిన వ్యక్తినే పెళ్లి చేసుకుంటాను అని ఈ బ్యూటీ చెప్పుకొచ్చింది. ఇకపోతే తాజాగా ఈమె అల్లరి నరేష్ హీరో గా రూపొందిన ఆ ఒక్కటి అడక్కు అనే సినిమాలో హీరోయిన్ గా నటించింది. చాలా సంవత్సరాల తర్వాత అల్లరి నరేష్ నటించిన ఫుల్ లెన్త్ కామెడీ ఎంటర్టైనర్ మూవీ కావడంతో ఈ సినిమాపై తెలుగు సినీ ప్రేమికులు మంచి అంచనాలు పెట్టుకున్నారు. ఈ మూవీ మే 3 వ తేదీన థియేటర్ లలో విడుదల కానుంది. ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడడంతో ప్రస్తుతం ఈ మూవీ యూనిట్ వరస ఇంటర్వ్యూ లలో , టీవీ షో లలో పాల్గొంటూ ఈ మూవీ ని ప్రమోట్ చేస్తూ వస్తున్నారు. ఇకపోతే ఫరియా కూడా జాతి రత్నాలు మూవీ తర్వాత అనేక సినిమాలలో నటించినప్పటికీ ఏ మూవీ కూడా ఆ స్థాయి విజయాన్ని అందుకోలేదు. దానితో ఈ బ్యూటీ కూడా ఈ సినిమాపై బోలెడన్ని ఆశలు పెట్టుకుంది. మరి ఈ సినిమా ఫెరియా కి ఏ స్థాయి విజయాన్ని అందిస్తుందో చూడాలి.



## అంచనాలు పెంచుకుంటున్న రజినీ ఫ్యాన్స్?

జైలర్ మూవీతో తిరిగి సూపర్ ఫాంలోకి వచ్చిన సూపర్ స్టార్రజినీకాంత్ తన తరువాత సినిమా కూలీతో డబుల్ ఎనర్జీతో కనిపిస్తున్నారు. లోకేష్ కనకరాజ్ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న కూలీ మూవీ నుంచి రీసెంట్ గా వచ్చిన టీజర్ చూస్తే రజినీ కాంత్ తో లోకేష్ కనగరాజ్ మరో సూపర్ హిట్ ఇచ్చేందుకు రెడీగా ఉన్నాడని అనిపిస్తుంది.లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ తో ముడిపడే ఈ కూలీ సినిమా ఉంటుందా లేదా అన్నది తెలియాల్సి ఉంది. అయితే లోకేష్సినిమా అనే విషయం పక్కన పెడితే కూలీ సినిమా మీద జైలర్ ఇంపాక్ట్ ఎంతవరకు ఉంటుంది అని సూపర్ స్టార్రజినీకాంత్ ఫ్యాన్స్ ఎగ్జైట్ అవుతున్నారు.ఒక స్టార్ హీరోసినిమా సూపర్ హిట్ పడితే ఆ సినిమాకి సంబంధించి ఇంపాక్ట్ అనేది తరువాత సినిమా మీద ఉంటుంది. జైలర్ మూవీతో నెల్సన్ సూపర్ స్టార్ ఫ్యాన్స్ ఆయన్ను ఎలా చూడాలని అనుకుంటున్నారో అలా చూపించాడు. జైలర్ మూవీరజినీకాంత్ ఫ్యాన్స్ ఆకలి తీర్చేసింది. అయితే ఆ తర్వాత కూలీగా వస్తున్న లోకేష్ కనగరాజ్ రజినీ కాంత్ ని డిఫరెంట్ గా చూపించే ప్రయత్నం చేయాల్సి ఉంటుంది.జైలర్ మూవీతో రజినీ మేనరిజం స్టైల్ మొత్తం వాడేశాడు నెల్సన్.కాబట్టి లోకేష్ చేస్తే ఏదైనా కొత్తగా చేయాల్సి ఉంటుంది. అయితే కూలీ సినిమా టీజర్ చూసిన ఆడియన్స్ ఇది లోకేష్ రెగ్యులర్ కమర్షియల్ సినిమా లాగా ఉందని చెబుతున్నారు. ప్రస్తుతం రజినీకాంత్ నటిస్తున్న వేటయ్యన్ ఈ దసరాకి విడుదల కాబోతుంది. ఆ సినిమా తర్వాత లోకేష్ కనగరాజ్ తో చేస్తున్న కూలీ వస్తుంది. కూలీ సినిమా టీజర్ లో జైలర్ రిఫరెన్స్ లు బాగా కనిపిస్తున్నాయి.లోకేష్ ఈ విషయంలో జాగ్రత్త పడకపోతే మాత్రం కూలీ కాదు ఇది జైలర్ 2 సినిమా అని అనుకుంటారు.ఇక కూలీ సినిమా గోల్డ్ మాఫియా బ్యాక్ డ్రాప్ తో భారీ యాక్షన్ సినిమాగా వస్తుందని అర్థమవుతుంది. ఇంకా అంతేకాదు రజినీ ఒకప్పటి డైలాగ్ ని మళ్లీ ఈ మూవీలో పెట్టి సర్ ప్రైజ్ చేశాడు.

## నా డ్రీమ్ రోల్ అదే..

### నెటిజన్‌కు మలబార్ సోయగం మాళవిక మోహనన్ రిప్లై



సోషల్ మీడియాలో మలబార్ సోయగం మాళవిక మోహనన్ క్రేజ్ ఏ రేంజ్‌లో ఉంటుందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఎప్పటికప్పుడు హాట్ హాట్ లుక్స్‌తో నెటిజన్లను కట్టిపడేస్తుంటుంది. ఈ నెట్టింట ఏదైనా పోస్ట్ పెట్టిందంటే చాలు.. లైక్స్, కామెంట్ల వర్షం కురుస్తుంటుంది. మాళవిక మోహనన్ ప్రస్తుతం తెలుగులో ప్రభాస్–మారుతి కాంబోలో వస్తున్న హార్రర్ కామెడీ ప్రాజెక్ట్ రాజాసాబ్‌లో ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. తాజాగా ఈ భామ సెషన్‌లో పాల్గొంది. ఈ సందర్భంగా ఫాలోవర్లు, అభిమానులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిచ్చింది. మీకు ఎలాంటి డ్రీమ్ రోల్‌లో నటించాలని ఉందని ఓ నెటిజన్ అడిగాడు. దీనికి మాళవిక స్పందిస్తూ.. నేను గ్యాంగ్‌స్టర్ పాత్రలో నటించాలనుకుంటున్నా. ఓ యువతిని కూల్ గ్యాంగ్‌స్టర్ పాత్రలో చూడటం ఆసక్తికరంగా ఉంటుంది. నిజమేనా..? ఇప్పుడు నేను యాక్షన్ సీక్వెన్సుల్లో ప్రత్యేకంగా శిక్షణ కూడా తీసుకున్నా. యాక్షన్ పార్టుకు సంబంధించి నన్ను మరింత ఎలివేట్ చేసుకోవడం ఫన్‌గా ఉంటుందని ట్వీట్ చేసింది మాళవిక మోహనన్. ఈ ట్వీట్‌తో మాళవిక మోహనన్ నుంచి రాబోయే రోజుల్లో మరిన్ని యాక్షన్ సినిమాలు వస్తాయని అర్థమవుతోంది. మరి ఈ భామ కోసం ఎవరైనా దర్శకనిర్మాతలు యాక్షన్ ఓరియెంటెడ్ సబ్జెక్టులు పట్టుకొస్తారా..? అనేది రానున్న రోజుల్లో తెలుస్తుంది. మాళవిక ప్రస్తుతం విక్రమ్ హీరోగా నటిస్తోన్న తంగలాన్‌లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ భామ పోర్చుగల్ వెకేషన్ (%ూశీతీబస్త్రుశ్రీ ఝుఎఙఉశీఅ%)లో అందమైన ఐలాండ్ ప్రాంతంలో బ్లాక్ షాట్ డ్రెస్‌లో స్టైలిష్ గాగుల్స్ పెట్టుకుని దిగిన త్రోబ్యాక్ స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.




## నాగచైతన్య తండేల్‌కు సూపర్ క్రేజ్..

టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా ప్రాజెక్ట్ తండేల్ చందూ మొండేటి దర్శకత్వంలో నాగచైతన్య 23 ప్రాజెక్టుగా తెరకెక్కుతోంది. రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో కోలీవుడ్ భామ సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. తండేల్ నుంచి లాంఛ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో చైతూ మత్స్యకారుడిగా మాస్ లుక్‌లో కనిపిస్తూ క్యూరియాసిటీతోపాటు అంచనాలు అమాంతం పెంచేస్తున్నాడు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. తండేల్ డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్‌ను పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్ దక్కించుకుంది. తాజా సమాచారం ప్రకారం తండేలా స్ట్రీమింగ్ రైట్స్‌కు రూ.40 కోట్లకు సొంతం చేసుకున్నారు. ఇది చైతూ ఓటీటీ కెరీర్‌లోనే అత్యధికం కావడం విశేషం. తండేల్‌లో సాయిపల్లవి పోషిస్తున్న సత్య పాత్ర ఇంట్రడక్షన్ వీడియో నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ మూవీలో సాయిపల్లవి కథానుగుణంగా శ్రీకాకుళం అమ్మాయిగా కనిపించనుంది. తండేల్ డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈ మూవీలో చైతూ అనుకోకుండా పాకిస్థాన్ పాక్ ప్రాదేశిక జలాల వెంబడి అరెస్టైన మత్స్యకారుడి పాత్రలో కనిపించబోతున్నట్టు ఇన్‌సైడ్ టాక్. తండేల్ 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా తెరకెక్కుతోంది. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. టాప్ బ్యానర్ గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. నాగచైతన్య–చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

# మద్యం ఏరులై పారిస్తున్నాడు

-మొదటి పేజి తరువాయి

టీడీపీ శ్రేణుల వేదన తనకు అర్థమైందని అన్నారు. టీడీపీ నేతలు, కార్యకర్తలు వారి బాధను నేరుగా తనతో పంచుకోకపోయినా... వారి మనసులో బాధను అర్థం చేసుకుని, నేరుగా రాజమండ్రి జైలు వద్దకు వెళ్లి చంద్రబాబుకు మద్దతు తెలిపానని వివరించారు. అందరూ భయపడుతున్న రోజుల్లో తాను వెళ్లి చంద్రబాబును కలిశానని గుర్తుచేశారు. "నాలుగు దశాబ్దాల పాటు పార్టీ నడిపిన వ్యక్తి, వర్మ గారి వంటి బలమైన నాయకులు ఉన్న పార్టీ, నాలుగు దశాబ్దాలుగా బలమైన కార్యకర్తలు, తెలుగు మహిళలు ఉన్న పార్టీ, రాష్ట్రానికి సేవలు చేసిన పార్టీ టీడీపీ. ప్రతి పార్టీ పాలనలో తప్పొప్పులు, విభేదాలు ఉంటాయి.

అవన్నీ ప్రజాస్వామ్యబద్ధంగా పరిష్కరించుకోవాలి కానీ, చంద్రబాబు వంటి నాయకుడ్ని తీసుకెళ్లి 53 రోజులు జైల్లో కూర్చోబెట్టారు. పెట్టినోడు ఎవడు... ఐదు సంవత్సరాలుగా బెయిల్ మీదున్న వ్యక్తి! ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఐదేళ్లుగా బెయిల్ మీదున్నాడు. అతడిపై 30 కేసులు ఉన్నాయి.

మద్యాన్ని నిషేధిస్తానని చెప్పి, మద్యం ఏరులై పారిస్తున్నాడు. రూ.60 ఉండే క్వార్టర్ ఇప్పుడు రూ.200 పలుకుతోంది. రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తూ ఆరోగ్యాన్ని పాడుచేస్తున్నాడు. అధికారంలోకి రాగానే ఈ విధానం మార్చేస్తాం. వచ్చేది కూటమి ప్రభుత్వమే.

అడగనిదే అమ్మయినా పెట్టదంటారు... అందుకే టీడీపీ కార్యకర్తలను, జనసేన మద్దతుదారులను, బీజేపీ శ్రేణులను అడుగుతున్నా... నేను పిఠాపురం నుంచి జనసేన పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను... నాకు మీ విలువైన ఓటును గాజు గ్లాసు గుర్తుపై వేసి భారీ మెజారిటీతో గెలిపించండి.

పిఠాపురంలో వర్మ గారి సహకారం మరువలేనిది. కూటమి



ప్రభుత్వం అధికారంలోకి రాగానే నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్నా ఇద్దరం కలిసి పరిష్కరిస్తాం. చంద్రబాబు గారు చెప్పారు... క్షత్రియ కోటాలో వర్మ గారికి ఎమ్మెల్సీ ఇస్తామన్నారు... ఆ దిశగా నేను కూడా కృషి చేస్తాను" అని పవన్ కళ్యాణ్ వివరించారు.

**నవ్వుతూ ఉండే ఆ తండ్రి లేని బిడ్డ ఫొటో మనకెందుకు?: పవన్ కళ్యాణ్**

జనసేనాని పవన్ కళ్యాణ్ ఉంగుటూరు నియోజకవర్గం గణపవరంలో వారాహి విజయభేరి సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, స్థానిక ఎమ్మెల్యే పుప్పాల వాసుపై ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే అయి ఉండి సొంత ఇంటికే దారి వేయించుకోలేని వ్యక్తి... మన దారులు ఏం పూడ్చుతాడు, మన రోడ్లు ఏం వేస్తాడు? అంటూ పవన్ విమర్శించారు.

ఆయనకు పేకాట క్లబ్బులు నడపాలని సరదా ఉంటే అందుకు నేనేం కాదనను... ఆయన పేకాట క్లబ్బులు బాగా నడిపినందుకు రూ.30 లక్షల కారు కూడా ఇచ్చారంట! అని పవన్ వ్యాఖ్యానించారు. మనకేం కావాలి... పేకాట క్లబ్బులు కావాలా? డీఎస్సీ నోటిఫికేషన్ కావాలా? పేకాట క్లబ్బులు కావాలా? ఉపాధి అవకాశాలు కావాలా? ఇది పేకాట ప్రభుత్వం అంటూ మండిపడ్డారు. జగన్ నాయకత్వంలో ఏవైనా అభివృద్ధి చెందాయా అంటే అవి పేకాట క్లబ్బులు, ఇసుక దోపిడీ, మద్యం మాత్రమేనని అన్నారు. వైసీపీ ఓడిపోయే పార్టీ అని, ఓడిపోయే పార్టీ గురించి ఎక్కువ మాట్లాడనక్కర్లేదని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

"ఏపీలో గజం స్థలం ఉన్నవాళ్లయినా సరే... సెంటు భూమి ఉన్నవాళ్లయినా సరే... చాలా జాగ్రత్తగా ఉండాలి. దున్నని భూమి అంతా జగన్ దే అయిపోతుంది. దున్నిన భూమి మీద మీకు అధికారం ఉండదు. మీరు ఉండని స్థలాలన్నీ వైసీపీవి, జగన్ వి అయిపోతాయి. మీరు ఉన్న స్థలాలను కూడా తాకట్టు పెట్టేస్తాడు. వైసీపీకి ఓటేశారంటే మీ ఆస్తులను మీరే పెట్రోల్ పోసి తగలబెట్టినట్టే.

మన భూమికి సంబంధించిన ఒరిజినల్ పత్రాలు వాళ్ల దగ్గర పెట్టుకుంటారట. ప్రజలకు మాత్రం జిరాక్స్ కాపీలు ఇస్తారట. మీరు గమనించండి... భారతదేశ పాస్ పోర్టు మీద నరేంద్ర మోదీ గారి బొమ్మ ఉండదు. భారత రాజ్యాంగం తాలూకు, మనకు కనిపిం మూడు సింహాల రాజముద్ర ఉంటుంది. కానీ మన ఆస్తి పత్రాల మీద జగన్ బొమ్మ ఎందుకు... దరిద్రంగా! ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాజముద్ర ఉండాలి. నవ్వుతూ ఉండే ఆ తండ్రి లేని బిడ్డ ఫొటో మనకెందుకు? తిరిగి కూటమి ప్రభుత్వం రాగానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాజముద్రతో పునరుద్ధరిస్తాం" అంటూ పవన్ కళ్యాణ్ వివరించారు.

# అన్ని వర్గాలను మోసం చేసిన ఘనత చంద్రబాబుది

-మొదటి పేజి తరువాయి

ప్రజలతోనే ఉంన్నారు. ఈ ఎన్నికలు రాబోయే ఐదేళ్లకు ప్రజల ఇంటి అభివృద్ధిని నిర్ణయించేవన్నారు. పేదల తలరాతలను నిర్ణయించేవని చెప్పారు. వైఎస్ జగన్‌కు ఓటేస్తే పథకాలన్నీ కొనసాగుతాయని.. పొరపాటున చంద్రబాబుకు ఓటు వేస్తే పతకాలన్నీ ఆగిపోతాయని తెలిపారు.

చంద్రబాబు తనను ఒక బచ్చా అంటున్నాడని, పోయేకాలం వచ్చినప్పుడు విలన్లందరికీ హీరోలు బచ్చాలుగానే కనిపిస్తారని అన్నారు. నేను బచ్చా అయితే... నన్ను చూసి చంద్రబాబు ఎందుకు భయపడుతున్నాడు? నేను బచ్చా అయితే... నన్ను ఎదుర్కొనేందుకు ఎందుకు పొత్తులు పెట్టుకున్నాడు? అని సీఎం జగన్ ప్రశ్నించారు. నువ్వు నన్ను బచ్చా అంటున్నావు... కానీ నేను ఎన్నికలకు ఒంటరిగా వచ్చి ధైర్యంగా పోరాడుతున్నా అని స్పష్టం చేశారు. చంద్రబాబు అంత పుడింగి అయితే పొత్తులు లేకుండా సింగిల్ గా రావొచ్చు కదా అని సవాల్ విసిరారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ఏం చేశాడో కూడా చెప్పుకోలేకపోతున్నాడని, చంద్రబాబు అంటే గుర్తుకువచ్చే పథకం ఒక్కటైనా ఉందా అని సీఎం జగన్ విమర్శించారు. నేను అమ్మ ఒడి, పెన్షన్లు, ఆసరా, చేయూత, వాహనమిత్ర వంటి పథకాలు తెచ్చాను... అలాంటివి నువ్వు ఎందుకు చేయలేకపోయావు? అని చంద్రబాబును ప్రశ్నించారు.

గత ఎన్నికల్లో తమ మేనిఫెస్టోలో చెప్పిన వాటిలో 99 శాతం అమలు చేశామని, అంతకుముందు చంద్రబాబు రుణమాఫీ చేస్తానని చెప్పాడు... చేశాడా? అని నిలదీశారు. ప్రజల్లో విశ్వసనీయత ఉన్న మీ బిడ్డ ప్రభుత్వంపై విలువలు లేని ఈ చంద్రబాబు ఎలా నోరుపారేసుకుంటున్నారో చూడండి అంటూ సీఎం జగన్ పొన్నూరు సభలో వ్యాఖ్యానించారు.

"మీ బిడ్డ ఒంటరిగా వస్తున్నాడు. మీ బిడ్డను ఓడించడానికి చంద్రబాబు, ఆయనకు మద్దతుగా రెండు జాతీయ పార్టీలు, ఒక దత్తపుత్రుడు, ఒక వదినమ్మ, ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5 చేతులు కలిపాయి. వీళ్లలో ఎవరికీ పేదలకు మంచి చేసిన చరిత్ర లేదు. వీళ్లు ఒక కూటమిగా తయారై, ప్రతి ఇంటికీ మంచి చేసిన మీ జగన్ పై యుద్ధం చేస్తున్నారు. మీ బిడ్డ నమ్ముకున్నది ప్రజలనే. నా పొత్తు ప్రజలతోనే" అని సీఎం జగన్ పేర్కొన్నారు.

సీఎం జగన్ పూర్తి ప్రసంగం

విశ్వసనీయత ఉన్న ఈ ప్రభుత్వం మీద విలువలు లేని చంద్రబాబు ఎలా నోరుపారేసుకుంటున్నారో వింటున్నారు



కదా 14 ఏళ్ల ముఖ్యమంత్రి ఉన్నప్పుడు ఏం చేశాడో చెప్పకుండా జగన్‌ను తిడుతున్నాడు చంద్రబాబు నన్ను ఒక బచ్చా అంటున్నాడు పోయేకాలం వచ్చినప్పుడు విలన్‌లందరికీ హెూరో బచ్చాలనే కనిపిస్తాడుల నువ్వు బచ్చా అంటున్న నేను ఎన్నికల్లో ఒంటరిగా నిలబడి ధైర్యంగా పొరాడుతున్నా 14 ఏళ్లు సీఎంగా ఉన్న చంద్రబాబు ఏం చేశాడో చెప్పుకోలేకపోతున్నాడు చంద్రబాబు పేరు చెబితే గుర్తు వచ్చే ఒక్కమంచి పథకం అయినా ఉందా?1 4 ఏళ్ళ ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు ప్రజలకు తాను చేసిన మేలు చెప్పి ఓట్లు ఎందుకు అడగలేకపోతున్నాడు? మూడుసార్లు ముఖ్యమంత్రిగా చ్చేశా అని చెప్పే చంద్రబాబు పేదవాళ్లకు చేసిన ఒక్కటంటే ఒక్క మంచి అయినా ఉందా? బచ్చా అంటున్న జగన్‌ను చూసి.. బాబు ఎందుకు బయపడుతున్నాడు? బచ్చాను ఎదుర్కొనేందుకు ఇన్ని పార్టీలతో పొత్తు ఎందుకు? చంద్రబాబు పుడింగి అయితే పొత్తులెందుకు? అమ్మ ఒడి, చేయూత, ఆసరా, సున్నావడ్డీ, ఈబీసీ నేస్తం, వాహనమిత్ర, పెన్షన్ వంటి పథకాలు నువ్వు ఎందుకు చేయలేదు? ఐదేళ్లలో నేను అమలు చేసిన పథకాలనే అమలు చేస్తానని ఎందుకు చెబుతున్నావు? రుణమాఫీ చేస్తానన్నాడు చేశాడా? గత మేనిఫెస్టోలో చెప్పినవి 99 శాతం హామీలు అమలు చేశాం లంచాలు, వివక్ష లేకుండా రూ. 2 లక్షల 70 వేల కోట్లు అందించాం నాడు-నేడుతో విద్యా, వైద్య రంగంలో మార్పులు తీసుకొచ్చాం.

31 లక్షల ఇళ్ల పట్టాలు,. 22 లక్షల ఇళ్ల నిర్మాణం ఈ 58 నెలల కాలంలోనే జరిగింది. నా కేబినెట్‌లో 68శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఉన్నారు. 58 నెలల్లోనే 2 లక్షల 31 వేల ఉద్యోగాలిచ్చాం 200 స్థానాల్లో 100 టికెట్లు నా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకే ఇచ్చా

**పేదల భవిష్యత్తు మరో రెండడుగులు ముందుకు వేసేలా 2024 మేనిఫెస్టో.**

చంద్రబాబుకు ఓటేస్తే చంద్రముఖి మళ్లీ లేస్తుందన్న జగన్

వైసీపీకి ఓటు వేస్తేనే అన్ని సంక్షేమ పథకాలు కొనసాగుతాయని ముఖ్యమంత్రి జగన్ అన్నారు. చంద్రబాబుకు ఓటు వేస్తే అన్ని పథకాలు ఆగిపోతాయని చెప్పారు. 2014 ఎన్నికల్లో ఇదే కూటమి దొంగ హామీలతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. చంద్రబాబును నమ్మితే ప్రజల జీవితాలు 'గోవిందా.. గోవిందా' అని అన్నారు. అన్ని వర్గాలను మోసం చేసిన ఘనత చంద్రబాబుదని విమర్శించారు. అనకాపల్లి జిల్లా చోడవరంలోని కొత్తూరు జంక్షన్ సభలో ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేశామని జగన్ తెలిపారు. చంద్రబాబు, దత్తపుత్రుడు, రామోజీరావు, నోటాకు వచ్చినన్ని సీట్లు కూడా రాని కాంగ్రెస్ పార్టీ... వీళ్లందరితో మనం యుద్ధం చేయబోతున్నామని చెప్పారు. మరో రెండు వారాల్లో జరగబోతున్న కురుక్షేత్ర యుద్ధానికి సిద్ధమా అని ప్రశ్నించారు. ఈ ఎన్నికలు జగన్, చంద్రబాబు మధ్య కాదని... పేదలకు, చంద్రబాబుకు మధ్య జరుగుతున్న ఎన్నికలని చెప్పారు. ఈ ఎన్నికలు కేవలం ప్రజా ప్రతినిధులను ఎన్నుకునేందుకు మాత్రమే కాదని... ఇవి పేదల భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలని అన్నారు. చంద్రబాబుకు ఓటు వేస్తే చంద్రముఖి మళ్లీ లేస్తుందని... రక్తం తాగేందుకు తలుపు తడుతుందని చెప్పారు.

మేనిఫెస్టోలోని ఒక్క హామీని కూడా నెరవేర్చని చంద్రబాబుకు మళ్లీ ఓటు ఎందుకు వేయాలని జగన్ ప్రశ్నించారు. పిల్లలకు మంచి చదువులు కావాలన్నా, మన వ్యవసాయం, ఆసుపత్రులు మెరుగుపడాలన్నా, వాలంటీర్లు మన ఇంటికి రావాలన్నా ఫ్యాన్ గుర్తు మీద బటన్ నొక్కాలని అన్నారు. 175కి 175 అసెంబ్లీ స్థానాలు, 25కి 25 ఎంపీ స్థానాలు వైసీపీకి వస్తాయని... తగ్గేదే లేదని చెప్పారు.

మంచి చేసిన ఫ్యాన్ ను ఇంట్లో ఉండాలని, చెడు చేసిన సైకిల్ ఇంటి బయట ఉండాలని జగన్ అన్నారు. తాగేసిన టీ గ్లాసు సింక్ లో ఉండాలని చెప్పారు. రాబోయే ఎన్నికలు మన భవిష్యత్తును నిర్ణయిస్తాయని అన్నారు. ఇంట్లో వాళ్లతో కూర్చొని, చర్చించి ఓటేయాలని సూచించారు. ఓటు వేసేముందు ఆలోచించాలని చెప్పారు.

## అమరావతిని... భ్రమరావతి చేశారు..

-మొదటి పేజి తరువాయి



అభివృద్ధి జరిగిందా అని ప్రశ్నిచారు. ఈ పదేళ్లలో పట్టుమని పది పరిశ్రమలన్న రాష్ట్రానికి వచ్చాయా అని నిలదీశారు. మన బిడ్డలకు ఉద్యోగాలు వచ్చాయా...? అని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌ను టీడీపీ అధినేత చంద్రబాబు సింగపూర్ చేస్తానన్నారని.. కానీ అమరావతి కాస్తా భ్రమరావతి అయిందని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డికి ఒక రాజధాని సరిపోలేదని.. మూడు రాజధానులు కావాలన్నారని.. చివరకు ఏపీకి గుండు సున్నానే మిగిల్చారని షర్మిల ఎద్దేవా చేశారు.

# కూటమి డిపాజిట్లు గల్లంతవ్వడం ఖాయం

**తాడేపల్లి:** వాలంటీర్ల సేవలను అడ్డుకున్నది చంద్రబాబేనని, పెన్షన్లు ఇవ్వకుండా కుట్ర చేశారని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. ఆయన తాడేపల్లిలో సోమవారం మీడియాతో మాట్లాడారు. "వాలంటీర్ల ద్వారా ఇంటింటికీ పెన్షన్లు అందించాం. ప్రతి ఇంటికి వాలంటీర్లు పౌరసేవలందించారు. తనపై వ్యతిరేకత వస్తుందనే భయంతో వాలంటీర్లపై చంద్రబాబు మాట మార్చారు. వాలంటీర్ల సేవలను అడ్డుకుని బాబు ఏం సాధించారు?. ఈసీ నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చాయి. ఎల్లో మీడియాలో దుష్ప్రచారాలు చేయించడమే బాబు పని. చంద్రబాబు ఏజెంట్ ఢిల్లీలో కూర్చుకున్నాడు. ..చంద్రబాబు లెటర్లు రాసి, ఫిర్యాదులు చేయిస్తున్నాడు. అధికారులపై లేనిపోని దుష్ప్రచారాలు చేయిస్తున్నాడు. చంద్రబాబు మనిషి జన్మ ఎలా ఎత్తాడో అర్థం కావటం లేదు. సీఎం జగన్‌ను తిట్టడమే చంద్రబాబు పనిగా పెట్టుకున్నాడు. బ్లూ కలర్ ఎక్కడ కనిపించినా చంద్రబాబుకు పీడ కలలు వస్తాయి. ..పెన్షనర్ల పరిస్థితికి చంద్రబాబే కారణం. చంద్రబాబు హయాంలో పెన్షన్ల కోసం అవస్థలు పడ్డారు. చంద్రబాబు ఏనాడు సరిగ్గా పెన్షన్లు అందించలేదు. పెన్షనర్ల ఉసురు చంద్రబాబుకు తగులుతుంది. చంద్రబాబు, ఆయన ముఠా కారణంగా పెన్షనర్లకు అవస్థలు. .. 2014-2019 మధ్య ఏం జరిగిందనేది ప్రజలు మరచిపోలేదు. పెన్షనర్ల శాపాలు చంద్రబాబుకు తగులుతాయి. కులాల మధ్య చిచ్చు పెట్టే అలవాటు చంద్రబాబుకు, ఆయన దత్తపుత్రుడికి ఉంది. కూటమి డిపాజిట్లు గల్లంతవ్వడం ఖాయం.

.. ప్రభుత్వం మీద, వ్యవస్థల మీద అడ్డగోలుగా చంద్రబాబు మాట్లాడుతున్నాడు. చంద్రబాబు బాధ్యత గల వ్యక్తిగా వ్యవహరించటం లేదు. ఈ దేశంలో ఉండే అర్హత చంద్రబాబు కోల్పోయాడు. సీఎం జగన్ చుక్కల భూముల సమస్యను పరిష్కరించారు. చంద్రబాబు ఏ రోజు ఏం మాట్లాడుతారో తెలియదు" అని సజ్జల ధ్వజమెత్తారు.

మేం ఏం చేయాలో చెప్పడానికి ఈయన ఎవరు?: చంద్రబాబుపై సజ్జల ఫైర్ మే 1న ఇళ్ల వద్దనే పెన్షన్లు ఇవ్వాలంటూ టీడీపీ అధినేత చంద్రబాబు చేసిన డిమాండ్ పట్ల ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రెస్ మీట్ పెట్టి స్పందించారు. పట్టుబట్టి మరీ వాలంటీర్లను పెన్షన్ల పంపిణీకి దూరం చేశాడంటూ చంద్రబాబుపై మండిపడ్డారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఎన్నికల సంఘం అడిగిందని, దాంతో సచివాలయాలకు రాగలిగేవారు రావొచ్చని, రాలేనివారికి ఇంటివద్దనే పెన్షన్లు ఇచ్చే ఏర్పాటు చేశామని వెల్లడించారు. వీలైనంత త్వరగా పెన్షన్లు అందించేందుకు ఈ ఏర్పాట్లు చేశామని తెలిపారు. అయితే, అప్పటికే తన మీద వ్యతిరేకత వస్తోందని భయపడిన చంద్రబాబు... 1 లక్ష 20 వేల మంది సచివాలయ ఉద్యోగులు ఉన్నారని, వారితో ఇంటింటికీ పంపిణీ చేయించొచ్చు కదా అని కొత్త బాణీ అందుకున్నారని సజ్జల ఆరోపించారు.

## జనసేన పార్టీ స్థాపించిన తర్వాతే పవన్ ఆస్తులు బాగా కొనుగోలు చేశారు: పోతిన మహేశ్

**ఇటీవల జనసేనను వీడి వైసీపీలో చేరిన పోతిన వెంకట మహేశ్**

**పవన్ కళ్యాణ్ పై మరోసారి విమర్శనాస్త్రాలు**

**పవన్ అఫిడవిట్ నిండా పచ్చి అబద్ధాలేనని ఆరోపణ**

**ఐటీ అధికారులు విచారణ చేయాలంటూ వ్యాఖ్యలు**



విజయవాడ పశ్చిమ టికెట్ దక్కకపోవడంతో జనసేన పార్టీకి గుడ్ బై చెప్పి వైసీపీలో చేరిన పోతిన వెంకట మహేశ్ మరోసారి పవన్ కళ్యాణ్ పై ధ్వజమెత్తారు. పవన్ కళ్యాణ్ ఎన్నికల అఫిడవిట్ నిండా పచ్చి అబద్ధాలు, మోసాల చిట్టా ఇచ్చారని అన్నారు. 2014లో జనసేన పార్టీ పెట్టిన తర్వాతే పవన్ కళ్యాణ్ ఆస్తులు బాగా కొనుగోలు చేశారని, ఆయనకు సినిమా రంగం కంటే రాజకీయ రంగమే బాగా కలిసొచ్చినట్టుగా అర్థమవుతోందని పేర్కొన్నారు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత బాగా లాభాలు వచ్చాయని, చంద్రబాబు ఇచ్చిన ప్యాకేజితో ఆస్తులు కొనుగోలు చేసినట్టు స్పష్టమవుతోందని పోతిన మహేశ్ వివరించారు. పవన్ కళ్యాణ్ నటించిన గత 4 చిత్రాల్లో రెండు ఫెయిల్ అయ్యాయని, రెండు యావరేజిగా ఆడాయని తెలిపారు. అఫిడవిట్ లో ఆస్తుల విలువ రూ.90 కోట్లు అని చూపించారని, కానీ మార్కెట్ రేటును ఎక్కడా చూపించలేదని ఆరోపించారు. అసలు రేటుకు ఒక లక్ష, రెండు లక్షలు కలిపి చూపించారని... మార్కెట్ రేటు ప్రకారం ఆ ఆస్తుల విలువ రూ.400 కోట్ల నుంచి రూ.450 కోట్ల వరకు ఉంటుందని అన్నారు. ఆయన విద్యార్హత టెన్త్ క్లాస్ అనేది కూడా వివాదాస్పదమేనని పోతిన మహేశ్ వెల్లడించారు. ఓ ఆస్తి విషయంలో గిఫ్ట్ ఫ్రమ్ మదర్ అని రాశారని, మరి వారి తల్లి గారు ఇచ్చారా, లేక దత్తత తల్లి ఇచ్చారా అనేది స్పష్టత లేదని తెలిపారు. "వారి తల్లి గారికి పెన్షన్ చాలా తక్కువ వస్తుంది... గతంలో జనసేన పార్టీకి ఆమె రూ.4 లక్షలు ఇచ్చినప్పుడు పెద్ద ఎత్తున చెప్పుకున్నారు. ఇప్పుడు రూ.4 కోట్ల ఆస్తిని అది కూడా మంగళగిరిలో కొన్నారట... దీనిపై కూడా ఆయన స్పష్టత ఇవ్వాలి. ఆయన ఆదాయం రూ.114 కోట్లు, కట్టిన పన్ను రూ.67 కోట్లు, ఇచ్చిన విరాళాలు రూ.20 కోట్లు పోతే... మిగిలిన రూ.20 కోట్లతో రూ.90 కోట్ల విలువైన ఆస్తులు ఎలా కొన్నారో చెప్పాలి. సినిమాలకు తీసుకున్న అడ్వాన్స్ లను కూడా అప్పులుగా చూపించిన అపర మేధావి ఆయన. ఆయన ఆర్థిక మోసాలకు పాల్పడినట్టు చాలా స్పష్టంగా అర్థమవుతోంది. అందుకే అఫిడవిట్ మొత్తాన్ని ఒకసారి ఆదాయ పన్ను అధికారులు తనిఖీ చేయాలి. తేడా వస్తే శిక్ష కూడా వేయాలి" అని పోతిన మహేశ్ వ్యాఖ్యానించారు.

## జగన్ బటన్ నొక్కుతానని ఐదేళ్లు నాటాకాలాడారు

-మొదటి పేజి తరువాయి

వ్యక్తం చేశారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఏపీ సర్వనాశనమైందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. రైతు కూలీలు దీనావస్థలో ఉన్నారని చెప్పుకొచ్చారు. హార్టికల్చర్‌ను నిర్వీర్యం చేశారని చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ అధికారంలోకి వస్తే మసీదులు కూల్చి వేస్తామని వైసీపీ నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మసీదులు నిర్మించిన పార్టీ టీడీపీ అని.. ముస్లింలకు సంక్షేమ పథకాలు ఇచ్చామని గుర్తుచేశారు. టీడీపీ హయాంలో ముస్లింలకు ఎప్పుడూ అన్యాయం జరగదన్నారు. రాష్ట్రంలో దొంగలు పడ్డారని.. మే 13న వారిని పట్టుకోవడానికి సిద్ధమా అని అడిగారు. పిట్ట కథలు, కట్టుకథల మంత్రికి కాలం చెల్లిందని చంద్రబాబు విమర్శించారు.

**బుగ్గన చేసిన అప్పు ఎవరూ కడతారు..**

ఆయనకు రాజకీయ సన్యాసం తప్పదని హెచ్చరించారు. హరికథలు చెప్పే మంత్రి వల్ల ఏమైనా బాగుపడ్డారా అని ప్రశ్నించారు. ఈ వైసీపీ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రి అంటే అప్పుల మంత్రి అని అర్థమని ఎద్దేవా చేశారు. బుగ్గన చేసిన అప్పు ఎవరూ కడతారని నిలదీశారు. మే 13 తర్వాత బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి డోన్‌లో ఉంటారో, పారిపోతారో తెలియదన్నారు. ఈ ఎన్నికలు విధ్వంసకర పాలనకు, అభివృద్ధికి సవాల్ అని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ధర్మానికి , ఆ ధర్మానికి మధ్య ఈ ఎన్నికల పోరాటమన్నారు. ఇక్కడ ఆర్థిక మంత్రి బుగ్గనకు, అక్కడ జగన్‌కు ఒళ్లంతా అహంకారమేనని ఫైర్ అయ్యారు. వీరికి కొవ్వు తగ్గించాలన్నారు. అహంకారంతో జగన్ విధ్వంసం చేసి వ్యవస్థలన్నింటినీ నాశనం చేశారని మండిపడ్డారు. మీ జీవితాలను చీకటి మయం చేసిన దొంగలను వదిలిపెడతారా అని నిలదీశారు. వైసీపీ శాశ్వతంగా అధికారంలో ఉండిపోతుందని అనుకున్నారని... కానీ ఐదేళ్ల తర్వాత మీ దగ్గరికి రావాలని వారు మరిచి పోయారని చంద్రబాబు పేర్కొన్నారు. డోన్ టీడీపీ అభ్యర్థిగా కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డిని, నంద్యాల లోక్ సభ స్థానం అభ్యర్థి బైరెడ్డి శబరిని గెలిపించాలని నియోజకవర్గ ప్రజలకు చంద్రబాబు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో దొంగలు పడ్డారని, ఈ దొంగలను పట్టే రోజు మే 13 అని వ్యాఖ్యానించారు. సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిపై ధ్వజమెత్తారు. మద్యంపై వచ్చే ఆదాయం రూ.25 వేల కోట్లు తాకట్టు పెట్టారని, ఆ భారాన్ని ప్రజల నెత్తిపై మోపిన దుర్మార్గుడు ఈ బుగ్గన అని మండిపడ్డారు. చేయాల్సిందంతా చేసి ఇప్పుడు హరికథలు చెబుతున్నారని విమర్శించారు. వీళ్లు రాయలసీమకు ఏమైనా చేశారా, ఒక్క ప్రాజెక్టు కట్టారా? ఒక రోడ్డు వేశారా, ఒక పరిశ్రమ తెచ్చారా? వీళ్లకు ఎందుకు ఓట్లేయాలి? అని ప్రశ్నించారు. "ఈ సైకో జగన్ మోహన్ రెడ్డి రంగుల పిచ్చోడు. రంగులు వేసుకోవడానికి రూ.3 వేల కోట్లు ఖర్చు చేశాడు. ప్రజలు ఈ సైకోకు రంగు వేసి శాశ్వతంగా ఇంటికి పంపించాలి. ఇతడు బడికి, గుడికి, ఆఖరికి చెట్లకు రంగులు వేశాడు. ఎప్పుడైనా ఇలాంటి వాడ్ని చూశారా? సలహాదారుల కింద 100 మందిని పెట్టుకుని వాళ్లకు రూ.700 కోట్లు అప్పజెప్పాడు. ఇంకోపక్క, సాక్షి పత్రికకు వాణిజ్య ప్రకటనల కింద రూ.1000 కోట్లు ఇచ్చాడు. ఇప్పుడు అడుగుతున్నా... రాయలసీమ సాగునీటికి ఖర్చు పెట్టారా? తాగు నీటికి ఖర్చు పెట్టారా? ప్రజలకు గుక్కెడు నీళ్లు ఇవ్వని వీళ్ల అవసరం మనకుందా? ఇది ఎంత చేతగాని ప్రభుత్వం అంటే, ఆరోగ్యశ్రీకి రూ.1500 కోట్లు బకాయిలు పెట్టి ప్రజల ఆరోగ్యాన్ని తాకట్టు పెట్టింది. ఐదేళ్లుగా రైతాంగాన్ని కుదేలు చేశారు. రైతులను తొక్కేశారు. నేను ఇక్కడ 90 శాతం డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చాను... ఈ ప్రభుత్వం ఇస్తోందా? రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మార్చి రైతు గౌరవంగా తిరిగే పరిస్థితి కల్పించిన పార్టీ టీడీపీ. కానీ ఈ ప్రభుత్వ పాలనలో పండ్ల తోటలు, కూరగాయల సాగు పూర్తిగా దెబ్బతినే పరిస్థితి వచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్నదాతను ఆదుకుంటాం. ప్రతి రైతుకు రూ.20 వేలు ఆర్థికసాయం అందిస్తాం" అని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇక్కడే ఎమ్మార్పీఎస్ వాళ్లు కూడా ఉన్నారు... మాదిగ కాలనీలకు వెళ్లండి... ఇంటింటికీ చెప్పండి... ఎస్సీలకు న్యాయం చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ. ఏ, బీ, సీ, డీ వర్గీకరణ చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ... మళ్లీ ఏ, బీ, సీ, డీ వర్గీకరణ చేయబోయేది ఎన్డీయే... మంద కృష్ణ మాదిగ కూడా రేపట్నించి వచ్చి ప్రచారం చేస్తాడు అని చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు.

జగన్ రంగుల పిచ్చోడు... ఈ సైకో ముఖ్యమంత్రి(జగన్) పరదాలు కట్టుకొని తిరుతాడని.. ఎన్నికల ముందు మీ ముందుకు వచ్చాడన్నారు.ప్రజలకు ఏమి చేశాడో మీడియా ముఖ్యంగా ఈ సైకో ముఖ్యమంత్రి ఏనాడైనా చెప్పాడా అని ప్రశ్నించారు. డోన్‌లో జన ప్రభంజనాన్ని చూస్తే వైసీపీకి కాలం చెల్లిందని అర్థమవుతోందన్నారు. పరిపాలన అంటే అప్పులు చేయడం, అరికట్టలు చేయడం కాదని బుగ్గన నేర్చుకోవాలని హితవు పలికారు. ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయాలని అన్నారు. జగన్ రంగుల పిచ్చోడని.. రూ.3000 కోట్లను రంగులకు ఖర్చు పెట్టారని దుయ్యబట్టారు. బడికి, గుడికి.. చెట్టుకు, పుట్టకు రంగులు వేశారని ధ్వజమెత్తారు. సాక్షి పేపర్‌కు ప్రకటనల కింద రూ.1000 కోట్లు ఇచ్చారని ధ్వజమెత్తారు. సలహాదారులకు రూ. 700 కోట్లు ఖర్చు పెట్టారన్నారు. రాయలసీమలో ప్రాజెక్టుల కోసం జగన్ ఏమైనా ఖర్చు పెట్టారా అని నిలదీశారు. మీ భూములను జగన్ రెడ్డి పేరుతో రాసుకుంటున్నారని.. ఇది చాలా ప్రమాదకరమైన విషయమన్నారు. బ్రిటీష్ కాలం నాటి నుంచి భూముల వివరాలు ఉన్నాయని... రేపు రాబోవు రోజుల్లో మీ పేరు మీద ఏమీ ఉండవని చెప్పారు. జగన్‌ను ఈ ఎన్నికల్లో గెలిపిస్తే మీ జీవితాలు తారుమారవుతాయని చంద్రబాబు హెచ్చరించారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.